RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం – ప్రజల కోసం

తెలుగు దినపత్రిక







ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 299, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, సోమవారం - 02 - ఫిబ్రవరి - 2027 , వెల రూ.5/-

## కేసీఆర్‌కు నోటీసులు...
## 'సిట్'కు కొత్త అర్థం చెప్పిన హరీశ్ రావు



- ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏర్పాటైన సిట్ ఒక "సీఎం ఇన్‌స్ట్రక్షన్ టీమ్" అన్న హరీశ్
- కేసీఆర్‌కు ఇచ్చిన నోటీసులు రాజకీయ కక్షసాధింపు చర్యలేనని ఆగ్రహం
- పాలనలోని వైఫల్యాల నుంచి దృష్టి మళ్లించేందుకే ఈ డ్రామా అంటూ విమర్శలు

2లో

## 2047 మిషన్ లక్ష్యాల మేరకు
# బడ్జెట్ ప్రవేశపెట్టాం

- బడ్జెట్‌పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఏమన్నారంటే...!
- త్వరలో భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని ధీమా
- 140 కోట్ల మంది ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా బడ్జెట్ ఉందన్న ప్రధాని



ఢిల్లీ: ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేడు పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2026-27 కేంద్ర బడ్జెట్‌పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. ఈ బడ్జెట్‌ను 'అద్భుత అవకాశాల రహదారి'గా అభివర్ణించారు. ఈ బడ్జెట్ ద్వారా భారతదేశం ప్రయాణిస్తున్న 'సంస్కరణల మిగతా.. 2లో

## ఏపీ సహా 4 రాష్ట్రాల్లో రేర్ ఎర్త్ మినరల్స్ కోసం పథకం,
# హైదరాబాద్ సహా ఏడు హైస్పీడ్ రైలు కారిడార్లు

- ★ సహజ వనరులున్న రాష్ట్రాలకు ప్రత్యేక ప్రోత్సాహకం అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడి
- ★ మౌలిక సదుపాయాల కల్పనకు రూ.12.2 లక్షల కోట్లు కేటాయింపు
- ★ హైదరాబాద్ సహా వివిధ నగరాల మధ్య హైస్పీడ్ రైలు కారిడార్లు



ఢిల్లీ: రేర్ ఎర్త్ మినరల్స్ కోసం ఆంధ్రప్రదేశ్ సహా నాలుగు రాష్ట్రాల్లో ఖనిజాల వెలికితీతకు ప్రత్యేక పథకం తీసుకువస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు కేరళ, ఒడిశా, తమిళనాడు తదితర రాష్ట్రాల్లో ప్రత్యేక కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. తీర ప్రాంత రాష్ట్రాలపై దృష్టి సారిస్తామని అన్నారు. సహజ వనరులున్న రాష్ట్రాలకు ప్రత్యేక ప్రోత్సాహకం అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆమె లోక్‌సభలో బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ, ఫార్మా, విద్య, పరిశోధనకు జాతీయ స్థాయిలో 3 కొత్త విద్యా సంస్థల స్థాపనకు నిర్ణయించినట్లు తెలిపారు. ఛాంపియన్ ఎంఎస్ఎంఈల కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు వెల్లడించారు. సెమీ కండక్టర్ ఇండియా మిషన్ 2.0 కోసం రూ.40 వేల కోట్లు కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. దేశంలో కొత్తగా మూడు రసాయన పార్కుల స్థాపన, ప్రపంచస్థాయి కంటెయినర్ ఉత్పత్తి కార్పొరేషన్లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. జౌళి రంగ విస్తరణ, ఆధునికీకరణ, ఉపాధి దిశగా మరిన్ని అడుగులు వేస్తున్నామని నిర్మలా సీతారామన్ తెలిపారు. మౌలిక సదుపాయాల కల్పనకు రూ.12.2 లక్షల కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. మిగతా.. 2లో

## మేం ఏ రూట్లో వెళ్లినా విమర్శలు తప్పవు కదా



2లో

### బడ్జెట్ పై నిర్మలా సీతారామన్

ఆర్థిక వృద్ధి, ఉపాధి కల్పనే బడ్జెట్ ప్రధాన లక్ష్యమన్న నిర్మల

బయోఫార్మా రంగం అభివృద్ధికి రూ.10,000 కోట్ల కేటాయింపు

ఆరోగ్య మంత్రిత్వ శాఖకు 10% అధికంగా రూ.1.06 లక్షల కోట్లు

## రోడ్డు ప్రమాద బాధితులకు నిజంగా శుభవార్త...
## బడ్జెట్‌లో కీలక ప్రకటన చేసిన నిర్మలమ్మ

మోటారు ప్రమాద పరిహారం వడ్డీకి పూర్తి పన్ను మినహాయింపు



2లో

ఈ వడ్డీపై టీడీఎస్ కూడా రద్దు చేస్తున్నట్లు వెల్లడి

కేంద్ర బడ్జెట్ 2026-27లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

## నిరుద్యోగం, రైతుల కష్టాలను
# ప్రభుత్వం విస్మరించింది

### కేంద్ర బడ్జెట్‌పై విపక్షాల ఫైర్..
### వాస్తవాలను విస్మరించారన్న రాహుల్

స్టాక్ మార్కెట్ పతనానికి బడ్జెట్టే కారణమన్న అఖిలేశ్ యాదవ్

ఇది కేవలం 5 శాతం మంది ప్రజల కోసమేనని విమర్శ

మధ్యతరగతి, రైతులు, కార్మికులకు తీవ్ర నిరాశే మిగిలిందని వ్యాఖ్య




ఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్‌పై విపక్షాలు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డాయి. దేశం ఎదుర్కొంటున్న వాస్తవ ఆర్థిక, సామాజిక సవాళ్లను ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. నిరుద్యోగం, తయారీ రంగం క్షీణత, రైతుల కష్టాలు వంటి కీలక సమస్యలను పరిష్కరించడంలో ఈ బడ్జెట్ ఘోరంగా విఫలమైందని ఆయన ఆదివారం విమర్శించారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా రాహుల్ గాంధీ స్పందించారు. మిగతా.. 2లో

## ఉద్యమ వ్యూహాలు రచించిన గదిలోనే
# విచారణపై కేసీఆర్ ఆవేదన

### 600 మంది ఫోన్ల ట్యాపింగ్‌పై ఆరోపణల నేపథ్యంలో విచారణ

- కేసీఆర్ నివాసంలోకి డాక్యుమెంట్లతో వెళ్లిన సిట్ అధికారులు...
- ఇప్పటికే పలువురు కీలక నేతల వాంగ్మూలాలు నమోదు
- ఇది రాజకీయ కక్ష సాధింపేనంటున్న బీఆర్ఎస్ నేతలు
- సిట్ విచారణకు ముందు కేసీఆర్ భావోద్వేగం!
- విచారణకు న్యాయవాదులను అనుమతించని సిట్
- నందినగర్ నివాసం వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు




హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను సిట్ విచారించే ప్రక్రియ ప్రారంభమైంది. ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అధికారులు ఆదివారం మధ్యాహ్నం పలు డాక్యుమెంట్లతో హైదరాబాద్ నందినగర్ లోని కేసీఆర్ నివాసంలోకి వెళ్లారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి ఆయనను ప్రశ్నిస్తున్నారు. ఈ మొత్తం ప్రక్రియను సిట్ అధికారులు వీడియో రికార్డు చేస్తున్నారు. మిగతా.. 2లో



2లో

## బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం.. ఎంపీలంతా కేంద్రంపై ఒత్తిడి పెంచాలి

- ఈసారి బడ్జెట్‌లో ఆశించిన మేరకు కేటాయింపులు ఉంటాయి
- మూసీ, రీజనల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణలకు బడ్జెట్‌లో కేటాయింపులు ఉంటాయని ఆశించాం
- బయోఫార్మాపై ఫోకస్ చేశారని.. దాంట్లో కూడా తెలంగాణను గుర్తించలేదని ఆవేదన వ్యక్తం
- సీఎం రేవంత్ రెడ్డితో సహా మంత్రులంతా.. ఎంపీల బృందంతో ప్రధానిని, కేంద్ర మంత్రులను అనేక సార్లు కలిశామని అయినా ప్రయోజనం లేదు

# పనిచేసే వారికి పట్టం.. మారకుంటే నమస్కారం..
## కుప్పం నుంచి చంద్రబాబు స్ట్రాంగ్ మెసేజ్!

- ★ కుప్పంలో కార్యకర్తలతో చంద్రబాబు సమావేశం
- ★ నిజంగా కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని భరోసా
- ★ పనితీరు బాగోకపోతే నిర్మొహమాటంగా పక్కన పెడతానని హెచ్చరిక
- ★ కుప్పం మోడల్‌నే రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్నామన్న ముఖ్యమంత్రి
- ★ ఒకే సీజన్‌లో కుప్పానికి హంద్రీ-నీవా జలాలు తెచ్చామని వెల్లడి

రాయలసీమను రతనాల సీమగా మార్చి చూపించామని వ్యాఖ్య



అమరావతి: ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తన సొంత నియోజకవర్గం కుప్పంపై చంద్రబాబు ప్రత్యేకంగా దృష్టి సారించారు. కుప్పంలో ఆదివారం నాడు నియోజకవర్గ కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించి, పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలను వెతుక్కుని వచ్చి గౌరవిస్తానని భరోసా ఇస్తూనే, పనితీరు మార్చుకోని నేతలకు గట్టి హెచ్చరికలు పంపారు. ఇదే సమావేశంలో, నాడు నారా లోకేశ్ చేపట్టిన 'యువగళం' పాదయాత్ర మిగతా.. 2లో

## బ్యాలెన్స్ కుదిరింది...
### కేంద్ర బడ్జెట్‌పై మంత్రి నారా లోకేశ్ స్పందన



కేంద్ర బడ్జెట్‌ను స్వాగతించిన మంత్రి నారా లోకేశ్

భారత్ ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్ ఉందని ప్రశంస

ఏపీకి క్రిటికల్ మినరల్ కారిడార్, హైస్పీడ్ రైలు వంటివి లబ్ధి చేకూరుస్తాయి

పెట్టుబడులను ఆకర్షించి, ఉద్యోగాలు సృష్టిస్తామని వెల్లడి

అమరావతి: కేంద్ర ప్రభుత్వం శనివారం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌పై ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ ప్రశంసలు కురిపించారు. ఇది దేశ వృద్ధికి, దీర్ఘకాలిక ఆశయాలకు అనుగుణంగా ఉన్న సమతుల్య బడ్జెట్ అని ఆయన అభివర్ణించారు. ఈ బడ్జెట్‌ను రూపొందించిన ప్రధాని నరేంద్ర మోదీ, మిగతా.. 2లో




2లో

## ఎన్డీయేలో చంద్రబాబు కీలకంగా ఉన్నా, బడ్జెట్ లో ఏపీకి వచ్చింది గుండు సున్నా

- కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి తీవ్ర అన్యాయం జరిగిందని కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల విమర్శ
- ఎన్డీయేలో చంద్రబాబు కీలక పాత్రలో ఉన్నా రాష్ట్ర ప్రయోజనాలు నెరవేరలేదని ఆరోపణ
- అమరావతికి నిధులు ఇవ్వకుండా అప్పులు అంటగట్టడం దుర్మార్గమని వ్యాఖ్య
- పోలవరం ప్రాజెక్టుకు నిధులు తగ్గించి, ఎత్తు తగ్గించే కుట్ర చేస్తున్నారని ఫైర్
- విభజన హామీలు, ప్రత్యేక హోదాను కేంద్రం పూర్తిగా విస్మరించిందని ఆగ్రహం

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక


## మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకుల నిరసన




నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి ధర్పల్లి మండలం (నేటిశుభోదయం)ఫిబ్రవరి 01.: ధర్పల్లి మండల కేంద్రంతో పాటు రామడుగు(ప్రాజెక్టు), దుబ్బాక గ్రామాలలో ప్రధాన చౌరస్తాల వద్ద తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు ఫోన్ టాపింగ్ కేసు సిట్ నోటీసులు జారీ చేయడని నిరసిస్తు ధర్పల్లి మండలంలోని బిఆర్ఎస్ శ్రేణులు, మరియు రామడుగు, దుబ్బాక గ్రామాలలో బిఆర్ఎస్ శ్రేణులు భారీ పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టరు. పార్టీ పిలుపుమేరకు తరలివచ్చిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, బాజిరెడ్డి జగన్, పార్టీ ధర్పల్లి మండల అధ్యక్షులు మైపాల్ యాదవ్, కర్యకర్తలు మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో భారీఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహించరు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం కావాలనే కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని నాయకులు మండిపడ్డరు. మహనీయుదుని విచారణ పేరిట రాజకీయలు వేధింపులు మానుకోవలని హెచ్చరిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగ పెద్దఎత్తున నినాదలు చేశారు. కెసిఆర్ పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మండల అధ్యక్షులు, గ్రామశాఖ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, మైనార్టీ సెల్ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, పార్టీ కార్యకర్తలు, కెసిఆర్ అభిమనులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నరు.

## 5 కే రన్ విజయవంతం : కర్నాటి



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల ఖమ్మం లకారం ట్యాంక్ బండ్ వద్ద ఉన్న ఎన్ టి ఆర్ పార్క్ నుండి శ్రీ సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సత్యసాయి రన్ అండ్ రైడ్ కార్యక్రమంలో భాగంగా, 5 కే , 2 కే రన్ కార్యక్రమాన్ని ఖమ్మం జిల్లా ఆదివారం జడ్జి రాజా గోపాల్ పారంభించారు. ఈ కార్యక్రమం లో శ్రీ




సత్య సాయి సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు పి వెంకట్రావ్ జిల్లా అధ్యక్షులు దమ్మాల పాటి సుధాకర్



రావు, 41వ డివిజన్ కార్పొరేటర్ అండ్ మునిసిపల్ ఫ్లోర్ లీడర్ కర్నాటి క్రిష్ణ , 14 వ డివిజన్ కార్పొరేటర్ కూరాకుల వలరాజు, ఖమ్మం జిల్లా, ఖమ్మం నగర సత్యసాయి సమితి కమిటీ ఆర్గనేజర్స్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి నగరంలోని వివిధ కళాశాలల నుండి 2000 మంది విద్యార్థులు, నగరంలో విద్యార్థులు, యువకులు, న్యాయవాదులు , మహిళలు, లకారం వాకార్స్, ప్రముఖ ఎన్ ఆర్ ఐ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరస్తుడిని అరెస్టు చేసిన ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఆన్లైన్ షేర్ మార్కెట్ లో ట్రేడింగ్, ఇన్వెస్ట్మెంట్ లోడబ్బులు పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి, సుమారు 30 లక్షల రూపాయలు మోసం చేసిన కేసులో ఒకరిని ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు ఆంధ్రప్రదేశ్ రాష్టశీలోని వైజాగ్ లో అరెస్టు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునిల్ దత్ తెలిపారు. కేసు వివరాలలోకి వెళితే ఖమ్మం జిల్లాకు చెందిన ఫిసియో థెరపిస్ట్ కి ఇన్స్టాగ్రామ్ ,వాట్సాప్ లలో పరిచయమై ఆన్లైన్ లో షేర్ మార్కెట్ లో ట్రేడింగ్, ఇన్వెస్ట్మెంట్ చేస్తే అధిక లాభాలు వస్తాయని ఆశచూపి వాట్సప్ ట్రేడింగ్ లింకుల ద్వారా సుమారు 30 లక్షలు రూపాయలు ఇన్వెస్ట్మెంట్ చేసి మోసపోయిన కేసులో గాను, వివిధ కేసులలో నిందితుడు గా ఉన్న అక్కౌంట్ హోల్డర్ అయిన జగ్గారావ్, 47 సం ను , వైజాగ్ లో అరెస్టు చేసి ఖమ్మం సైబర్ క్రైం కోర్టులో హజరు పరిచి, రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు. ఈ కేసు విచారణలో ముఖ్య పాత్ర వహించిన సైబర్ క్రైమ్ డి. ఎస్పీ, సి హెచ్ ఆర్ వి ఫణిందర్ ని, అట్టి టాస్క్ లో పాల్గొన్న ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కొండపర్తి నరేశ్ , ఎస్సై లు రశీజిత్ కుమార్ , విజయకుమార్ లను, ఎచ్. సి శ్రీనివాసరావ్ ,కానిస్టేబుల్ భాను మూర్తి, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఖమ్మం కమీషనర్ సునీల్ దత్ అభినందించారు.

## మేడారం జాతరలో ఎన్ఎస్ఎస్ సేవలు

### సేవలందించిన నేలకొండపల్లి డిగ్రీ కళాశాల వాలంటీర్లు



మేడారం, ఖమ్మం, నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: మేడారం జాతరలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి అత్యధిక సంఖ్యలో తరలి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడడంలో వీరి పాత్ర కీలకమైంది.మహా జాతరలోని ప్రధాన ప్రాంతాల్లో వీరు అందించే సేవలు జాతర విజయవంతంలో ప్రముఖ పాత్ర వహిస్తున్నాయి. కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలోని వివిధ కళాశాలల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, పలు యూనిట్ల స్కౌట్స్ అండ్ గైడ్స్ విభాగాలు జాతరలో సేవలందిస్తున్నాయి. జాతరలో కీలకమైన తల్లుల గద్దెల ప్రాంగణంలో ఎక్కువగా వీరు సేవలు అందిస్తుంటారు. ఒకేసారి అసంఖ్యాకంగా తరలి వచ్చే భక్తులను నియంత్రిస్తూ క్రమపద్ధతిలో వెళ్లి దర్శనం చేసుకునేలా, త్వరగా వారిని బయటకు పంపించేలా చూస్తారు. భక్తులకు బంగారం (బెల్లం) పంపిణీ చేసే దగ్గర ఉంటారు. ఆర్టీసీ బస్టాండ్ జంపన్న వాగు ప్రాంతాల్లోనూ సేవలందిస్తారు ఇక్కడ కూడా పెద్ద సంఖ్యలో భక్తులు ఉంటారు కాబట్టి ప్రమాదాలు, ట్రాఫిక్ జామ్ లేకుండా నియంత్రిస్తారు. దీంతో పాటు భక్తులకు కావాల్సిన వివిధ రకాల సమాచారాన్ని అందిస్తుంటారు. నెలకొండపల్లి డిగ్రీ కళాశాల నుండి కళాశాల నుండి 13 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సేవలందించారు .కాగా కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వీరు సేవలందించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి పేర్కొన్నారు. అనంతరం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ని కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అభినందించారు.

## మేడారం జాతర ఖర్చుల షాక్

### మాంసం--మద్యం పైనే రూ.400 కోట్లు



మేడారం, నేటి శుభోదయ ::: తెలంగాణలో నాలుగు రోజుల పాటు వైభవంగా జరిగిన మేడారం జాతరలో భక్తులు సుమారు రూ.1,000 కోట్లు ఖర్చు చేసినట్లు అంచనా. కోటిన్నర మంది భక్తులు హాజరుకాగా, 14 లక్షల మేకలు, గొర్రెలను బలిచ్చినట్లు తెలుస్తోంది. ఒక్క మద్యం కోసమే రూ.10 కోట్లు, మాంసం-మద్యం కలిపి రూ.400 కోట్లు వెచ్చించినట్లు సమాచారం. వీటితో పాటు కోటికి పైగా కొబ్బరికాయలు, 500 టన్నుల బెల్లం విక్రయాలు జరిగాయి.

# కేసీఆర్ జోలికి వస్తే ఖబడ్దార్

### కొణిజర్లలో బీఆర్ఎస్ శ్రేణుల భారీ గర్జన

### ముఖ్య అతిథిగా పాల్గొన్న

### మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చంద్రావతి

ఖమ్మం,కొణిజర్ల, నేటి శుభోదయ ::: తెలంగాణ జాతి పిత, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కి సిట్ అధికారులు అక్రమంగా నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ బిఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కొణిజర్ల మండల కేంద్రంలో



ఆదివారం మండల పార్టీ అధ్యక్షులు పోట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సుమారు 300 మంది కార్యకర్తలతో భారీ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైరా అసెంబ్లీ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బానోత్ చంద్రావతి ముఖ్య అతిథిగా పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలపై నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా మాజీ



ఎమ్మెల్యే చంద్రావతి, మండల అధ్యక్షులు పోట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డిపై విమర్శలు చేశారు . "పాలన చేతగాక, ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయలేక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులెత్తేశారు. తన అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి, ప్రజల దృష్టిని మళ్లించేందుకే కేసీఆర్ పై అక్రమ కేసులు, నోటీసులతో కక్ష సాధింపు రాజకీయాలకు తెరలేపారు. రేవంత్ రెడ్డి గుర్తుంచుకో, అక్రమ నోటీసులతో అణిచివేయాలనుకోవడం నీ భ్రమ. నీ బెదిరింపులకు భయపడే వారు ఎవరూ ఇక్కడ లేరు."

కేసీఆర్ పై ప్రశంసలు కురిపించారు . "కేసీఆర్ అంటే ఒక వ్యక్తి కాదు, తెలంగాణ ఆత్మగౌరవం. ఎడారి లాంటి తెలంగాణను కోటి ఎకరాల మాగాణంగా మార్చిన భగీరథుడు ఆయన. ఉద్యమ కాలంలో ఎన్నో జైళ్లు, అక్రమ కేసులు చూసిన సింహం కేసీఆర్. అటువంటి నాయకుడిని తాకాలని చూస్తే తెలంగాణ సమాజం ఊరుకోదు. కేసీఆర్ ప్రజల గుండెల్లో ఉన్నారు, ఆయన జోలికి వస్తే కాంగ్రెస్



పునాదులు కదులుతాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ మండల కార్యదర్శి జీడయ్య, రైతు సమన్వయ కమిటీ చైర్మన్ కిలారు మాధవరావు, దొడ్డపనేని రామారావు, బోడపోతుల బాబు, కిలారు కిరణ్, మైనార్టీ మండల అధ్యక్షులు షేక్ ఖాదర్ బాబా, మాజీ సర్పంచ్ చల్ల మోహన్ రావు, వడ్లమూడి కృష్ణార్జున రావు, వెంకట రత్నం, వెంకటేశ్వర్లు, బూర ప్రసాద్, జర్పుల వెంకన్న, బాబులాలు, వీరన్న, విజయ్, చిరంజీవి, కాంపల్లి స్వప్న, సురేష్, రాయల నాగయ్య, మాజీ సర్పంచ్ చిలుకూరు నాగేంద్రమ్మ, ముత్యాల నాగేశ్వరరావు, రాంబాబు, నూతన సర్పంచ్ గూగులోత్ చందు, ఉప సర్పంచ్ సొందు, ఎర్ర కృష్ణయ్య, బైరు వెంకటేశ్వర్లు, సురేష్, కోటపాటి వెంకటేశ్వర్లు, రాధ, లక్ష్మయ్య, గుండెబోయిన నరసింహ రావు, నసీర్, నితీష్, జానీ, పాషా, సమీర్ పాషా, వహీద్, ఖాసిం సాహెబ్, వీర చారి, నాగ చారి, సిలువ రాజు, ప్రసాద్, శామ్యూల్, శంకర్ రావు, దావా విజయ్, సతీష్, దొడ్డ సురేష్, కానూరు నాగరాజు, రాజ్ కుమార్, మాన్ సింగ్, పర్సా స్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ నిరసనలో పాల్గొన్న కార్యకర్తలు "కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి" అని, "రేవంత్ రెడ్డి డౌన్ డౌన్" అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అక్రమ నోటీసులను వెంటనే వెనక్కి తీసుకోకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# అభివృద్ధికే ఓటేయండి

### కాంగ్రెస్ తోనే అభివృద్ధి

### తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

ఖమ్మం, నేటి శుభోదయ ::: అభివృద్ధి కే ఓటు వేయండి, కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమని తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి, ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ మునిసిపల్ ఎన్నికల ఇన్చార్జి కొండా సురేఖ పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన జరిగిన పత్రికా విలేఖరుల సమావేశంలో ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి రాష్ట్ర అటవీ పర్యా వరణ,దేవాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ గత పాలకులు ప్రజా శ్రేయస్సును మరచారని, రేషన్ కార్డులు ఇవ్వకుండా, డబుల్ బెడ్ రూంలు తూతూ మంత్రంగా కొనసాగిచారని,కోట్లాది రూపాయలు దండుకోవటమే పరమావధిగా పరిపాలనగావించారని ఎద్దేవా చేశారు. అందుకు ప్రజలు గత ప్రభుత్వానికి బుద్ధి చెప్పి,కాంగ్రెస్ పార్టీ కి అధికారాన్ని కట్టబెట్టారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రజా పాలన గావిస్తున్నామని,పేదలకు రేషన్ కార్డులు, ఉచిత బస్ సౌకర్యం, నిరుపేదలకు, ఉచిత విద్యుత్, రైతు బంధు, రైతు రుణమాఫీ అనేక అభివృద్ధి పనులను చేసి అన్నివర్గాల ప్రజల మన్ననలు పొందామని అందుకు నిదర్శనం మొన్న జరిగిన గ్రామీణ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మద్దతు దారులను అధిక సంఖ్యలో గెలిపించారని దాని ఫలితంగా ప్రజాపాలన గావిస్తున్న మా ప్రభుత్వానికి మద్దతుగా భావిస్తున్నామని ప్రజా ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో అనేక అభివృద్ధి పనులను చేస్తున్నామని,అదేవిధంగా మునిసిపాలిటీలలోని ప్రజలు మున్సిపాలిటీల అభివృద్ధి జరగాలనే దిశగా పయనించాలని ప్రజా మద్దతుతో మున్సిపాలిటీలను మరింత




అభివృద్ధి చేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. మున్సిపల్ వార్డ్ కౌన్సిలర్లగా ఒకరి కంటే ఎక్కువ ఉన్న దగ్గర శాసనసభ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ముఖ్య నాయకులు,కార్యకర్తలు అందరూ కలిసి గెలిచే అభ్యర్థులను ఎన్నుకోవాలని దిశా నిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, తెలంగాణ రాష్ట్ర పార్టీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఏ ఐ సి సి సెక్రటరీలు, మంత్రివర్గ సభ్యుల సూచనల మేరకు అభ్యర్థుల ఎంపిక సజావుగా జరుగుతుందని, ఎక్కడైనా పొరపొచ్చాలు ఉంటే నాయకుల మధ్య సమన్వయం చేస్తామని, అదే విధంగా అధినాయకత్వానికి వివరిస్తామని అన్నారు. పాత్రికేయులు అందరు గత ప్రభుత్వానికి,ప్రజా పాలన గావిస్తున్న ప్రజా ప్రభుత్వానికి మద్దతుగా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ నాగండ్ల దీపక్ చౌదరి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు కొత్తా సీతారాములు దొబ్బల సౌజన్య, వేజెండ్ల సాయి కుమార్, సయ్యద్ గౌస్, బొడ్డు బొందయ్య, మొక్క శేఖర్ గౌడ్, జెర్రిపోతుల అంజనీ కుమార్, ముళ్ళపాటి సీతారాములు, రంగా జనార్ధన్, ఏలూరి రవికుమార్, గజ్జి సూర్యనారాయణ,బచ్చలకూరి నాగరాజు, బెజ్జం గంగాధర్ ,కిరణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రయత్నం అద్భుతం!.. పరిస్థితి ఆశాజనకం!..



### శ్రీరామగిరి దేవస్థానం చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు!..

వి.ఆర్.పురం,ఫిబ్రవరి1(నేటి శుభోదయ ప్రతినిధి)ప్రయత్నం అద్భుతం,పరిస్థితి ఆశాజనకం,ఏదో చేయాలనే తపన,ఏజెన్సీపై తరగని అభిమానం,పుట్టి పెరిగిన ప్రాంతానికి ఏదో చేయాలని కోరిక,పాపికొండల పర్యటనకు వచ్చిన ప్రతీ అధికారిని, ప్రజాప్రతినిధులను కోరుతూ శ్రీరామగిరి శ్రీసీతారాముల ఆలయ అభివృద్ధికి,టూరిజం అభివృద్ధికి శ్రీరామగిరి కనెక్టివిటీ రోడ్డుకోసం



విరామంలేకుండా కృషిచేస్తున్నారు. 2026 జనవరి23 శుక్రవారం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా!..: రంపచోడవరం నియోజకవర్గంలోని వరరామచంద్రాపురంలో శ్రీరామగిరి గ్రామంలో కొలువైఉన్న శ్రీ సీతారాముల సన్నిధిలో పూజలు నిర్వహించి,నారా లోకేష్ బాబు,పేరుమీద ప్రత్యేక అర్చనా కార్యక్రమాలునిర్వహించారు. ఆసందర్భంలో కూడా అభివృద్ధి గురించి శాసన సభ్యురాలు మిరియాల శిరీషాదేవికి,వివరించామన్నారు. వివరాల్లోకి వెళ్తే పోలవరం జిల్లా,రంపచోడవరం నియోజకవర్గం, చింతూరు డివిజన్,శ్రీరామగిరి దేవస్థానం చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు,పట్టువిడువని విక్రమార్కుడిలా! శ్రీరామగిరి కొండపైకొలువై ఉన్నస్వయంభూ శ్రీసీతారాముల ఆలయ(గుడి)అభివృద్ధికి,టూరిజం అభివృద్ధిచెందితే యువతకు జీవనోపాధికి అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని, ఎన్నో సందర్భాల్లోప్రస్తావించారు.టూరిజం వచ్చే అధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ,వస్తూనే ఉన్నారు.సహజ సిద్ధమైనప్రకృతి అందాలను తిలకించేందుకు, శనివారం, తనస్నేహితులతోకలిసి పోసమ్మగండి, పాపికొండల,పేరంటాలపల్లి, విహారయాత్రకు వచ్చారు.గతంలోచింతూరు ప్రాజెక్టుఅధికారిగా విధులు నిర్వహించి, ప్రస్తుతం,విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ బాబు,వద్ద ఓఎస్డీగా విధులు నిర్వహిస్తున్న ఆకుల వెంకటరమణ, పాపికొండలు, పేరంటాలపల్లి,తిలకించి విహరించేందుకు రాజమహేంద్రవరంవైపు నుండి వచ్చారు.ఈసందర్భంగా మర్యాద పూర్వకంగాకలిసి జ్ఞాపికను బహుమతిఅందించారు.మౌలిక సదుపాయాలఏర్పాటు,శ్రీరామగిరి కొండపై శ్రీసీతారాముల,ఆలయ అభివృద్ధితదితరులు అంశాలపై! వివరిచ్చామని, చెప్పారు. రాష్ట్ర విద్యాశాఖ,మంత్రినారా లోకేష్ బాబు,దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. విషయాలుక్షుణ్ణంగావిన్న ఓఎస్డీ,ఆకుల వెంకటరమణ, సానుకూలంగా స్పందిస్తూ,మీ అందరికీ వీలైనంత త్వరగా మంత్రి లోకేష్ బాబు,నుకలిసేవిధంగా!అపాయింమెంట్ కు ప్రత్నిస్తానని హామీ ఇచ్చారు.శ్రీరామగిరి,దేవాలయం అభివృద్ధి,టూరిజంఅభివృద్ధి, ఇక్కడి పరిస్థితులపరిస్కారానికి కృషిచేస్తానితెలిపారని వివరించారు.



జనవరి4తారీకున!..:2026 జనవరి4 తారీకున (ఆర్.ఎస్.ఎస్,) సామాజిక సాధికారిక అఖిల భారత కన్వీనర్ శ్యాంజీ,శ్రీరామగిరి గ్రామంలోనికొండపై కొలువైన శ్రీసీతారాముల దర్శనంచేసుకున్నారని, విశిష్టత చరిత్రవివరాలు తెలుసుకున్నారని,చేతనైనంత సహాయ సహకారాలు చేసేందుకు సానుకూలంగా స్పందించారని శ్రీరామగిరి దేవస్థానం చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు, వివరించారు. ఈసందర్భంగా ఆయన ఆశక్తికర విషయాలు పంచుకున్నారని తెలిపారు.శ్రీరాముడి దర్శనం ఓఅద్భుతమైన ఫీల్ కలిగిందని ఆయన చెప్పారని అన్నారు.గోదావరి,శబరి సంఘమంలో,ఏదో కొత్త అనుభూతిని ఆస్వాదించానని ఆయనచెప్పడంతో ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని చైర్మన్ సుదర్శన్ రావు,వివరించారు.

2026జనవరి 7తారీకున!:పాపికొండల విహారానికి దేందులూరు శాసన సభ్యులు చింతమనేని ప్రభాకర్,విచ్చేసి పేరంటాలపల్లి,దర్శనం అనంతరం టూరిజం బోట్ యూనియాన్ సభ్యులు గౌరవంగా సన్మానించారు.ఈసందర్భంగా స్థానిక విశేషాలు వివరించారు. పాపికొండల,పేరంటాలపల్లి,శ్రీరామగిరి,శ్రీ సీతారాముల పురాతన దేవాదాయవివరాలు, గోదావరి,శబరి,విశిష్టత,అడిగి తెలుసుకున్నారు. ఈవిషయాలపైప్రతీ అధికారికి,ప్రజాప్రతినిధులకు, ఎన్నో సందర్భాల్లో వివరించామన్నారు.కూటమి ప్రభుత్వంలో శ్రీరామగిరి,శ్రీసీతారాముల దేవస్థానం అభివృద్ధికి బాటలు వేస్తారని పూర్తి విశ్వాసంఉందని శ్రీరామగిరి దేవస్థానం చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు,పేర్కొన్నారు.



## 12 వార్డు ప్రచారంలో దూసుకుపోతున్న బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని మాదినేని సునీత



వైరా, నేటి శుభోదయ ::: వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో 12 వార్డు నుంచి సిపిఎం, సిపిఐ పార్టీలు బలపరిచిన బి ఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా మాదినేని సునీత ప్రచారంలో దూసుకు పోతున్నారు. వైరాలోని 12వ వార్డులు మిత్రపక్షాల నాయకులతో కలిసి ఇంటింటికి ప్రచారం ఆదివారం నిర్వహించారు.



ప్రచారంలో సునీతకు మంచి స్పందన లభించింది. గతంలో ఐదవ వార్డు కౌన్సిలర్ గా అనేక సంక్షేమ పథకాలను డ్రైనేజీ, సిమెంట్ రోడ్లు, మౌలిక సదుపాయాలను ప్రజలకు అందించిన అనుభవంతో ఈ ఎన్నికల్లో 12వ వార్డు కౌన్సిలర్ గా ఆమె పోటీ చేస్తున్నారు. వార్డులో అందరికీ పరిచయమైన వ్యక్తిగా ప్రతి మనిషిని పేరు పెట్టి పిలిచి ఆప్యాయంగా పలకరించి ఆమె ఓట్లను అభ్యర్థిస్తున్నారు. ప్రతి బజారునందు మహిళలు ఆమె కు అండ దండగ ఉంటామని హామీ ఇస్తున్నారు. గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని సునీత ను ఆశీర్వదించారు. ఈ ప్రచార కార్యక్రమంలో 12వ వార్డు ఇంచార్జ్ గా మాదినేని దుర్గాప్రసాద్, మిట్టపల్లి కిరణ్ కుమార్, బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి, తోట నాగేశ్వరరావు, వనమా హరిబాబు, కొల్లా రాంబాబు, కట్టా నాగేశ్వరరావు, మాడపాటి వెంకటి, రంగా సత్యనారాయణ నిర్వహిస్తున్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో రంగా వాసవి, సుగల మాధవి తదితరులు ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వైస్సార్ సీపీ ముఖ్యనాయకులు సమావేశానికి తరలి వెళ్లిన గోకవరం మండల వైస్సార్ సీపీ నాయకులు





నేటిశుభోదయ–గోకవరం.: జగ్గంపేటనియోజకవర్గం గండేపల్లి మండలం సింగరంపాలెం గ్రామంలో జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ మంత్రివర్యులు మరియు మాజీ పార్లమెంట్ సభ్యులు తోట నరసింహం, ఉభయగోదావరి జిల్లాల విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ తోట శ్రీ రాంజీ ఆధ్వర్యంలో జరిగిన సంస్థాగత నిర్మాణం కోసం జగ్గంపేట నియోజకవర్గ ముఖ్యనాయకుల సమావేశంలో పాల్గొన్న కాకినాడ పార్లమెంటరీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు దాట్ల సూర్యనారాయణ రాజు , జగ్గంపేట నియోజకవర్గం పరిశీలకులు కొప్పన శివనాద్, గండేపల్లి ఎంపీపీ చలగల దొరబాబు , గోకవరం మండల వైసీపీ నాయకులు రాష్ట్ర రైతు విభాగం సెక్రటరీ దాసరి చినబాబు, జిల్లా వైసీపీ బీసీ సంఘం అధ్యక్షులు సుంకర వెంకట రమణ,రాష్ట్ర వైస్సార్ సీపీ ఎస్సి సెల్ అధికార ప్రతినిధి గుల్లా ఏడుకొండలు, గోకవరం మండలం వైస్సార్ సీపీ అధ్యక్షులు పాటి రాంబాబు, రాష్ట్ర ఎస్సి సెల్ విభాగం సెక్రటరీ తోలేటి రాంప్రసాద్,రాష్ట్ర నాయకులు కె.పెద్దిరాజు ,జగ్గంపేట నియోజకవర్గం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## 13 వార్డు ప్రచారంలో మాదినేని నాగరాణి



వైరా, నేటి శుభోదయ ::: వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో 13 వ వార్డు నుండి బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థినిగా మాదినేని నాగరాణి పోటీ చేస్తున్నారు. మొట్ట మొదటిసారిగా రాజకీయాల్లో



రావడం ఆమెకు కలిసొచ్చే విధంగా కనపడుతుంది. వార్డులో మంచి ప్రతిస్పందన లభిస్తోంది. సమస్యల పట్ల అవగాహన కలిగిన వ్యక్తిగా ఆమె అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి, వార్డు ప్రజల మనల్ని పొందారు ఆస్ఫూర్తితోనే రాజకీయాల్లో ప్రవేశించి 13వ వార్డు కౌన్సిలర్ గా పోటీ చేస్తున్నారని ఆమె తెలిపారు. వార్డు ప్రజలను ఆశీర్వదించి గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఇన్చార్జిగా మాదినేని సునీత లక్ష్మణరావు, మాదినేని రాంనారాయణ, షేక్ లాల్ అహ్మద్ ప్రచారంలో పాల్గొన్నారు.

## సైలెన్స్ హవర్స్ పాటించాలి - ఎస్సై గోకవరం

### రాత్రి 10 నుండి ఉదయ 6 వరకు మైకులు, శబ్ద వ్యవస్థకు నిషిద్ధం–




నేటిశుభోదయ–గోకవరం.: 10వ తరగతి మరియు ఇంటర్మీడియట్ పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులు పూర్తిగా చదువుపై దృష్టి సారించే అనుకూల వాతావరణం కల్పించాల్సిన అవసరం ఉందని గోకవరం ఎస్సై వి.ఎన్.వి. పవన్ కుమార్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఉత్తర్వుల మేరకు, ప్రార్థనా స్థలాలైన దేవాలయాలు, మసీదులు, చర్చిలు తదితర ప్రాంతాల వద్ద అనుమతికి మించిన శబ్దాలతో మైకులు, లౌడ్ స్పీకర్లు, సౌండ్ సిస్టమ్స్ వినియోగించరాదని ఆయన స్పష్టం చేశారు. రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు 'సైలెన్స్ హవర్స్'గా పరిగణించబడుతాయని, పరీక్షలు పూర్తయ్యే వరకు ఈ సమయంలో మైకులు లేదా శబ్ద వ్యవస్థలను ఉపయోగించి ప్రార్థనలు గానీ, ఇతర కార్యక్రమాలు గానీ నిర్వహించరాదని హెచ్చరించారు. ఈ నిబంధనలను ఉల్లంఘించినట్లయితే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన పేర్కొన్నారు. ఈ విషయమై ఫిర్యాదులు లేదా సమాచారం అందించేందుకు గోకవరం పోలీస్ స్టేషన్ నంబర్లు 0883–2455533, 9440904830 లను సంప్రదించాలని ఎస్సై తెలిపారు.

## ఉత్సాహంగా 'రన్ ఫర్ భారత్ మాత' 5కే పరుగు




నేరేడ్ మెట్, ఫిబ్రవరి 1:**(నేటి శుభోదయ):** రన్ ఫర్ భారత్ మాత బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన 5 కిలోమీటర్ల పరుగు సఫిల్‌గూడ మినీ ట్యాంక్‌బండ్ చౌరస్తా నుంచి ఉత్సాహంగా ప్రారంభమైంది. కృపా కాంప్లెక్స్, పాత నేరేడ్‌మెట్, దేవీనగర్, సీతారామ్‌నగర్, సఫిల్‌గూడ, ఆనంద్‌బాగ్ ఎక్స్‌రోడ్డు మీదుగా ఈ పరుగు కొనసాగింది. జాతీయవాద భావాలతో పాల్గొన్న పలువురు దేశభక్తి నినాదాలు చేస్తూ పరుగు తీశారు. పరుగుకు ముందు రివైవ్ ఫిట్‌నెస్ సెంటర్ బృందం వార్మప్ సెషన్ నిర్వహించింది. వివిధ విభాగాల్లో జరిగిన పోటీల్లో బాల విభాగంలో అభిలాష్, వర్షిత్ రాజ్, బాలికల విభాగంలో స్వప్న శ్రీ, లక్ష్మీ ప్రసన్న విజేతలుగా నిలిచారు. తరుణ విభాగంలో అమర్‌కాంత్ సింగ్, ఆదర్శ్ రాజ్, శృతి, ప్రౌఢ విభాగంలో రాధిక అరుజున్, శ్రీనివాస్ గౌడ్, కల్పన, సాగరిక, 60 ఏళ్లు పైబడిన విభాగంలో రఘునాథ్ శర్మ, నళిని ప్రథమ స్థానాలు సాధించారు. అనంతరం జరిగిన సభలో ముఖ్య అతిథిగా కె.ఎల్.ఎన్. స్వామి, ముఖ్య వక్తగా మదన్ గుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మదన్ గుప్తా యువత స్వామి వివేకానంద బోధనలను ఆదర్శంగా తీసుకుని దేశసేవలో ముందుండాలని, భారత్‌ను విశ్వగురువుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం వందేళ్ల ప్రస్థానం, సామాజిక సేవ, జాతీయవాద భావజాలంపై వివరించారు. పోటీల్లో విజేతలైన వారికి పతకాలు అందజేశారు. కార్యక్రమం వందేమాతరం గీతం, భారత్ మాత పూజతో ఘనంగా ముగిసింది.




# ఖమ్మం ఉమ్మడి జిల్లాలో పర్యావరణ పర్యవేక్షణ ఎక్కడ....?

### మైనింగ్, రెవెన్యూ నే మట్టిని తవ్విస్తున్నారా..?

### సహకరిస్తున్నది ఎవరు, ఎందుకు...?

### స్వలాభం కోసం పర్యావరణం సర్వనాశనం

### గ్రావెల్ దందాపై చర్యలు ఉంటాయా, లేవా..?

### ఏజెన్సీ నియమ నిబంధనలు పెంట్లాంలో నీల్



ఖమ్మం, కొత్తగూడెం, నేటి శుభోదయ ::: పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తామని చెప్పుతున్న మైనింగ్, రెవెన్యూ శాఖ అధికారులు తీరు చూస్తే ముచ్చట వేస్తోంది. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మట్టి దోపిడీ యదేచ్ఛగా కొనసాగుతున్న పట్టించుకోనే నాథుడే కరువైందనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. ఖమ్మం జిల్లాలో అనేక ప్రాంతాల్లో భారీ ఎత్తున మట్టి తరలింపు జరుగుతున్న అటువైపు కన్నెత్తి చూడలేని పరిస్థితి నెలకొంది. కేవలం మైనింగ్, రెవెన్యూ అధికారులు కార్యాలయంలోనే పని చేస్తున్న వైనం ఆలస్యంగా వెలుగులోకి వస్తుంది. మట్టి తరలింపు విషయంలో కూడా క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయడం లేదనే అభియోగాలు బలంగా వినిపిస్తోంది. కొన్ని చోట్ల అనుమతులు ఒకచోట, తవ్వకాలు మరోక చోట చేస్తున్నారనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. ఖమ్మం మైనింగ్ శాఖ పై ఇప్పటికే పలువురు మంత్రులు గుర్రుగా ఉన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి తక్షణమే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది మరి. ఇది ఇలా ఉండగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏజెన్సీ ఏరియాలో వన్ బై సెవెన్టీ యాక్టును తుంగలో తొక్కుతున్న పరిస్థితులు ప్రత్యేకంగానే స్పష్టమవుతున్న సందర్భాలు అన్నపురెడ్డిపల్లి మండలంలో చవిచూస్తున్నాయి. కేవలం వ్యాపార లావాదేవీల కొరకు ఏజెన్సీ ప్రాంతాల్లో భారీ గుంతలు సైతం తవ్వేస్తున్న సందర్భాలు పెంట్లం గ్రామ పంచాయతీలో అనేకంగానే వెలుగులోకి వస్తున్నాయి. కాల నిర్ణయితల సమయాలకు రెవెన్యూ అధికారులు ప్రోత్సాహంతో రెవెన్యూ అధికారులు భూభాగ విషయాల్లో అవకతవకలను మడిచి జేబులో పెట్టిన మాదిరిగా కొందరు తెలివితేటలను ఉపయోగించి భూములను సైతం పొడిగించి, అవాంఛ ఆలోచింపత రికార్డులను నమోదు చేయించిన సంఘటనలు ఏజెన్సీ మండలమైన అనపురెడ్డిపల్లి మండలంలో అనేక రికార్డులు గాని బ్యాంకుల నగదు రూపంలో కూడా దోచుకు తింటున్న సంఘటనలు అనేకంగానే ఉన్నాయని మండల ప్రజలు అగ్రహాని వ్యక్తం చేస్తున్నారు. స్థానికంగా ఉన్న రెవెన్యూ శాఖ నే వారి గుంతలు సైతం తవ్విస్తుందా అంటూ మండల వాసులు ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఎందుకు తవ్విస్తున్నారు, ఎవరు తవ్వుతున్నారు, అన్న విషయాలు మాత్రం అగాంతంలోనే ఉండిపోవటంతో మరోవైపు స్థానిక రెవిన్యూ శాఖ ఎందుకు చర్యలు తీసుకోవడంలో విఫలమవుతుంది అన్న సందేహాలు కూడా సందిగ్ధంలోనే ఉండిపోయాయి. అధికారులు ఏళ్ల తరబడి బదిలీ కాకపోవటంతో స్థానికంగా ఉన్న అక్రమార్కులు అధికారుల తోటి అధికార యంత్రాంగం తోటి పరస్పర సంబంధాలు ఏర్పాటు చేసుకొని అక్రమాలకు పాల్పడుతున్నారన్న స్థానికుల నుంచి విమర్శలు వస్తున్నాయి. నిజంగా రెవెన్యూ అధికారులే అనుమతులిచ్చి పర్యావరణాన్ని పాడు చేపిస్తున్నారా అన్న సందర్భాలు కూడా ప్రస్తుతం మండలంలో వెలుగులోకి వస్తున్నాయి. కన్న తండ్రి కాలయముడైతే ఎవరికి చెప్పుకోవాలో తెలియని దిన స్థితిలో ఉన్న కుటుంబ సభ్యులు వలె ప్రస్తుతం రెవిన్యూ శాఖ తీరు పెంట్లం గ్రామ పరిధిలో చర్చనీయాంశం అయింది.

### పాత రికార్డుల ప్రకారం భూమి ఎవరిది

74 లెక్కల ప్రకారం రికార్డుల్లో లేని భూమిని ఏజెన్సీ ప్రాంతంలో కొందరు చేతివాటాలు చూపించి ఏకంగా ప్రభుత్వ భూములను తమ వంతుగా మలుచుకున్న సందర్భాలు అనేకంగా ఉన్నప్పటికీ, అలాంటి భూముల్లో విలువైన గ్రావెల్ మట్టిని భారీ యంత్రాలతోటి నిలువెత్తు భారీ గుంతలు పెడుతూ పర్యావరణాన్ని పాడు చేస్తూ ఉంటే మండల కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న రెవిన్యూ శాఖ మౌనం పాటిస్తూ ఉండటంపై పలు అనుమానాలు మండలంలో స్పష్టమవుతున్నాయి అని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.

### దందా ఇంతే దాదా గిరి అంతే

నన్ను ఎవరు ఏమి చేయలేరు అన్న తరహాలో కొందరు అధికారులు కొమ్ము కాస్తున్నట్టు స్పష్టమవుతున్నప్పటికీ స్థానికులు ఆందోళనకి సంబంధిత శాఖలు కనీసం స్పందన లేకపోవడంపై అన్యాయాలకు నిజానికి నిలువెత్తు నిదర్శనమని స్థానిక ప్రజలు ఎత్తి పొడుస్తున్నారు.

### సమాచారం ఇచ్చినప్పటికీ చర్యలు శూన్యం

అధికార యంత్రంగాలు ఇది అక్రమం అని చూపెట్టినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంపై నిజంగానే కొమ్ముకాస్తున్నారు అన్న అపోహలు పెంట్లం గ్రామపంచాయతీలో ఘననీయంగానే ఉన్నాయి. ప్రతిపక్ష పార్టీ ఆధీనంలో పోటీ చేసి అనేక హామీలుతో నూతన పాలకవర్గ సభ్యులుగా ఎన్నికైన సభ్యుడు కూడా తన సొంత గ్రామ పరిధిలో అక్రమాలు ప్రత్యక్షంగా స్పష్టమవుతుంటే ఎందుకు మౌనం పాటిస్తున్నారో అర్థం కాని విశిష్ట గానే ఉండిపోయింది, లేక నూతన పాలకవర్గ సభ్యుడే మధ్యవర్తిగా వ్యవహరిస్తున్నాడా అన్న ప్రశ్నలు కూడా పెంట్లం గ్రామ పంచాయతీలో ప్రజలు గుసగుస లాడుతున్నారు. ఏది ఏమైనాప్పటికీ ఇదే తరహాలో రోజురోజుకీ పర్యావరణాన్ని పాడుచేస్తే అన్నపురెడ్డిపల్లి మండలం మరో మహానగరంగా మారుతుందని పలువురు నిపుణులు చర్చించు కుంటున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి అక్రమార్కుల ఆగడాలకు అడ్డుకట్ట వేస్తారా లేదా వేచి చూడాలంటూ స్థానిక ప్రజానికం ఆశగా ఎదురుచూస్తుంది. చర్యలు గనుక తీసుకోకపోతే మరింత మంది అక్రమార్కుడు రెచ్చిపోయి పర్యావరణాన్ని పూర్తిస్థాయిలో ధ్వంసం చేస్తారని స్థానికులు చర్చించుకుంటున్నారు.

# సామాన్యులను విస్మరించిన బడ్జెట్

### బడ్జెట్తో మరింత సంక్షోభంలోకి సాగు – సిపిఐ నేత బాగం



ఖమ్మం, నేటి శుభోదయ ::: కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో సామాన్యులను పూర్తిగా విస్మరించారని సంపన్న వర్గాలకు ఊతమిచ్చేవిధంగా కేటాయింపులు ఉన్నాయని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. ఈ దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలకు ఈ బడ్జెట్లో ఎక్కడ పరిష్కారం చూపే ప్రయత్నం చేయలేదని ఆయన తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఈ బడ్జెట్పట్ల తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తుందని –మోడీ ప్రభుత్వం కార్పొరేట్, సంపన్న వర్గాలకు అనుకూలమని ఈ బడ్జెట్తో మరోసారి తేటతెల్లమైందన్నారు. భారతదేశంలో –అత్యంత ప్రమాదకర స్థాయికి నిరుద్యోగ సమస్య చేరుకుందని దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న యువత నిరుద్యోగంతో ఇబ్బందులు పడుతుందని ఉద్యోగ, ఉపాధి కల్పన రంగాలను ఎక్కడ ఈ బడ్జెట్లో ప్రస్థావించలేదని హేమంతరావు తెలిపారు. వాస్తవానికి దూరంగా బడ్జెట్లో అంకెల గారడీ చేశారు తప్ప మరోకటి లేదన్నారు. మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి ప్రజల గురించి ఈ బడ్జెట్లో ఎక్కడ ప్రస్థావన లేదన్నారు. ముఖ్యంగా గ్రామీణ పేదలకు సంబంధించి జాతీయ ఉపాధి హామీ పథకం పేరును విబి జి రామ్ జీగా మార్చి పూర్తిగా తొలగించే ప్రయత్నాన్ని చేస్తుందని హేమంతరావు తెలిపారు. కేటాయింపులు చేసినప్పటికీ రాష్ట్రాలు 40 శాతం భరించాలని చెప్పటం ద్వారా ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నీరుగారుస్తుందన్నారు. విద్య, వైద్య రంగాలను పూర్తిగా విస్మరించిందని విద్య, వైద్యం లేని భారతదేశం ఎలా పురోగమిస్తుందని ఆయన ప్రశ్నించారు. ఈ దేశంలో ఇప్పటికీ మెజార్టీ ప్రజలు ఆధారపడిన వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరించారని కేటాయింపులు సరైన రీతిలో లేవని –ఆయన తెలిపారు. బడ్జెట్ లెక్కల ప్రకారం రసాయనిక ఎరువుల ధరలు పెరగడంతో పాటు దిగుమతుల కారణంగా వ్యవసాయ ఉత్పత్తుల ధరలు గణనీయంగా పడిపోయే అవకాశం ఉందని హేమంతరావు తెలిపారు. వ్యవసాయ రంగం సంక్షోభంలోకి కూరుకుపోతే దేశ ఆర్థిక పరిస్థితి మరింత ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొంటుందన్నారు. తెలంగాణ పట్ల కేంద్ర మంత్రి మరోసారి వివక్షను ప్రదర్శించారని ఆంధ్రప్రదేశ్తో పోల్చినప్పుడు కనీస కేటాయింపులు కూడా జరపలేదని ఆయన తెలిపారు. కార్పొరేట్ అనుకూల బడ్జెట్ తప్ప ఈ బడ్జెట్తో సామాన్యులకు ఒరిగేది ఏమి లేదని ఆయన తెలిపారు.

# జిహెచ్ఎంసి బడ్జెట్‌లో అవాస్తవాలు.. విభజన వేళ స్పష్టత అవసరం

### కార్పొరేటర్ శ్రావణ్




నేరేడ్ మెట్, ఫిబ్రవరి 01:**(నేటి శుభోదయ):** జిహెచ్ఎంసి బడ్జెట్ సమావేశంలో కార్పొరేటర్ శ్రావణ్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు.జిహెచ్ఎంసినిమూడుకార్పొరేషన్లుగా విభజించనున్నారనే వార్తలు విస్తృతంగా వస్తున్న నేపథ్యంలో, ఒక్క కార్పొరేషన్‌కే బడ్జెట్ రూపొందించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. విభజన జరిగితే ఈ బడ్జెట్‌ను మూడు కార్పొరేషన్లకు ఏ విధంగా పంచుతారో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. బడ్జెట్ పుస్తకంలో అనేక అవాస్తవాలను పొందుపరిచారని ఆరోపించారు. గత 20 ఏళ్లుగా నగరంలో ఆస్తి పన్ను పెంచలేదని పేర్కొనడం పూర్తిగా తప్పని తెలిపారు. వాస్తవంగా రూ.100 పన్నుకు రూ.10 వేల వరకు వసూలు చేస్తున్న పరిస్థితులు నగరంలో ఉన్నాయని, అందుకు తగిన స్థాయిలో జిహెచ్ఎంసి సేవలు కూడా ఉండాలని సూచించారు. జిహెచ్ఎంసి ఆస్తులు, అప్పులకు సంబంధించిన పూర్తి ఆర్థిక వివరాలు బడ్జెట్‌లో పొందుపరచలేదని విమర్శించారు. అలాగే ఇటీవల ఏర్పాటు చేసిన 25 అర్బన్ లోకల్ బాడీలకు సంబంధించిన ఆస్తులు, అప్పుల వివరాలు కూడా అసంపూర్ణంగా ఉన్నాయని తెలిపారు. ఆదాయ అంచనాల రూపకల్పనలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్ వంటి ఆధునిక పద్ధతులు వినియోగించి ఉంటే బడ్జెట్ మరింత నమ్మకంగా ఉండేదని అభిప్రాయపడ్డారు. త్వరలో జిహెచ్ఎంసిలో 200 మందికి పైగా ఉద్యోగులు రిటైరయ్యే పరిస్థితి ఉన్న నేపథ్యంలో, సంస్థ విస్తరిస్తున్నా సిబ్బంది కొరత తీవ్రంగా మారుతుందని హెచ్చరించారు. పదేళ్లకు పైగా సేవలందిస్తున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని వెంటనే పర్మనెంట్‌గా నియమించాలని, మున్సిపాలిటీలకు మాదిరిగానే రాష్ట్ర ఖజానా నుంచే వారికి జీతభత్యాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పది అంతస్తులకు పైగా నిర్మిస్తున్న బడా బిల్డర్లకు సంబంధించిన బిల్డింగ్ పర్మిషన్ ఫీజులు, ఇంపాక్ట్ ఫీజులను హెచ్ఎండిఏ ద్వారా మాత్రమే వసూలు చేయాలన్న ప్రభుత్వ ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ విధానం జిహెచ్ఎంసి ఆదాయానికి తీవ్ర నష్టం కలిగిస్తుందని, కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేసే ప్రయత్నాలను మానుకోవాలని హెచ్చరించారు. బడ్జెట్ పుస్తకంలో పాత పుస్తకంలోని పేజీలనే తీసి కొత్తగా పెట్టినట్టుగా ఉందని వ్యాఖ్యానించారు. 'హెచ్ సిటీ' పేరుతో ప్రభుత్వం చేపడుతున్న పనులకు ఇవ్వాల్సిన గ్రాంట్లు ఇప్పటికీ జిహెచ్ఎంసికి అందకపోవడం శోచనీయమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చెరువుల పునరుద్ధరణకు ఇచ్చే నిధులను పూర్తిస్థాయిలో ఖర్చు చేయాలని సూచించారు. గ్రీన్ బడ్జెట్‌కు కేటాయించిన 10 శాతం నిధులతో ఓపెన్ జిమ్‌లు, పార్కుల అభివృద్ధిని వేగవంతం చేయాలని కోరారు. గత కౌన్సిల్ సమావేశంలో తీర్మానించిన విధంగా ప్రతి కార్పొరేటర్‌కు రూ.2 కోట్ల పూర్తి నిధులను తక్షణమే కేటాయించాలని కార్పొరేటర్ శ్రావణ్ డిమాండ్ చేశారు.

## అక్రమ కేసులు పెట్టి కేసీఆర్ ని సిట్ విచారణకు పిలవడం ఈ కాంగ్రెస్ ప్రభుత్వపు దుర్మార్గపు చర్య

### మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

### ఖమ్మం, వైరా నందు నిరసన ర్యాలీ ధర్నా చేపట్టిన మాజీ మంత్రి పువ్వాడ

ఖమ్మం, వైరా, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తెలంగాణకు తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ని సిట్ విచారణకు పిలవడం ప్రజాస్వామ్యబద్దానికే విరుద్ధమని తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తీవ్రంగా ఖండించారు. చట్ట ప్రకారం 65 ఏళ్ళు నిండిన వ్యక్తిని విచారించాలంటే ఆ వ్యక్తి ఉన్నా చోటనే విచారణ చేపట్టాలని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి



ప్రభుత్వం అలా కాకుండా విచారణ పేరుతో నోటీసులు జారిచేసి ఒక మహానాయకున్ని చిన్న బుచ్చాలని చూస్తుంది అని విమర్శించారు. తప్పుడు కేసులు పెట్టి వేదించాలని చూసిన కేసీఆర్ విచారణకు సహకరిస్తానని చెప్పడం ఆయన గొప్ప మానవత్వానికి



నిదర్శనం అని తెలిపారు. ఫోటో టాపింగ్ అనేది పోలీస్ అధికారులకు మాత్రమే సంబందించినది అంతే కానీ ఏ ముఖ్యమంత్రి కు మంత్రులకు సంబంధం ఉండదు అని చెప్పారు. ఇలాంటి తప్పుడు కేసులు పసలేని కేసులు ఆనాడు కేసీఆర్ ఉద్యమ సమయంలోనే ఎదుర్కొన్నారు అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పెట్టిన నాయకుడిని రాజకీయ కక్షతో విచారణ పేరుతో వేధించడం తగదని ఆయన అన్నారు. ప్రజల ఆకాంక్షలు, ఉద్యమాల త్యాగాలతో సాధించిన తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించిన కేసీఆర్ ప్రతిష్ఠను దెబ్బతీయాలనే ఉద్దేశంతోనే ఈ సిట్ విచారణ చేపట్టారని విమర్శించారు. ఇది పూర్తిగా రాజకీయ ప్రతీకార చర్యగా ఆయన అభివర్ణించారు. అక్రమ కేసులకు బయపడకుండా మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైరా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బానోత్ చంద్రావతి, బిఆర్ ఎస్ ఖమ్మం నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, కార్పొరేటర్లు కర్నాటి కృష్ణ, నాగండ్ల కోటేశ్వరరావు, కూరాకుల వలరాజు, జ్యోతి రెడ్డి,తోట రామారావు, బిక్కసాని జస్వంత్, బుడిగం శ్రీను,మాటేటి నాగేశ్వరరావు,బుర్రి




వెంకటేశ్, పసుమర్తి రామ్మోహన్,ముక్కాల రాజేష్,మాజీ సొసైటీ చైర్మన్ బీరెడ్డి నాగచంద్రా రెడ్డి,మాజీ గ్రంథాలయం చైర్మన్ ఖమర్,జిల్లా మైనారిటీ అధ్యక్షులు తాజుద్దీన్, గిరిబాబు,మంజుల, లీగల్ సెల్ కొత్త వెంకటేశ్వరావు,తిరుమలరావు, సుగుణరావు, కార్మిక విభాగం పాషా,షకీనా, మాధవి, మాటేటి కిరణ్,అశోక్, రాంబాబు, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మల్లన్న కళ్యాణ మహోత్సవం



మల్కాజ్‌గిరి, ఫిబ్రవరి 1:**(నేటి శుభోదయ):** గౌతమ్‌నగర్ డివిజన్ పరిధిలోని మల్లికార్జున నగర్‌లో ఉన్న మల్లన్న దేవాలయంలో ఆదివారం భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని మల్కాజ్‌గిరి శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి, గౌతమ్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత ముఖ్య అతిథులుగా హాజరై స్వామివారి కళ్యాణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి ఆశీర్వచనాలు పొందారు. కళ్యాణ మహోత్సవంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాలు సమర్పించారు. ఒగ్గు కథలు, గొలుసు తెంపుట వంటి సంప్రదాయ కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం భక్తుల కోసం భారీగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య శాంతియుతంగా, ఉత్సాహంగా ముగిశాయి.

## భువనగిరి పోచంపల్లి రెండు మున్సిపాలిటీలలో

# కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం...

### మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ - సిపిఐతో కలిసి వెళ్తాం.
### భువనగిరి శాసనసభ్యులు కుంభం అనీల్ కుమార్ రెడ్డి.



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 1 (నేటి శుభోదయ)భువనగిరి మున్సిపాలిటీ కేంద్రంలో ఆదివారం రోజు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ భువనగిరి మున్సిపాలిటీ మరియు భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని అన్నారు. ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం చేయడంలో కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు ముందంజలో ఉంటారు. రాష్ట్ర వ్యాప్త ఒప్పందం లో భాగంగా పొత్తుతో ఎన్నికల్లోకి వెళ్తున్నాము. భువనగిరి , భూదాన్ పోచంపల్లి రెండు మున్సిపాలిటీ లలో కాంగ్రెస్ జెండా ఎగురావేస్తామని దీమను వ్యక్తపరిచారు. ప్రజా రంజక పాలన కు కేరఫ్ అడ్రెస్స్ కాంగ్రెస్ ప్రజా పాలన ప్రజా ప్రభుత్వమే అన్నారు. ప్రజలు గమనించాలి హెచ్ఎండిఏ కింద 56 కోట్ల నిధులు తెచ్చిన ఘనత మాకుందని తెలిపారు. అధికారంలోకి రాగానే పట్టణంలో బృహత్తర కార్యక్రమాలు చెప్పట్టి అభివృద్ధి అంటే ఏంటో చూపించాం...ఇంకా చేయాల్సింది చాలా ఉందన్నారు. బిఆర్ఎస్ హయాంలో జరగని అభివృద్ధి కాంగ్రెస్ హయంలో జరిగిందన్నారు. కేసీఆర్ అధికార దుర్వినియోగానికి పాల్పడి ఫోన్ ట్యాపింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### 'తిరుమల'లో స్వామివారి కల్యాణోత్సవం,
### ప్రత్యేక విఐపి దర్శనాలతో జన్మ దినోత్సవం జరుపుకొని, పునీతమైన
### జనసేన పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ అడపా శ్రీనివాస్ కుటుంబం..



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి(ఏ.కె); తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు, డాక్టర్ అడపా శ్రీనివాస్ ప్రముఖ పుణ్యక్షేత్రమైన తిరుమలలో తన జన్మ దినోత్సవాన్ని జరుపుకొని ధన్యులయ్యారు. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, రాజనగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సహకారంతో డాక్టర్ శ్రీనివాస్ పుట్టినరోజున తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానం నిత్యం సుప్రభాతం సేవలో పాల్గొని ఘనాపాటీ లతో వేద ఆశీర్వచనం పొందారు..పుట్టినరోజు సందర్భంగా టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ సహకారంతో తెల్లవారుజామున 3:15 గంటలకు సుప్రభాతం సేవ, మరియు ఉదయం 11:50 గంటలకు శ్రీ వెంకటేశ్వర స్వామి నిత్య కళ్యాణం సేవలో అడపా శ్రీనివాస్ ఫ్యామిలీకి ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేయడం జీవితంలో మర్చిపోలేని అద్భుతమైన అవకాశమని ఆయన పేర్కొన్నారు. అనంతరం రాజనగరం ఎమ్మెల్యే






బత్తుల బలరామకృష్ణ శ్రీనివాస్ ఫ్యామిలీకి స్పెషల్ ప్రోటోకాల్ బిగినింగ్ బ్రేక్ దర్శనం ఉదయం 7:30 దర్శనం ఏర్పాటు చేయడం ఆదివారం కలియుగ వెంకటేశ్వర స్వామిని శ్రీనివాస్ ఫ్యామిలీ దర్శించుకోనే మహత్తర అవకాశం దక్కిందని ఆనందా హర్షాతిరేఖలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, బత్తుల బలరామకృష్ణకు తన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు డాక్టర్ శ్రీనివాస్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## 22 వార్డులో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి
## వడ్ల మహేశ్వరి వీరేశం ఇంటింటి ప్రచారం



సదాశివపేట ఫిబ్రవరి 1 నేటి శుభోదయ ప్రతినిధి : టిఆర్ఎస్ పార్టీ ముఖ్య అతిథిగా విచ్చేసిన ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి .అధికారంలో ఉన్నప్పుడు చేసిన పనులు వడ్ల మహేశ్వరి వీరేశం ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని అన్నారు 22వ వార్డులో జరిగిన ప్రతి పని సిసి రోడ్లు సిసి డ్రైవ్ వీధి దీపాలు మంచినీటి సరఫరా బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే జరిగిందని , చింతా ప్రభాకర్22వ వార్డు పై ప్రత్యేక దృష్టి పెట్టారని 22వ వార్డు లో బి ఆర్ఎస్ అభ్యర్థి. వడ్ల మహేశ్వరి విజయానికి ప్రజలందరూ మద్దతు ఇవ్వాలని , కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర సంవత్సరాల కాలంలో 22వ వార్డుకు చేసిన ఒక్క పని కూడా లేదని కాంగ్రెస్ నాయకులు ఏ మొహం పెట్టుకొని ఓటు అడగడానికి వస్తున్నారని అన్నారు ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏమయ్యాయని అడగాల్సిన అవసరం ఉందని కళ్యాణ లక్ష్మి తో పాటు తులం బంగారం ఇస్తానన్నాడని ఒకరికి కూడా ఇవ్వలేదని విద్యార్థులకు చదువుకోడానికి 5 లక్షల ఫీజు కార్డు ఇస్తానన్నాడని ఒక స్కూటీ ఇస్తానన్నాడు




ఒక్కరికి కూడా ఇవ్వలేదన్నారు వృద్ధులకు 4000 పెన్షన్ అందిస్తానని రెండు నెలల పైసలు తినేశాడని రైతుబంధు ఇప్పటికీ సరిగ్గా అందడం లేదని అన్నారు చింత సాయినాథ్ మాట్లాడుతూ కాలనీ సమస్యలు ప్రతి ఒక్కటి స్థానిక శాసనసభ్యులు చింతా ప్రభాకర్ కి తెలుసునని ప్రతి సమస్యను తీర్చే బాధ్యతనేను తీసుకుంటానని వార్డులో అవసరమైన అభివృద్ధి పనులకు పూర్తిగా సహకరిస్తానని టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వడ్ల మహేశ్వరి వీరేశంని అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని కోరారు ఈ కార్యక్రమంలో గొల్లగూడెం సర్పంచ్ నవీన్ యాదవ్ మునిపల్లి మాజీ సర్పంచ్ రమేష్ ఉద్యమకారుడు మన్సూర్ హుస్సేన్ యువకుడు పార్టీ యువత ఉపాధ్యక్షుడు కార్తీక్ యాదవ్ మరియు విజయ్ కుమార్ కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# విశ్వహిందూ పరిషత్ ఖమ్మం జిల్లా వారి ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం

### ప్రకృతి వైద్య నిపుణులు
### డాక్టర్ రామచంద్ర రావు




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం వైరా రోడ్డు లోని పసుమర్తి శ్రీనివాస్ సౌజన్యం తో పసుమర్తి ఫంక్షన్ హాలులో నిత్యజీవితంలో కల్తీ , రసాయన ఆహారములు తీసుకోవడం వలన అనివార్యంగా వైద్యులకు కూడా అంతుపట్టని కొత్త కొత్త జబ్బులు వస్తున్నాయని



ప్రకృతి నియమాలకు విరుద్ధంగా విష రసాయన ఎరువులు , పురుగు మందులు వాడటం వలన మానవాళి కి తీవ్రమైన అనారోగ్యాలు పాలవుతున్నారని ప్రకృతి వైద్య నిపుణులు డాక్టర్ రామచంద్ర రావు అన్నారు . జన్యు మార్పిడి వలన వచ్చే కొత్త వంగడాలతో ప్రతి ఆహార వినియోగమైన ఆకు కూరలు , పండ్లు , వరి వంగడాలు రసాయనాలతో విషతుల్యం అవుతున్నాయి వీటివల్ల బిపి , షుగర్ , క్యాన్సర్ , ఆర్థరైటిస్ , కొలెస్ట్రాల్ లాంటి అనేక వ్యాధులకు లక్షలు ఖర్చు చేస్తున్న ఆరోగ్య వంతులు కావడంలేదని దీనికి ప్రతిగా మన వంట ఇంటి దినుసులు ప్రకృతిలో ప్రకృతితో మమేకమై మన జీవన విధానాన్ని మరియు ఆహారపు అలవాట్లను మార్చుకుని కొత్త జీవితాన్ని ఆనందమయం చేసుకోవచ్చని నేలకొండపల్లి వాస్తవ్యులు సిద్ధార్థ ప్రకృతి యోగ విద్యాలయం స్థాపించి నిర్వహిస్తున్న డాక్టర్ రామచంద్ర రావు ప్రకృతి నియమాలతో పాటు సోదాహరణంగా వివరించారు . ఈ కార్యక్రమంలో వారి సతీమణి డాక్టర్ పద్మ ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలో ప్రకృతి నియమాలకు అనుగుణంగా ఎలా జీవించాలో చాలా చక్కగా వివరించారు . వీరు ఇరువురు గత 27 సంవత్సరాలుగా ప్రకృతి వైద్యంతో ఆరోగ్య సేవలను అందిస్తున్నారు . ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు బోనాల రామ కృష్ణ , నేరెండ్ల శ్రీనివాస్ , రాణా ప్రతాప్ , పసుమర్తి రవి , కేసా శశాంక్ , మహిళ కార్యకర్తలు నాగమణి , రమాదేవి , వాణి, ఉషా , కృష్ణ ప్రియ , ఎన్నారై ఫౌండేషన్ స్థాపకులు బయ్యన బాబు , బండి నాగేశ్వరరావు , పూర్వ వర్తక సంఘం అధ్యక్షులు కొప్పు నరేష్ , వెంపటి సత్యం , పలు పారిశ్రామిక వ్యక్తులు , వ్యాపారస్తులు , రైతులు ధార్మిక సంఘ ప్రముఖులు పాల్గొన్నారు .

# కారు గుర్తుకు ఓటేద్దాం.. అభివృద్ధికి బాట వేద్దాం

### భువనగిరి పట్టణ 18వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి అందె శంకర్
### కారే కావాలి..సారే రావాలి.
### మహిళలకు రూ. 2500..
### తులం బంగారం పాయే




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 1 (నేటి శుభోదయ)భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక 18వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అందె శంకర్ అభివృదే లక్ష్యంగా వార్డు ప్రజల ఆశీస్సులతో వార్డులో ఉన్న ప్రధాన సమస్యల పరిష్కారానికై మీకు తెలిసిన వ్యక్తిగా వార్డు కౌన్సిలర్ గా మీ ముందుకు వస్తున్నానని , పదవి కోసం కాదు.. ప్రజలే ఊపిరిగా పనిచేస్తానని భువనగిరి మాజీ శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి ఎంతో నమ్మకంతో 18 వ కౌన్సిలర్ గా అభ్యర్థిగా అందె శంకర్ అనే నేను బిఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ వేయడం జరిగిందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నిరుపేదలకు రక్షణగా నిలిచే పార్టీ అని అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను బిఆర్ఎస్ పార్టీ చేపట్టిందని అనడానికి అతిశయోక్తి లేదు. 18వ వార్డులో విశాలమైన రోడ్లు , అందర్ గ్రౌండ్ డ్రైనేజీ , ఇంటింటికి మిషన్ భగీరథ వాటర్ ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో పథకాలు నిరుపేదల కోసం ప్రవేశపెట్టిన ఏకైక పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని బిఆర్ఎస్ పార్టీతోనే పట్టణాలలో అభివృద్ధి జరుగుతుందని , తనను ఆదరిస్తే 18వ వార్డును మరింత అభివృద్ధి దిశగా.. ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని తెలిపారు. 18 వ వార్డులో ప్రజల పక్షాన నిలబడే వ్యక్తి అని నని ప్రజల కష్ట సుఖాలలో పాలు పంచుకుంటానని తెలియజేసారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసే భాగ్యం కల్పించాలని , గత కెసిఆర్ ప్రభుత్వంలో బతుకమ్మ చీరలు , రైతుబంధు , రైతు బీమా కెసిఆర్ కిట్టు , కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ వంటి పథకాలను అమలుపరచిన పార్టీగా బిఆర్ఎస్ ఉంటుందని , వచ్చే మూడేళ్ల తరువాత మళ్లీ కెసిఆర్ ప్రభుత్వమే వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే పట్టణాలలో గ్రామాలలో కారే కావాలి..కెసిఆర్ ఏ రావాలని కోరుకుంటున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 18 వ వార్డు ప్రజల అవసరాలను తీరుస్తానని హామీ ఇచ్చారు. టిఆర్ఎస్ పార్టీ తరఫున తనకు పి ఫాం రావడానికి సహకరించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు. 18వ వార్డు ప్రజలందరూ తనను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా 18 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి అందె శంకర్ వార్డు ప్రజలను కోరారు.

# కెసిఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపులు చర్యలు మానుకోవాలి

### ఫోన్ ట్యాపింగ్
### ప్రతిపక్షాలపై రేవంత్ కుట్ర..



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 01:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని మాణిక్యమ్మ గూడలో.. పిఎసిఎస్ వైస్ చైర్మన్ డి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో... కెసిఆర్ కి సిట్ నోటీసులు ఇవ్వడం పట్ల మండిపడ్డారు ఎన్నికలవేళ ప్రజల దృష్టిని మళ్లించే అందుకే కేసిఆర్ కు సిట్ నోటీసులు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ లు అమలు చేయలేక బిఆర్ఎస్ పై ఎదురుదాడి అంటూ రాజుల కాలంలో కూడా గూఢచర్ల వ్యవస్థ ఉండేది ఇంటలిజెన్స్ సంస్థలు ఎప్పుడైనా అసాంఘిక శక్తుల ఫోన్లను టాపింగ్ చేయడం సర్వసాధారణం దానికి ప్రభుత్వంతో ఎటువంటి సంబంధం ఉండదు కానీ ఆనాటి ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకొని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తో పాటు ఆయన కుటుంబాన్ని టార్గెట్ చేసి అరెస్టు చేసేందుకు విచారణ పేరిట కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు కేసీఆర్ పై సిట్ విచారణను నిరసిస్తూ ఆదివారం మాణిక్యమ్మ గూడా గ్రామంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎన్నికలకు ముందు ఎన్నెన్నో హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని ఇప్పుడు ఇచ్చిన హామీలను నెరవేర్చవలసింది పోయి ప్రతిపక్షాలను టార్గెట్ చేసి డైవర్షన్ పాలిటిక్స్ నటుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి రాష్ట్రానికి ఏం చేయాలి ఎలాంటి పథకాలు తేవాలి ఎలా అభివృద్ధి చేయాలి అన్నది పక్కన పెట్టి ప్రతిపక్షాలను ఎలా టార్గెట్ చేయాలి అని ఆలోచిస్తూ కూర్చున్నారని ఎద్దేవా చేశారు ఉద్యమం ద్వారా తెలంగాణను తీసుకొచ్చి పదేళ్ల పాటు ఎన్నో సంక్షేమ కార్యక్రమాల ద్వారా తెలంగాణ అభివృద్ధికి పాటుపడిన కెసిఆర్ ను విచారించడం ఎన్నికల ముందు జరుగుతున్న కుట్రని అన్నారు ఎన్నికల ముందే ఇలా ఎందుకు చేయాల్సి వస్తుందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు ఈ కుట్ర ను ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని అన్నారు పిఎసిఎస్ చైర్మన్ డి వెంకట్ రెడ్డి తో పాటు గ్రామ శాఖ అధ్యక్షులు వి దావీదు గ్రామ సర్పంచ్ పద్మకృష్ణ మరియు ఉప సర్పంచ్ దయాకర్ రెడ్డి మరియు వార్డు మెంబర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# వైరా లో కాంగ్రెస్ తల్లడిల్లి పోతోంది ... ?

### వైరా మున్సిపాలిటీ ఎన్నికల వేళ అధికార పార్టీలో భగ్గుమన్న వర్గ రాజకీయాలు
### పతాక స్థాయికి చేరిన గ్రూప్ రాజకీయాలు
### వైరా కాంగ్రెస్ వర్గ రాజకీయాలకు సురేఖ మంత్రం ఫలిస్తుందా..?



వైరా , నేటి శుభోదయ ::: కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మధ్య విభేదాలతో వైరా అధికార పార్టీ తల్లడిల్లి పోతోంది. మున్సిపాలిటీ ఎన్నికల గ్రూపు రాజకీయాలు పతాక స్థాయికి చేరాయి. నామినేషన్ల చివరి రోజు కాంగ్రెస్ తరపున వేసిన నామినేషన్లు రణ రంగాన్ని తలపించాయి. దీంతో ఆ పార్టీలో నాయకులు అనైక్యత వలన కార్యకర్తలలో అయోమయం గందరగోళం నెలకొంది. దీంతో ఆ పార్టీ నాయకులు తలలు పట్టుకుంటున్నారు. హేమాహేమీ నాయకులు చైర్పర్సన్ పదవి కోసం పోటీ పడుతూ సిగపట్లకు దిగారు.కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు రెండు వర్గాలుగా విడిపోయి పోటాపోటీగా వార్డుల్లో నామినేషన్ వేశారు. ఓసి మహిళకు చైర్ పర్సన్ పదవి రిజర్వ్ అయింది. ఈ పదవి కోసం కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ సతీమణి ఇందుమతి, రాష్ట్ర మార్క్ ఫైడ్ మాజీ వైస్ చైర్మన్ బోర్ర రాజశేఖర్ సతీమణి బొర్రా ఉమాదేవి మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ఈ మున్సిపాలిటీలో ని పల్లిపాడు గ్రామానికి చెందిన రాంపుడి రోశయ్య కోడలు రాంపుడి రాజ్యలక్ష్మి, వైరా లయన్స్ క్లబ్ పాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ సతీమణి చంద్రకళ బరిలో ఉన్నారు.

### మంత్రి కొండా మంత్రం ఫలించేనా

జిల్లాలో మున్సిపాలిటీ ఎన్నికలకు రాష్ట్ర దేవదాయ శాఖ మాత్యులు కొండా సురేఖను ఇన్చార్జిగా నియమించారు.ఆమె ఆదివారం వైరా మున్సిపాలిటీ ఎన్నిక విషయంపై కాంగ్రెస్ పార్టీ నాయకులసమీక్ష సమావేశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులు తమ తమ అభిప్రాయాలను వెల్లడించారు. వర్గాలతీతంగా కొన్ని కౌన్సిలర్ల సీట్లు కేటాయింపు ఉంటుందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఈరోజు జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మొదటి నుండి పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను మొదటి గుర్తించాలని వారికి అవకాశం ఇవ్వాలని శ్రేణులకు సూచించారు. అదే విధంగా ఎవరైనా పార్టీ లైన్ గీట దాటితే వేటు తప్పదని ఆమె హెచ్చరించారు. పోటీ చేసే అవకాశాలు రాని కార్యకర్తలను పార్టీ గుర్తిస్తుందని ఆమె తెలిపారు. ఏకాభిప్రాయం లేకపోతే వైరా కాంగ్రెస్ పార్టీలో ఏం జరుగుతుందో ఆసక్తిగా కార్యకర్తలు నాయకులు ఎదురుచూస్తున్నారు. ఎవరైనా ఇండిపెండెంట్ గా పార్టీ వ్యతిరేకంగా పనిచేస్తే కఠిన చర్యలు తప్పవని బహిష్కరణలు కూడా ఉంటాయని రాష్ట్ర పీసీసీ ఇప్పటికే తెలియజేసింది ఇక ఏం జరుగుతుందో చూడాలి. ఇది ఇలా ఉండగా ఈరోజు జరిగిన సమీక్ష సమావేశంలో గ్రూపులన్నీ ఏక ఉండాలని సర్దుకుపోతున్నారని తెలిసింది. మూడో తారీకు నామినేషన్ ఉపసంహరణ వరకు వేచి చూడాల్సిందే.

### ఆ వ్యక్తి వల్ల తిప్పలు

ఇదిలా ఉండగా కాంగ్రెస్ పార్టీ లోనే కింగ్ మేకర్లమని చెప్పుకుంటూ పార్టీని నాయకులను పోటీ చేసే ఆశవాహులను పక్కదోవ పట్టిస్తున్నారని కార్యకర్తలు బహిరంగంగానే చెబుతున్నారు. అంతా నేనేనని తానేనని నా మాట చెల్లుతుందని టిక్కెట్లు ఇప్పిస్తానని చెబుతూ చాలామందికి ఆశలు కల్పించారు. ఏది ఏమైనా వైరా మున్సిపాలిటీ ఎన్నికలవేళ కాంగ్రెస్ పార్టీలో రసవత్త రాజకీయాలు తెర లేచాయి. బి ఆర్ ఎస్ పార్టీ ఇప్పటికే గట్టి పోటీ ఇచ్చేందుకు క్షేత్రస్థాయిలో పార్టీ ప్రచారంలో దూసుకుపోతోంది.

# కెసిఆర్ ను వేధించడం తగదు

## మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్





వైరా, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) సిట్ విచారణకు పిలవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తీవ్రంగా ఖండించారు..తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పెట్టిన నాయకుడిని రాజకీయ కక్షతో విచారణ పేరుతో వేధించడం తగదని ఆయన అన్నారు.ప్రజల ఆకాంక్షలు, ఉద్యమాలత్యాగాలతో సాధించిన తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించిన కేసీఆర్ గారి ప్రతిష్ఠను దెబ్బతీయాలనే ఉద్దేశంతోనే ఈ సిట్ విచారణ చేపట్టారని విమర్శించారు. ఇది పూర్తిగా రాజకీయ ప్రతీకార చర్యగా ఆయన అభివర్ణించారు.వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులులకావత్గిరిబాబుమాట్లాడుతూలిప్రజాస్వామ్య పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల పోరాటాలు ఇలానే కొనసాగుతాయని తెలిపారు. కేసీఆర్ గారిపై జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలు గమనిస్తున్నారని, తగిన సమయంలో తగిన సమాధానం ఇస్తారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా మల్లేష్.యాదవ్ ముదిరాజ్

## మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ మల్లేష్ యాదవ్
## మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 01:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలంలోని కెఎల్ఆర్ ఆదేశాల మేరకు పోరండ్ల మరియు జాండగూడ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతంలో భాగంగా బూత్ కమిటీలు, ఇంద్రమ్మ కమిటీలు మరియు గ్రామ శాఖ కమిటీల ఏర్పాటు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ చైర్మన్ మల్లేష్ యాదవ్ ముదిరాజ్ తో పాటు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య ముఖ్య అతిథిగా హాజరై, నూతన కమిటీ సభ్యులకు దిశానిర్దేశం చేశారు.నిజాయితీగా పనిచేసే వారికే గుర్తింపు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, పార్టీ కోసం అంకితభావంతో పనిచేసే కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.నిబద్ధత కలిగిన నాయకత్వం పార్టీ నియమాలకు లోబడి, క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసే వారికే కమిటీల్లో ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు.పదవులు - బాధ్యత పదవులు పొందిన వారు కేవలం హోదాలకు పరిమితం కాకుండా, పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. త్వరలో రాబోయే ఎంపీటీసీ (ఎంపీటీసీ) మరియు జెడ్పీటీసీ (జడ్పీటీసీ) ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కార్యకర్తలు సమరోత్సాహంతో సిద్ధం కావాలని మల్లేష్ యాదవ్ పిలుపునిచ్చారు.మహేశ్వరం గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే మన లక్ష్యం. ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసి, రాబోయే ఎన్నికల్లో పార్టీ ఘనవిజయం సాధించేలా కృషి చేయాలి," అని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి లీడర్లతో పాటు సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు,గ్రామ శాఖ అధ్యక్షులు, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు, బూత్ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ నాయకులు పార్టీ కార్యకర్తలు, పాల్గొన్నారు

# ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతుంటే ఫేక్ యూనివర్సిటీలతో అడ్మిషన్స్ చేస్తున్న ఫేక్ కన్సల్టెన్సీలు

### కార్పొరేట్,ప్రైవేట్ ఫేక్ యూనివర్సిటీల అడ్మిషన్స్ ను అడ్డుకున్న వామపక్ష విద్యార్థి,యువజన సంఘాలు
### ఫేక్ యూని వర్సిటీల,కన్సల్టెన్సీ లపై నిర్వాహకులపై క్రిమినల్ కేసులు పెట్టాలి
### ఫేక్ యూని వర్సిటీల,కన్సల్టెన్సీ లతో అడ్మిషన్స్ నిర్వహిస్తే చూస్తూ ఊరుకోం, అడ్డుకుంటాం ఖబడ్దార్ ఏఐఎస్ఎఫ్, ఎస్ ఎఫ్ ఐ,ఏఐవైఎఫ్, పిడిఎస్ యు, జార్జిరెడ్డి పిడిఎస్ యు, ఐసా వామపక్ష విద్యార్థి,యువజన సంఘాల నేతల హెచ్చరిక
### పోరాట ఫలితంగా విద్య మహోత్సవ్ పేరుతో జరిగిన ఈవెంట్ నిలిపివేత,నిర్వాహకులు అరెస్ట్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఇంటర్మీడియట్ విద్యార్థులకు,తల్లితండ్రులకు మాయమాటలు చెప్పి ఇంజినీరింగ్,నీట్అడ్మిషన్ల కోసం ఫేక్ యూనివర్సిటీలతో ఫేక్ కన్సల్టెన్సీతో కార్పొరేట్,ప్రైవేట్ యూనివర్సిటీలు



అడ్మిషన్స్ చేస్తున్నారని విద్యార్థులు తల్లితండ్రులు మోసపోవొద్దని అలా అడ్మిషన్స్ నిర్వహిస్తే చూస్తూ ఊరుకోం అన్ని వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల నేతలు ఇటుకల రామకృష్ణ,తుడుం ప్రవీణ్,చింతల రమేష్,జి.మస్తాన్,జెమ్మి అశోక్,మందా సురేష్,లక్ష్మణ్ లు హెచ్చరించారు. స్థానిక ఖమ్మంలో



బైపాస్ రోడ్డు ప్రక్కన దోరేపల్లి కన్వెన్షన్ హాల్ లో ఇంజినీరింగ్, నీట్ అడ్మిషన్ల కోసం ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ఇతర రాష్ట్రాల ఫేక్ యూనివర్సిటీలతో,ఫేక్ కన్సల్టెన్సీలతో నిర్వహించిన విద్య మహోత్సవ్ పేరుతో నిర్వహించిన కార్యక్రమాన్ని వామపక్ష విద్యార్థి,యువజన సంఘాల ఆధ్వర్యంలో అడ్డుకోవడం జరిగింది.ఈ సందర్భంగా పోలీసులకు,సంఘాల నేతలకు తీవ్ర వాగ్వాదం జరిగింది.గేట్లు నెట్టుకుని పోయి ఈవెంట్ బ్యానర్లను, కటౌట్ లను చించివేయడం జరిగింది.

# బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ లో చేరిన300 మంది

## తూర్పు నిర్మల జయప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక



సదాశివపేట ఫిబ్రవరి 1 నేటి శుభోదయ ప్రతినిధి : సదాశివపేట మండలం చెందిన కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు హర్షం వ్యక్తం చేశారు అభివృద్ధిని చూసి అందరూ కాంగ్రెస్ బాటలు నడుస్తున్నారని కొనియాడారు ఈ కార్యక్రమాన్ని కోదూరు శరత్ చంద్ర వాదు మాజీ కౌన్సిలర్ ఎగమామిడి అనంతమ్మ ఆధ్వర్యంలో చేరారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీ తూర్పు నిర్మల జయప్రకాశ్ రెడ్డి చేసి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో శ్రీ సి డి సి చైర్మన్ రామ్ రెడ్డిపట్టణ అధ్యక్షులు సత్యనారాయణ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు



# తల్లిని పూజిస్తే దైవానుగ్రహం అమ్మకు మించిన దైవం లేదు

### బొమ్మ పర్తి జయలక్ష్మి పురంలో ఘనంగా జయలక్ష్మి మాత ఆరాధనోత్సవం
### వందలాదిగా తరలివచ్చిన జనం
### దత్త పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ





అనంతపురం, నేటి శుభోదయ ::: తల్లికి మించిన దైవం లేదని అమ్మను పూజిస్తే దైవానుగ్రహం లభిస్తుందని నిత్యం మనం జన్మనిచ్చిన తల్లిని తల్లితండ్రులను పూజిస్తూ ప్రేమిస్తూ ఉండాలని మైసూరు దత్త పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ అన్నారు. రాప్తాడు మండలం బొమ్మపర్తి జయలక్ష్మి పురం గ్రామం నందు స్వామీజీ మాతృమూర్తి జయలక్ష్మి మాత ఆరాధన ఉత్సవాలు ఘనంగా ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామీజీ జయలక్ష్మి మాత దత్తాత్రేయుడు శివునికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ మాట్లాడుతూ ఈరోజు జయలక్ష్మి మాత ఆరాధన ఉత్సవంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆయుష్షు ఆరోగ్యం లభిస్తుందని అందరికీ మంచి జరగాలని అమ్మను ప్రార్థించానని అమ్మ శివ భక్తురాలని జయలక్ష్మి మాత అనుగ్రహం తోనే తనకు అన్నీ శక్తులు లభించాయని అన్నారు. దత్త పీఠం ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆధ్యాత్మిక చింతన పెంపొందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవాటు చేసుకోవాలని దైవ అనుగ్రహం పొందాలంటే నిత్యం సేవా చేస్తూ ఉండాలని ఏదో విధంగా దైవ కార్యక్రమాల్లో పాల్గొనాలని అన్నారు. దత్తపీఠం జయలక్ష్మి పురంలో ఉచిత కంటి శిక్షణ శిబిరాలు నిర్వహించడం జరిగిందని దత్త క్రియాయోగ తరగతులు నిర్వహించామని అందరికీ మంచి జరగాలని స్వామీజీ అన్నారు శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ ఆధ్వర్యంలో తెప్పోత్సవం రథోత్సవం జయలక్ష్మి మాతాకు నిర్వహించారు. ఈ ఏడాది నుంచి ప్రతి ఏడాది ఈ కార్యక్రమాలు జయలక్ష్మి పురం లో బొమ్మ పరిధిలో తెప్పోత్సవం రథోత్సవం కార్యక్రమాలు నిర్వహిస్తామని శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ ప్రకటించారు. జయలక్ష్మి పురంలో ఇప్పటికే వేద పాఠశాల ఇక్కడ నిర్వ హిస్తున్నామని ఇంకా భవిష్యత్తులో జయలక్ష్మి పురంలో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని భక్తులందరూ సద్వినియోగం చేసుకొని భాగస్వాములు కావాలని శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ అన్నారు. జయలక్ష్మి మాత పూజలు అనంతరం స్వామీజీ భక్తులందరికీ దర్శనమిచ్చి ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడు కుటుంబ సమేతంగా ప్రత్యక్ష దైవం శిరిడి సాయి సినిమా షిరిడి సాయిబాబా పాత్రధారి మచ్చ రామలింగారెడ్డి స్వామీజీని దర్శించుకున్నారు. కార్యక్రమంలో మైసూర్ దత్తపీఠం ప్రతినిధులు శ్రీనాథ్ దత్త మందిరం ప్రతినిధులు నారాయణ శర్మ, తిరుపాల్ రెడ్డి నాయుడు తదితరులు పాల్గొన్నారు. శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ ఐదు రోజులపాటు అనంతపురం జిల్లాలో వివిధ కార్యక్రమాలు ప్రారంభోత్సవాలు చేశారు. అనంతపురం నగరంలోని అనంత వేదికను ప్రారంభించిన అనంతరం జయలక్ష్మి పురం కి చేరుకున్న స్వామీజీ భక్తులకు దర్శనమిచ్చారు. ఈరోజుతో గణపతి సచ్చిదానంద స్వామీజీ కార్యక్రమాలు అనంతపురం జిల్లాలో ముగిశాయి. సోమవారం గణపతి సచ్చిదానంద స్వామీజీ బయలుదేరి మైసూర్ కి వెళ్లారు.

# నాయకులు కార్యకర్తలు సమన్వయంగా పనిచేయాలి

### దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ
### వైరా మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్న మంత్రి
### అధిష్టాన నిర్ణయానికి కట్టుబడి పని చేయాలి
### అధిష్టానానికి వ్యతిరేకంగా పనిచేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయి



వైరా, నేటి శుభోదయ ::: వైరా నియోజకవర్గ కేంద్రంలో మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఎస్ వి ఎస్ గార్డెన్ నందు జిల్లా పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతననిర్వహించారు.ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వైరా మున్సిపాలిటీ ఇంచార్జి రాష్ట్ర హస్తకళల సంస్థ చైర్మన్ నాయుడు సత్య నారాయణ వైరా మున్సిపాలిటీ ముఖ్య నాయకులు తో కలిసి సమావేశంలో



పాల్గొన్నారు. ముందుగా సమావేశానికి హాజరైన మంత్రి కొండా సురేఖకు జిల్లా పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయ. వైరామున్సిపాలిటీముఖ్యనాయకులు శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సమావేశంలో మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జ్ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖమాట్లాడుతూ వైరా మున్సిపాలిటీ లో ఉన్న 20 వార్డులలో 190 నామినేషన్లు దాఖలు అయితే అందులో 92 నామినేషన్లు కాంగ్రెస్ పార్టీ నుండే పడటం విశేషం అని ఇక్కడ పార్టీ చాలా బలంగా ఉందని అని ఆమె అన్నారు.అలాగే పార్టీ కోసం కష్టపడి పని చేసే నాయకులకు కార్యకర్తలకుతగిన గుర్తింపు ఎప్పుడు ఉంటుంది సీటు రాలేదని ఆవేదన ఆందోళన అవసరం లేదు వారిని వారి సేవలు పార్టీ ఎల్లవేళలాఉపయోగించుకుంటుంది అని ఆమె అన్నారు.వైరా మున్సిపాలిటీలో 20 వార్డులలో 20 వార్డులు గెలిచి తీరాలని గత గ్రామపంచాయతీ ఎన్నికల్లో జరిగిన తప్పిదాలు తిరిగి పురావృతం కావద్దని ఆమె హెచ్చరించారు. నాయకులు కార్యకర్తల మధ్య సమన్వయ లోపం పనికిరాదు అని నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి పనిచేస్తే విజయం తథ్యం అని ఆమె అన్నారు. అధిష్టానం ఆదేశించిన అభ్యర్థి విజయం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిందే ననిఅధిష్టానం ఆదేశాలను పాటించని వారిపై కఠిన చర్యలు ఉంటాయి అని ఆమె అన్నారు. సీటు రాలేదని మనలో మనమే కొట్లాడితే నష్టపోయేది మనమే నని అలాంటి అవకాశం మరొకరికి ఇవ్వొద్దని ఆమె కోరారు. అధికారంలో ఉన్న పార్టీ కాబట్టి ఈ ఎన్నికలలో కూడా మన పార్టీ అభ్యర్థులు గెలిస్తే మనకు మేలు జరుగుతుందని ఆమె అన్నారు. పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లిచైతన్యవంతులు చేయాలని ప్రతి ఒక్క ఓటరును కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసే విధంగా చూడాలని ఆమె పిలుపునిచ్చారు.ఈనెల 11వ తేదీన జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలలో వైరా మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకునేలా అందరూ కష్టపడి పని చేసి చైర్మన్ స్థానాన్ని హస్తగతం చేసుకోవాలని ఆమెపిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో వైరా మున్సిపాలిటీ ఇంచార్జ్ రాష్ట్ర హస్తకళ సంస్థ చైర్మన్ నాయుడుసత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, రాష్ట్ర మాజీ మార్క్ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్.పీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు, మాజీ జిల్లా పార్టీ అధ్యక్షుడుపువ్వాళదుర్గాప్రసాద్,వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బొళ్ల గంగారావు. వైరా మండల పార్టీ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఏదునూరి సీతారాములు, జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య. మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు డాక్టర్ కాపా మురళీకృష్ణ . మిట్టపల్లి నాగి మున్సిపాలిటీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శివపార్వతుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న దేప భాస్కర్ రెడ్డి దంపతులు

### అల్కాపురి కాలనీ శివాలయంలో వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం
### పాల్గొన్న మాజీ కార్పొరేటర్ దేప సురేఖ భాస్కర్ రెడ్డి దంపతులు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 01:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం, రామకృష్ణాపురం డివిజన్ పరిధిలోని అల్కాపురి కాలనీ శివాలయంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. వేడుకలో రామకృష్ణాపురం డివిజన్ మాజీ కార్పొరేటర్, జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దేప సురేఖ భాస్కర్ రెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. శివపార్వతుల కృపాకటాక్షాలతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

**పాల్గొన్న ప్రముఖులు:**

ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక మధుర ఉపేందర్ రెడ్డి ఆలయ ధర్మకర్త కె.వి శ్రీనివాస్ ప్రధానార్చకులు సుధాకర్ శర్మ స్థానిక నాయకులు, కాలనీ వాసులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారానికి.. బయలుదేరిన 'జ్యోతుల' నవీన్ కి అభినందనలు తెలిపిన తూర్పుగోదావరి జిల్లా టిడిపి అధ్యక్షులు బొడ్డు వెంకటరమణ చౌదరి..



కోరుకొండ, నేటి శుభోదయ శుభోదయ ప్రతినిధి(ఏ.కె); కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారానికి.. బయలుదేరుతున్న జ్యోతుల నవీన్ కి తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రూడా చైర్మన్, రాజానగర నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. నవీన్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులు అధిరోహించాలని ఈ సందర్భంగా వెంకటరమణ చౌదరి ఆకాంక్షించారు. అలాగే జగ్గంపేట ఎమ్మెల్యే, టిటిడి బోర్డు గౌరవ సభ్యులు జ్యోతుల నెహ్రూను బొడ్డు వెంకటరమణ చౌదరి మర్యాదపూర్వకంగా కరుచాలనం చేశారు. శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మార్ని రాము, కందుల బాబు రాయుడు, మాతా ప్రభు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# అంబటి రాంబాబు వ్యాఖ్యలపై టిడిపి మండల కమిటీ ఆగ్రహం

### - క్షమాపణ చెప్పాలని డిమాండ్



దమ్మపేట ప్రతి నిది నేటి శుభోదయ: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడిపై వైసీపీ నేత అంబటి రాంబాబు అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపిస్తూ దమ్మపేట మండల టిడిపి కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు నిర్వహించిన విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తూ అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుపై ఇటువంటి వ్యాఖ్యలు చేయడం తగదని, వెంటనే అంబటి రాంబాబు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు వంటి అభివృద్ధి కార్యక్రమాల ద్వారా రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమలు తీసుకువచ్చి సంక్షేమంతో ముందుకు తీసుకెళ్తున్న నాయకుడిపై విషపూరితంగా మాట్లాడటం ప్రతిపక్ష నాయకుడి స్థాయికి తగదని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం కాకుండా చూసుకోవాలని, లేకపోతే టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున నిరసనలు చేపడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఎండి వలీపాషా, మాజీ సొసైటీ వైస్ చైర్మన్ కట్టం ఎర్రప్ప, ముల్కలపల్లి టిడిపి అధ్యక్షుడు తెల్ల చెన్నయ్యతో పాటు సీనియర్ నాయకులు నాయుడు వీరాస్వామి, నాయుడు సుబ్బారావు, నాయుడు బాబురావు, చిర్రి ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

# "కూరపాటి" మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల వైరా రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన "కూరపాటి" మల్టీ స్పెషాలిటీ అండ్ చిల్డ్రన్ హాస్పిటల్ ను ఆదివారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ వైద్య రంగంలో అందిస్తున్న సేవలు అందరికీ ఆదర్శప్రాయమన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుబాటు ధరలో అందిస్తున్న ఘనత కూరపాటికే దక్కుతుందన్నారు. కూరపాటి చిల్డ్రన్ హాస్పిటల్ పేరుతో జిల్లా ప్రజలందరికీ సుపరిచితమైన ప్రదీప్, వైద్యరంగమే కాకుండా, క్రీడలు, సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండటం అభినందనీయమన్నారు. తలసీమియా పిల్లలకు ఉచిత వైద్యంతోపాటు, రక్తం అందించడం ద్వారా వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని కొనియాడారు. ప్రదీప్ కుమార్ తండ్రి కూరపాటి వెంకటేశ్వర్లు తనకు ఎంతో కాలం నుండి సుపరిచితులని, రాజకీయాల్లోనూ, వ్యాపార రంగంలోనూ రాణిస్తూ తనదైన ముద్ర వేశారని అన్నారు. అలాంటి కుటుంబం నుండి వచ్చిన డాక్టర్ ప్రదీప్ కుమార్ ఖమ్మం జిల్లాలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకోవడం అభినందనీయమని కొనియాడారు. ఈ హాస్పిటల్ ద్వారా జిల్లా ప్రజలకు మరిన్ని వైద్య సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఖమ్మం కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్, కార్పొరేటర్లు కమర్తపు మురళి, మిక్కిలి నేని నరేందర్, కాంగ్రెస్ నాయకులు ముక్తార్, ఖమ్మం కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ నాగండ్ల దీపక్ చౌదరి, చింతనిప్పు కృష్ణచైతన్య, ప్రముఖ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.



Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## 22వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి పట్నం విజయలక్ష్మి సుభాష్ ఇంటింటి ప్రచారం



సదాశివపేట ఫిబ్రవరి 1 నేటి శుభోదయ ప్రతినిధి : ఈ సందర్భంగా అభ్యర్థి మాజీ చైర్ పర్ సన్ పట్నం విజయలక్ష్మి సుభాష్ వార్డులోని ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పథకాల గురించి వివరించడం జరిగిందన్నారు. తనకు ఇదివరకే చైర్పర్సన్ చేసిన అనుభవం ఉన్నదని, తనకు మరొక అవకాశం ఇవ్వాలని ఓటర్లకు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో 22వ వార్డు ర్యాలీలో ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో గుర్తింపు పొందిన అరకు యువ క్రీడాకారిణికి ఖమ్మం స్వేరో అండ



ఖమ్మం, నేటి శుభోదయ ::: సోషల్ మీడియాలో ప్రసారమైన వీడియోల ద్వారా అరకు ప్రాంతానికి చెందిన యువ క్రీడాకారిణి కొర్ర జీవనతన్య స్వేరో టాలెంట్‌ను గుర్తించిన ఖమ్మం జిల్లా స్వేరో నెట్వర్క్, ఆమె క్రీడా ప్రగతికి ముందడుగు వేసింది. ఈ క్రమంలో ఖమ్మం జిల్లా స్వేరో నెట్వర్క్ అధ్యక్షులు శ్రీకాంత్ స్వేరో ఆదివారం హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన 10 కిలోమీటర్ల రన్ ఈవెంట్‌లో జీవనతన్య పాల్గొనడానికి అవసరమైన పూర్తి సహాయ సహకారాలు అందించారు. ఈ సహకారం వల్ల జీవనతన్యకు తన ప్రతిభను మరింత విస్తృతంగా ప్రదర్శించే అవకాశం లభించిందని ఆమె తండ్రి బాబురావు తెలిపారు. తమ కుమార్తె ప్రతిభను గుర్తించి ప్రోత్సహించిన ఖమ్మం జిల్లా స్వేరో నెట్వర్క్ అధ్యక్షులు శ్రీకాంత్ స్వేరో కి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రాంతీయ యువ క్రీడాకారులకు ఇలాంటి సహకారం భవిష్యత్‌లో మరిన్ని ప్రతిభలను వెలికి తీయడానికి దోహదపడుతుందని స్వేరో నాయకులు అభిప్రాయపడ్డారు.

## పరిపాలన చేతకాక, అక్రమ కేసులు కబర్దార్ రేవంత్ రెడ్డి ప్రజలు అన్ని గమనిస్తున్నారు తగిన గుణపాఠం చెప్తారు...

### మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మరియు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి



నారాయణఖేడ్ ఫిబ్రవరి 1 నేటి శుభోదయ ప్రతినిధి : బీఆర్ఎస్ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై కాంగ్రెస్ సర్కార్ రాజకీయ వేధింపులకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్త నిరసనలకు బీఆర్ఎస్ పిలుపు మేరకు నారాయణఖేడ్ పట్టణంలోని రాజీవ్ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించి నిరసన తెలిపిన నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి, మరియు బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి మాట్లాడుతూ... కేసీఆర్ ని ముట్టుకుంటే రాష్ట్రం అగ్నిగుండంలా మారుతుందని పాలన చేతగాక, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేక, ప్రజల దృష్టి మళ్లించడానికి కేసీఆర్ పై రాజకీయ వేధింపులకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం. కేసీఆర్ జోలికి వస్తే రేవంత్ రెడ్డిని,



ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బొందపెట్టడానికి తెలంగాణ సమాజం సిద్ధంగా ఉన్నదిఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మున్సిపాలిటీ నాయకులు, నాయకులు, బిఆర్ఎస్వి నాయకులు, యువత, సోషల్ మీడియా వారియర్స్, కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.

## నిరాశ, నిస్సారపు, కార్పొరేట్ బడ్జెట్ – సిపిఐ ఎంఎల్ మాస్ లైన్

ఖమ్మం, నేటి శుభోదయ ::: అంకెలు, మేడిపండు మాటలు, తేనె పూతతో ప్రజల్ని ఏమార్చి, కార్పొరేట్ వర్గాల ప్రయోజనాలకు అనుగుణంగా వున్నదే ఈరోజు లోకసభ లో కేంద్ర ఆర్థిక మంత్రి ప్రవేశ పెట్టిన బడ్జెట్ , రాష్ట్రాలకు మొండి చేయి అందించి, పాత నిదుల్నే కేటాయించి ఫెడరల్ విధానాన్ని అపహస్యం చేశారని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు తెలిపారు. కార్పొరేట్ వర్గాల భవిష్యత్ కర్తవ్యాలను నెరవేర్చే కృషి లో డేటా సెంటర్ ల ఏర్పాటుకు, బారీ ఇన్వెస్ట్మెంట్స్ కు చాలా ప్రోత్సహం ఇచ్చారు. చిన్న పరిశ్రమలకు కేవలం 10 వేల కోట్ల రూపాయలు కేటాయించి లక్షలాది చిన్న పరిశ్రమల ను హూషూరు మనిపించారు. వ్యసాయరంగానికి , విద్యా, వైద్య రంగాలకు అదనంగా కేటాయించింది లేదు. మౌలిక వనరులు అంటూ సంక్షేమ కార్యక్రమాలకు కోత మొదలైంది. అలానే ఉద్యోగాలు కల్పన కు కొత్త అవకాశాలు లేవు. బీజేపీ కేంద్రీకృత , ఏకపక్ష విధానాలలో భాగంగా రాష్ట్రాల పట్ల ముఖ్యంగా ప్రతిపక్ష రాష్ట్రాల పట్ల చాలా బాధ్యతా రహితంగా కేటాయింపులు చేశారు. తెలుగు రాష్ట్రాల కు మొండి చేయి చూపారు. తెలంగాణా కు టూరిజం లో గానీ , సాగునీటి, మౌలిక సదుపాయాలు కల్పించేందుకు గాని ఏ మాత్రం ప్రయత్నించలేదు. రాష్ట్రాల నుంచి పన్నులు వసూలు చేసుకుంటూ రాష్ట్రాలకు మాత్రం అరాకొరా నిధులే ఇవ్వడం అన్యాయం. పెట్రోల్ డీజిల్ ధర లు కూడా పెరగడం మరింతగా ఆయిల్ కంపెనీల దోపిడీకి ఉపయోగ పడుతుంది. సామాన్యుని కి మరింత బారం పెరుగుతుంది.

## కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడి నియామకం



ముత్తారం:నేటి శుభోదయ-01: మంథని నియోజకవర్గం,ముత్తారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా కోల విజయ్ ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,టి పి సి సి జనరల్ సెక్రెటరీ దుద్దిల్ల శీను బాబుల ఆదేశాలతో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,దొడ్డ బాలాజీ,కాంగ్రెస్ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో కోల విజయ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.తన ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కోల విజయ్ కృతజ్ఞతలు తెలియజేశారు.కాంగ్రెస్ పార్టీలో ఎంతోకాలంగా పనిచేస్తున్న తనను గుర్తించి గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఎంపిక చేసినందుకు మరింత బాధ్యతతో పనిచేస్తానని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెల్జాల్ గ్రామంలో మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



నేటిశుభోదయ: తలకొండపల్లి: తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామానికి చెందిన వద్దే బాలమ్మ(55), ప్రమాదవశాత్తు చేతుల్లో పడి శుక్రవారం మృతి చెందడం జరిగింది .ఆదివారం మృతురాలి కుటుంబ సభ్యులను, బిఆర్ఎస్ నాయకులు పరామర్శించి ఆ కుటుంబానికి ధైర్యాయంగా ఉండాలని తెలిపారు. మృతురాలి కుటుంబానికి మాజీ ఎంపీపీ. సిఎల్. శ్రీనివాస్ యాదవ్ 3,000 వేల రూపాయలు.. మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ నుంచి 3,000వేల రూపాయలు. స్థానిక సర్పంచ్ వానరాశి రాములమ్మ కొడుకు వానరసి వెంకటేష్ 50 కేజీల బియ్యా ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా కోఆప్షన్ మెంబర్ ముజిబుర్ రెహ్మాన్ మాజీ సర్పంచ్ బాలకృష్ణయ్య వార్డు మెంబర్ వట్టెల శేఖర్ యాదవ్,లకుమల్ల చెన్నకేశవులు. టి బి ఆర్ఎస్ నాయకులు వాన రాశి వెంకటేష్,నీరడి శేఖర్.. లకుమాల విజయ్ కుమార్. పెంటయ్య. వెంకటయ్య. నరేష్, కుమార్. మహేష్. తదితరులు ఉన్నారు.

## కెసిఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపులు చర్యలు మానుకోవాలి

### ఫోన్ ట్యాపింగ్ ప్రతిపక్షాలపై రేవంత్ కుట్ర..

### రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్



( నేటి శుభోదయ ప్రతినిధి తలకొండపల్లి ఫిబ్రవరి 01:): రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గ తలకొండపల్లి మండల కేంద్రంలో సర్పంచ్ కటికల శేఖర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దానం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర



మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ హాజరై. మాట్లాడుతూ..కెసిఆర్ కి సీట్ నోటీసులు ఇవ్వడం పట్ల మండిపడ్డారు.ఎన్నికలవేళ ప్రజల దృష్టిని మళ్లించే అందుకే కేసీఆర్ కు సీట్ నోటీసులు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ లు అమలు చేయలేక బిఆర్ఎస్ పై ఎదురుదాడి అంటూ రాజుల కాలంలో కూడా గూడచర్ల వ్యవస్థ ఉండేది ఇంటలిజెన్స్ సంస్థలు ఎప్పుడైనా అసాంఘిక శక్తుల ఫోన్లను టాపింగ్ చేయడం సర్వసాధారణం దానికి ప్రభుత్వంతో ఎటువంటి సంబంధం ఉండదు కానీ ఆనాటి ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకొని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తో పాటు ఆయన కుటుంబాన్ని టార్గెట్ చేసి అరెస్టు చేసేందుకు విచారణ పేరిట కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు కేసీఆర్ పై సిట్ విచారణను నిరసిస్తూ ఆదివారం మాణిక్యమ్మ గూడా గ్రామంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎన్నికలకు ముందు ఎన్నెన్నో హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని ఇప్పుడు ఇచ్చిన హామీలను నెరవేర్చవలసింది పోయి ప్రతిపక్షాలను టార్గెట్ చేసి డైవర్షన్ పాలిటిక్స్ నటుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి రాష్ట్రానికి ఏం చేయాలి ఎలాంటి పథకాలు తేవాలి ఎలా అభివృద్ధి చేయాలి అన్నది పక్కన పెట్టి ప్రతిపక్షాలను ఎలా టార్గెట్ చేయాలి అని ఆలోచిస్తూ కూర్చున్నారని ఎద్దేవా చేశారు ఉద్యమం ద్వారా తెలంగాణను తీసుకొచ్చి పదేళ్ల పాటు ఎన్నో సంక్షేమ కార్యక్రమాల ద్వారా తెలంగాణ అభివృద్ధికి పాటుపడిన కెసిఆర్ ను విచారించడం ఎన్నికల ముందు జరుగుతున్న కుట్రని అన్నారు ఎన్నికల ముందే ఇలా ఎందుకు చేయాల్సి వస్తుందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు ఈ కుట్ర ను ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని, తలకొండపల్లి మండల కేంద్రంలోని అన్ని గ్రామాలలో బిఆర్ఎస్ శ్రేణులు ప్రభుత్వ దిష్టిబొమ్మ దానం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు,మాజీ సర్పంచులు,వార్డు సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి

### అధిక ధరలను అరికట్టాలి

### నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలి



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 01:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడలో జరిగిన సమావేశంలో..కార్పొరేట్ల




ప్రయోజనాల కోసం కార్మికుల బ్రతుకులను ఆగం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు డిమాండ్ దేశంలోనే కార్పొరేట్ల ప్రయోజనాలను కాపాడడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చిందని దీని ద్వారా పోరాడి.సాధించుకున్న చట్టాలన్నీ నిర్వీర్యం అయిపోతాయని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజు అన్నారు ఆదివారం నాడు తుక్కుగూడ లక్ష్మీ గార్డెన్ లో జరిగిన కార్మిక సంఘాల జిల్లా స్థాయి సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.నాలుగు లేబర్ కోడులను రద్దు చేసే వరకు కార్మిక సంఘాలు పోరాటం నిర్వహించాలని ఆయన తెలిపారు వ్యవసాయ నల్ల చట్టాలను విద్యుత్ చట్టాలను నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కవిత. ఐ ఎన్ టి యు సి. జిల్లా నాయకుడు శివ ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకురాలు సుజాత లు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఉద్యోగ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని వారు కోరారు పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడం లేదని ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని పనిగంటలు అమలు చేయడం లేదని విమర్శించారు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు సదస్సులో తీర్మానం ప్రవేశ పెడుతూ మాట్లాడారు నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలి వ్యవసాయ నల్ల చట్టాలను ఉపసంహరించాలి విద్యుత్ సవరణ బిల్లును తక్షణమే ఆపాలి మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి అధిక ధరలను అరికట్టాలి నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలి పై డిమాండ్స్ ను తక్షణమే అమలు చేయాలని సదస్సు డిమాండ్ చేసింది ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు ఈ సదస్సు కు అధ్యక్ష వర్గంగా ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి దత్తు నాయక్. సిఐటియు జిల్లా అధ్యక్షుడు రుద్రకుమార్ ఐఎన్టియుసి జిల్లా నాయకుడు శివ అధ్యక్షతన ఈ సదస్సు జరిగింది ఈ సదస్సులో ఏఐటియుసి జిల్లా కార్యదర్శి చందు యాదవ్ వడ్ల సత్యనారాయణ ఎస్ మల్లేష్ రంగారెడ్డి కన్య గారి నరసింహారెడ్డి. కే రాజు సిఐటియు జిల్లా నాయకులు కిషన్. రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు. బీ దత్తు నాయక్

## మాజీ సీఎం కేసీఆర్‌ను చులకనగా చూపించేందుకు రేవంత్‌రెడ్డి కుట్రలు

### ఆనాడు సోనియాగాంధీ మెడలు వంచింది కేసీఆర్ అని గమనించాలే

### ఆంద్రోళ్లకు తొత్తుగా మారి ఉద్యమ పటిమ తెలియని మూర్ఖుడు రేవంత్‌రెడ్డి

### కాంగ్రెస్ సర్కార్‌ను ప్రజలు తిరస్కరించారని పోలీసులకు ముందే తెలిసింది

### ఎన్నికలు ఎప్పుడొస్తాయని యావత్ తెలంగాణ ప్రజలు రోజులు లెక్కపెడ్తారు



నిరసన కార్యక్రమంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని/రామగిరి, ఫిబ్రవరి-01 నేటి శుభోదయ: తెలంగాణ జాతిపిత, తెలంగాణ రాష్ట్ర సాధకులు మాజీ సీఎం కేసీఆర్‌ను ఈ సమాజం, ప్రజల ముందు చులకనగా చూపించేందుకు రేవంత్‌రెడ్డి కుట్రలు చేస్తున్నాడని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. రాజకీయ కక్ష సాధింపు కార్యక్రమంలో భాగంగా తెలంగాణ



తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కు అక్రమంగా సిట్ పోలీసులు నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్త నిరసనలో బాగంగా రామగిరి మండలం నాగేపల్లి ఎక్స్ రోడ్ నుండి సెంటినరీ కాలనీ తెలంగాణ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ అనంతరం తెలంగాణ చౌరస్తా లో ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఆనాడు సోనియాగాంధీ మెడలు వంచి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకుని పదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని అగ్రగామిలో నిలిపిన గొప్పనాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. ఆంధ్రావాళ్లకు తొత్తుగా మారి సంచులు మోసే రేవంత్‌రెడ్డి తెలంగాణ పోరాట పటిమ, ఉద్యమం గురించి తెలియని మూర్ఖుడు అని అన్నారు. ఓటుకు నోటు కేసులో రెడ్‌హ్యాండెడ్‌గా రేవంత్‌రెడ్డి దొరికిన విషయాన్ని యావత్ తెలంగాణ ప్రజలు గమనించారని ఆయన గుర్తు చేశారు. కుట్రలు కుతంత్రాలతో కేసీఆర్‌ను సమాజం ముందు చిన్నగా చూపించాలనే ప్రయత్నాన్ని ప్రజలు గమనిస్తూనే ఉన్నారని అన్నారు. ఏదో ఒక నింద మోపి దాని మీద బతుకాలనే నీచ ఆలోచనకు యావత్ తెలంగాణ సమాజం కాంగ్రెస్ ప్రభుత్వ నీతిని అర్థం చేసుకుంటున్నారని, నేటి యువ ఓటర్లకు కాంగ్రెస్ నీతిని రేవంత్‌రెడ్డి చూపిస్తున్నాడని అన్నారు. తెలంగాణ ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేయాలని పార్టీ ఆదేశిస్తే రామగిరిలో ముందుగానే గమనించి ఈ ప్రభుత్వం అనాథగా మారిందని, ప్రజల నుంచి తిరస్కరించబడిందని ముందే వాళ్లు దహనం చేయడం సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ పాలనపై విసుగు చెందిన యావత్ తెలంగాణ ప్రజలు ఎన్నికలు ఎప్పుడు వస్తాయని రోజులు లెక్కపెడుతున్నారని, అవకాశం వస్తే రేవంత్‌రెడ్డిని, ప్రభుత్వాన్ని సముద్రంలో కలుపాలని, కృష్ణాగోదావరిలో సాగనంపాలని ఎదురుచూస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉండే వంద మంది నాయకుల్లో పది మంది తొత్తులు తప్ప మిగితా 90మంది ఈ ప్రభుత్వాన్ని చీడనాడుతాండ్లని ఆయన గుర్తు చేశారు. పదేళ్లలో ఈ రాష్ట్రాన్ని సమాజాన్ని అగ్రస్థానంలో నిలిపిన కేసీఆర్‌ను చిల్లర నోటీసులు ఇచ్చి ఫోన్ ట్యాంపింగ్ పేరుతో బదనాం చేస్తున్నారని, ఫోన్ ట్యాంపింగ్ ఎవరు చేస్తారో దానికి సంబంధించిన విధివిధానాలు రాజ్యాంగంలో రాసి ఉన్నా కేసీఆర్‌పై కుట్రలు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వనీతిని ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయడంతో నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులు ముందు వరుసలో ఉండాలన్నారు. ప్రభుత్వ పనితీరుపై నిరసన తెలుపడం ప్రజాస్వామ్యం కల్పించిన హక్కు అని, ఈ విషయంలో పోలీసులు అత్యుత్సాహం చూపించవద్దని ఆయన హితవు పలికారు.

## సిట్ విచారణ పేరుతో కేసిఆర్ పై రాజకీయాలు సిగ్గుచేటు

### ముత్తారం చౌరస్తాలో మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన



ముత్తారం:నేటి శుభోదయ-01: తెలంగాణ ఉద్యమ సారథి,రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పై సిట్ విచారణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న రాజకీయ వేధింపులు సిగ్గుచేటని ముత్తారం మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు మండిపడ్డారు.మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పొత్తుపెద్ది కిషన్ రెడ్డి నాయకత్వంలో బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివచ్చి మండల కేంద్రంలోని చౌరస్తా వద్ద నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి,పదేళ్లపాటు అభివృద్ధి పథంలో నడిపించిన మహానాయకుడు కేసీఆర్‌పై పాలన చేతకాని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని విమర్శించారు.తన అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికే డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగా సిట్ విచారణను తెరపైకి తెచ్చిందని ఆరోపించారు.'ఫోన్ ట్యాపింగ్'అనే లొట్టపీసు కేసును అడ్డుపెట్టుకుని ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ కేసీఆర్ ప్రతిష్టను దిగజార్చే కుట్రలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.సిట్ విచారణ పేరుతో జరుగుతున్న ఈ రాజకీయ కక్షసాధింపు చర్యలను బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని స్పష్టం చేశారు.కేసీఆర్ జోలికి వస్తే ఊరుకునేది లేదని రాబోయే కాలంలో నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు తిరగబడి కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.కేసీఆర్,కేటీఆర్,హరీష్ రావులపై జరుగుతున్న రాజకీయ వేధింపులను బీఆర్ఎస్ సైన్యం ఎప్పటికప్పుడు తిప్పికొడుతుందని స్పష్టం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో ముత్తారం గ్రామ సర్పంచ్ సుధాటి రవీందర్ రావు,లక్కారం గ్రామ సర్పంచ్ అత్తే చంద్రమౌళి,మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు నూనె కుమార్,మాజీ సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి,మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,గ్రామ శాఖ అధ్యక్షులు,మాజీ సింగిల్ విండో డైరెక్టర్లు,వార్డ్ మెంబర్లు తదితర బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతన్నలకు శుభవార్త

## రేపటి నుంచే ఆన్‌లైన్‌లో యూరియా బుకింగ్




కేశంపేట/ నేటి శుభోదయ: రైతన్నలకు ఊరట కలిగించే శుభవార్తను కేశంపేట మండల వ్యవసాయ అధికారి శిరీష ప్రకటించారు. రేపటి నుంచి రంగారెడ్డి జిల్లాలో యూరియా ఎరువుల బుకింగ్‌ను పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ విధానం ఇప్పటికే రాష్ట్రంలోని 16 జిల్లాల్లో విజయవంతంగా అమలవుతుండగా, ఇప్పుడు రంగారెడ్డి జిల్లాలోనూ ప్రారంభం కానుంది. ఈ కొత్త విధానం ద్వారా రైతులు ఇకపై ఎరువుల దుకాణాల వద్ద క్యూల్లో నిలబడాల్సిన అవసరం లేకుండా, తమ ఇంటి నుంచే స్మార్ట్‌ఫోన్ ద్వారా గూగుల్ ప్లే స్టోర్‌లో అందుబాటులో ఉన్న ఫర్టిలైజర్ బుకింగ్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసి యూరియాను బుక్ చేసుకోవచ్చని ఆమె వివరించారు. యాప్ ద్వారా అధీకృత రిటైలర్లు, పిఏసిఎస్ ల వద్ద అందుబాటులో ఉన్న యూరియా స్టాక్‌ను రియల్‌టైమ్‌లో పరిశీలించవచ్చు. పట్టా భూయజమానులు, రోఎఫ్ఆర్ పట్టాదారులు, నాన్-పట్టా/ఎడిఎస్ రైతులు, కౌలుదారులు యూరియా బుకింగ్‌కు అర్హులని తెలిపారు. పిపిబితో లింక్ అయిన మొబైల్ నంబర్‌కు ఓటీపీ ద్వారా గుర్తింపు నిర్ధారణ జరుగుతుందని పేర్కొన్నారు. బుకింగ్ పూర్తైన తరువాత ప్రత్యేక బుకింగ్ ఐడీ జనరేట్ అవుతుందని, సాగు విస్తీర్ణం ఆధారంగానే యూరియా పరిమాణం నిర్ణయించబడుతుందని తెలిపారు. బుక్ చేసిన యూరియా 24 గంటలలోపు కొనుగోలు చేయాల్సి ఉంటుందని, ఆలస్యం అయితే స్టాక్ ఆటోమేటిక్‌గా విడుదల అవుతుందని చెప్పారు. రైతులకు సహాయ సూచనల కోసం గ్రామస్థాయిలో వ్యవసాయ అధికారులు, పంచాయతీ సెక్రటరీలు, జిపివోలను వాలంటీర్లుగా నియమించినట్లు తెలిపారు. రైతులు ఈ ఆన్‌లైన్ విధానాన్ని సద్వినియోగం చేసుకుని సమయాన్ని ఆదా చేసుకోవాలని ఆమె కోరారు.

# ఫోటో షూట్ లో అరుణ్ కి అవార్డు




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా వాసి ఐ మార్క్ జగన్ ఆధ్వర్యంలో మోతుగూడెంలో మూడు రోజులు పాటు జరిగిన జాతీయస్థాయి ఫోటోగ్రఫీ వర్క్ షాప్ లో నిర్వహించిన స్పాట్ కాంపిటీషన్ నందు ఖమ్మం నగరానికి చెందిన అరుణ్ స్టూడియో అరుణ్ కి మోడరన్ ఫోటోగ్రఫీ కన్సలేషన్ బహుమతి పొందారు. విశాఖపట్నం చెందిన ప్రముఖ ఫ్యాషన్ ఫోటోగ్రాఫర్ బి కే అగ్రవాల్, ఖమ్మం పట్టణ సీనియర్ ఫోటోగ్రాఫర్ సిఎన్ సి శ్రీనివాసరావు, వర్క్ షాప్ నిర్వాహకులు జగన్ ఆధ్వర్యంలో ఐదు రాష్ట్రాలకు చెందిన సుమారు 50 మంది ఫోటోగ్రాఫర్లు పాల్గొని మెళుకువలు నేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవహరించిన రవికుమార్ (తెనాలి), ప్రసాద్ (విజయవాడ) లకు 15 మందికి మూడు విభాగాల్లో అవార్డులు, భద్రాచలం చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్ ఎస్కే షరీఫ్ మెమోరియల్ అవార్డును జడ్జిమెంట్ చేశారు. ఈ అవార్డు కార్యక్రమానికి ఖమ్మం జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అయిన వెంకట్ కోశాధికారి తిరుపతిరావు లు పాల్గొని అవార్డు గెలిచిన అభ్యర్థులకు సర్టిఫికేట్ అందజేశారు.

## దెబ్బడగుడలో బీజేఆర్ ప్రీమియర్ లీగ్‌కు బీజేపీ కన్వీనర్ ఎల్మటి దేవేందర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 01:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం దెబ్బడగుడ గ్రామంలో బీజేఆర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను బీజేపీ మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ ఎల్మటి దేవేందర్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడలతో శారీరక దృఢత్వం పెంపొందించుకోవడంతో పాటు క్రమశిక్షణ, స్నేహభావం పెరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేఆర్ యువజన సంఘం సభ్యులు శ్రీనివాస్, మల్లెపల్లి కృష్ణ, రమేష్, ప్రశాంత్, ప్రవీణ్, అంజయ్య, శ్రీను, రాజు, రవి, మల్లెపల్లి మహేష్, వంక రాజేందర్, సురేష్, శ్రీకాంత్, పీజే, శరత్, భరత్ తదితరులు పాల్గొని టోర్నమెంట్ విజయవంతానికి సహకరించారు.

# ఘనంగా శ్రీరేణుక ఎల్లమ్మ ప్రత్యేక పూజలు

### ఆలయ కమిటీ చైర్మన్ ఆడాల జంగయ్య

### గ్రామ సర్పంచి చిక్కుడు వెన్నెల శేఖర్. - ఉప సర్పంచ్ కాలే రమేష్.





ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి ఫిబ్రవరి 1: యాచారం మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో వెలిసిన రేణుక ఎల్లమ్మ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ఘనంగా పూజలు నిర్వహించారు. అమ్మగారికి ప్రత్యేక పూజలు అందించి భక్తులు పెద్ద ఎత్తున మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు అమ్మగారు ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆలయ కమిటీ చైర్మన్ ఆడాలా జంగయ్య కోరుకున్నారు. రేణుక ఎల్లమ్మ ఆశీస్సులు కొత్తపల్లి తక్కల్లపల్లి తంబలను కూడా కేశంపల్లి ప్రజల అందరి మీద ఆశీస్సులు ఉండాలని ఆయన మాట్లాడుతూ కోరుకున్నారు. అమ్మగారి యొక్క బలంతో మరింత రేణుక ఎల్లమ్మ జాతర రేణుక ఎల్లమ్మ మొక్కులు పెద్ద ఎత్తున జరగాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఆడాళ్ళ వెంకటయ్య ,ఏ యాదయ్య ,ఎన్ లక్ష్మయ్య ,ఏ చిన్న వెంకటయ్య ,ఏ చిన్న యాదయ్య ,ఏ చంద్రయ్య,ఏ రాములు,ఏ బుచ్చయ్య అర్చకులు ప్రకాష్ శర్మ గ్రామ భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## జోరుగా కొనసాగుతున్న ఎన్నికల ప్రచారం

## మున్సిపాలిటీ పరిధిలో(7) వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పాత దొడ్డి అనిత విష్ణువర్ధన్ రెడ్డి



సదాశివపేట ఫిబ్రవరి 1 నేటి శుభోదయ ప్రతినిధి : సదాశివపేట మున్సిపాలిటీ పరిధిలో(7) వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిఅవార్డు ప్రజలను ఇంటింటికి వెళ్లి వారిని కలిసి ప్రభుత్వం చేస్తున్నటువంటి పనులను వివరిస్తూ ఏడవ వార్డు కుఎన్నో నిధులు కావాలన్నా తీసుకోరావడానికి పనులు చేయడానికి సిద్ధంగా ఉన్నారు. నిర్మలా జగ్గారెడ్డి చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్లడం జరిగింది. పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపిస్తే మున్సిపాలిటీ లో ఉన్న (7) వార్డులు డెవలప్మెంట్ అవుతుందని ప్రతి గడపగడపకు తిరుగుతూ ఓటర్లకు వివరిస్తూ ముమ్మరంగా ప్రచారం ముందుకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో:- కాంగ్రెస్ పార్టీ నాయకులు పాత దొడ్డి విష్ణువర్ధన్ రెడ్డి. అయూబ్ పాషా. మున్నూరి మచందర్. చంద్రశేఖర్. ఎండి నయీమ్. మేతరి చిన్న కుమార్ యాదవ్. అంజిరెడ్డి వినోద్ కుమార్ బోయిని ఆంజనేయులు ఎండి అబ్బాస్ మరియు కాలనీ చెందిన ముఖ్యులు పాల్గొన్నారు.

# చలో ఢిల్లీ మార్చ్ టు పార్లమెంట్ పోస్టర్ ఆవిష్కరణ

### పోరాటాన్ని జయప్రదం చేయండి ఉపాధ్యాయ సంఘాల జెఏసి పిలుపు




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయించాలని, నూతన ఫెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత ఫెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, నూతన జాతీయ విద్యా విధానం 2020 ని రద్దుచేసి శాస్త్రీయ విద్యా విధానాన్ని అమలు చేయాలని, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు శాసనమండలి ఎన్నికలలో ఓటు హక్కు కల్పించాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగ ఉపాధ్యాయులకు పనికి తగ్గ మినిమమ్ టైమ్ స్కేల్ అందించాలని, పాఠశాలల విలీనం - మూసివేతలను ఉపసంహరించుకోవాలని, రెగ్యులర్ నియామకాలు చేపట్టాలని, ఉపాధ్యాయులకు బోధనేతర పనులు అప్పగించరాదని , బోధనకే పరిమితం చేయాలని, ఇన్కమ్ టాక్స్ స్లాబ్ రేట్లను సవరించాలనే తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ,, జాతీయస్థాయిలో అన్ని సంఘాలు కలిసి ఆల్ ఇండియా జాక్టో గా ఏర్పడి ఫిబ్రవరి-5వ తేదీన పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఛలో ఢిల్లీ మార్చ్ టు పార్లమెంట్ పోరాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అత్యధిక సంఖ్యలో హాజరై పోరాటాన్ని జయప్రదం చేయాలని ఉపాధ్యాయ సంఘాల జిల్లా జెఏసి నాయకులు పిలుపునిచ్చారు. మార్చి టు పార్లమెంట్ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం స్థానిక తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఫెడరేషన్ జిల్లా కార్యాలయము నందు పోస్టర్ (గోడపత్రిక) ఆవిష్కరణ జరిగింది. మార్చి టు పార్లమెంట్ కార్యక్రమం ద్వారానైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి వెంటనే సమస్యలు పరిష్కరించాలని ఈ సందర్భంగా బాధ్యులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చావా దుర్గాభవాని, టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి విజయ్ టియస్ యుటియఫ్ జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు షేక్ రంజాన్, పారుపల్లి నాగేశ్వరరావు, పిఆర్టియు చంద్రశేఖర్ సతీష్ , టిపిటిఎఫ్ ఏవి. నాగేశ్వరరావు ,నాగిరెడ్డి ఎస్టియు దొడ్డా వెంకటేశ్వర్లు, టిటిఎఫ్ బన్సీలాల్, సీతారామ్ తదితరులు పాల్గొన్నారు.

# పాలించడం చేత కాక సిట్ పేరుతో డ్రామాలు నడిపిస్తున్న కాంగ్రెస్ సర్కార్.!

### చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తున్న వాళ్లకి రిటర్న్ గిఫ్ట్ ఇచ్చే రోజు తొందర్లోనే వస్తది:ఎస్ వెంకటేష్.




రాజేంద్ర నగర్,ఫిబ్రవరి01(నేటి శుభోదయ): తెలంగాణ ఉద్యమ రథసారథి,రాష్ట్ర అభివృద్ధి ప్రదాత కేసీఆర్ మానసికంగా ఇబ్బందులకు గురి చేయాలనే కుట్రతో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం,పోలీసులు అక్రమ కేసులు బనాయించి,తప్పుడు నోటీసులు జారీ చేస్తూ క్షుద్ర



రాజకీయాలకు పాల్పడుతున్నందుకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆదేశాలతో మైలార్దేవపల్లి డివిజన్లో డివిజన్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ ఆధ్వర్యంలో నల్లజెండాల ర్యాలీ,ధర్నా నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. మైలార్ దేవ్ పల్లిలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసిన బీఆర్ఎస్ కార్యకర్తలు.. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, ఉద్యమకారులు,కేసీఆర్ అభిమానులు ముక్తకంఠంతో రేవంత్ ప్రభుత్వం చేపడుతున్న రాక్షస చర్యలను ఖండిస్తూ,వినశకాలే విపరీత బుద్ధితో వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డి వైఖరి నశించాలంటూ నినాదాలు చేశారు. తధానంతరం వెంకటేష్ కెసిఆర్ కు సంఘీభావంగా తెలంగాణ భవన్ చేరుకొని మద్దతుగా నిలవటం జరిగినది. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ.. కేసీఆర్ ఇచ్చిన సిట్ నోటీసులకు వ్యతిరేకంగా,ప్రజల హక్కుల పరిరక్షణ కోసం వెంకటేష్ గట్టినిరసనవ్యక్తంచేశారు. అన్యాయమైన నిర్ణయాలకు భయపడకుండా, ప్రజల తరఫున నిలబడి పోరాడటమే మా లక్ష్యం అని అన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ,నిజం కోసం ప్రశ్నించడమే మా బాధ్యత అని తెలిపారు. ఈ పోరాటం వ్యక్తిగతం కాదు,ఇది ప్రజల గళం,ప్రజల ఉద్యమం. అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుభాష్ రెడ్డి,ముకేత్ చందా,లక్ష్మి అక్క,రాజేష్ యాదవ్,గుమ్మడి కుమార్,సరికొండ దుర్గేష్,మైసే రెడ్డి,రాజు,కొంపల్లి జగదీష్,వెంకట్ రమణ,ఉప్పల్ శ్రీను,బాలరాజ్ యాదవ్,ఆప్కో రాజు,సలీమ్,సురేష్,లక్ష్మణ్,చికెన్ రాజు,జగన్,కాంతు కురుమ,మహేష్ కురుమ,మల్లేష్ నేత,శ్రీకాంత్,మధు చారి,మహేష్, శేఖర్,భాస్కర్,పూజారి ప్రవీణ్,రమేష్,సరిత మహేష్,రిషి,అశోక్, అనిల్, నరేష్ యాదవ్,కృష్ణ ముదిరాజ్,సాయి,సునీల్,చంద్ర శేఖర్, గోవింద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యుల నడ్డి విరిచే బడ్జెట్

### నిరాశ నిస్పృహలకు గురి చేసిన బడ్జెట్ - నూతి సత్యనారాయణ గౌడ్



ఖమ్మం, నేటి శుభోదయ ::: కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో సామాన్యులను పూర్తిగా విస్మరించారని సంపన్న వర్గాలకు ఊతమిచ్చేవిధంగా కేటాయింపులు ఉన్నాయని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ తెలిపారు. ఈ దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలకు ఈ బడ్జెట్లో ఎక్కడ పరిష్కారం చూపే ప్రయత్నం చేయలేదని ఆయన తెలిపారు. ఈ బడ్జెట్ పట్ల తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తుందని మోడీ ప్రభుత్వం కార్పోరేట్, సంపన్న వర్గాలకు అనుకూలమని ఈ బడ్జెట్తో మరోసారి తేటతెల్లమైందన్నారు. భారతదేశంలో అత్యంత ప్రమాదకర స్థాయికి నిరుద్యోగ సమస్య చేరుకుందని దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న యువత నిరుద్యోగంతో ఇబ్బందులు పడుతుందని ఉద్యోగ, ఉపాధి కల్పన రంగాలను ఎక్కడ ఈ బడ్జెట్లో ప్రస్థావించలేదని నూతి సత్యనారాయణ గౌడ్ తెలిపారు. వాస్తవానికి దూరంగా బడ్జెట్లో అంకెల గారడీ చేశారు తప్ప మరోకటి లేదన్నారు. -మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి ప్రజల గురించి ఈ బడ్జెట్లో ఎక్కడ ప్రస్థావన లేదన్నారు. ముఖ్యంగా గ్రామీణ పేదలకు సంబంధించి జాతీయ ఉపాధి హామీ పథకం పేరును విబి జి రామ్ జీ గా మార్చి పూర్తిగా తొలగించే ప్రయత్నాన్ని చేస్తుందని నూతి తెలిపారు. కేటాయింపులు చేసినప్పటికీ రాష్ట్రాలు 40 శాతం భరించాలని చెప్పటం ద్వారా ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నీరుగారుస్తుందన్నారు. విద్య, వైద్య రంగాలను పూర్తిగా విస్మరించిందని విద్య, వైద్యం లేని భారతదేశం ఎలా పురోగమిస్తుందని ఆయన ప్రశ్నించారు. ఈ దేశంలో ఇప్పటికీ మెజార్టీ ప్రజలు ఆధారపడిన వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరించారని కేటాయింపులు సరైన రీతిలో లేవని ఆయన తెలిపారు. బడ్జెట్ లెక్కల ప్రకారం రసాయనిక ఎరువుల ధరలు పెరగడంతో పాటు దిగుమతుల కారణంగా వ్యవసాయ ఉత్పత్తుల ధరలు గణనీయంగా పడిపోయే - అవకాశం ఉందని నూతి సత్యనారాయణ తెలిపారు. బడ్జెట్లో అంకెల గారడీ చేసి రూ.53 లక్షల కోట్లు చూపారు తప్ప ఆదాయ మార్గాలను చూపడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. కేవలం అప్పుల వసూళ్లు, ద్రవ్య లోటు బడ్జెట్పై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. 27శాతం అప్పులు వడ్డీలకే సరిపోతుందని దీనితో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఎలా చేపడతారని నూతి సత్యనారాయణ గౌడ్ అన్నారు,అంకెల్లో చూపడానికి తప్ప ఇది ఆచరణ సాధ్యమయ్యే బడ్జెట్ కాదన్నారు. ఈ దేశంలో కార్మిక వర్గాన్ని ఈ బడ్జెట్ పూర్తిగా విస్మరించిందని సంఘటిత,అసంఘటిత రంగ కార్మికుల ప్రస్థావనే లేదని ఇప్పటికే లేబర్ కోడ్ తో స్వేచ్ఛను హరించిన ప్రభుత్వం ఇప్పుడు సంక్షేమాన్ని కార్మికులకు దూరం చేసిందని నూతి సత్యనారాయణ గౌడ్ తెలిపారు. వ్యవసాయ రంగం సంక్షోభంలోకి కూరుకుపోతే దేశ ఆర్థిక పరిస్థితి మరింత ఇబ్బందికర -పరిస్థితులు ఎదుర్కొంటుందన్నారు. తెలంగాణ పట్ల కేంద్ర మంత్రి మరోసారి వివక్షను ప్రదర్శించారని ఆంధ్రప్రదేశ్ తో పోల్చినప్పుడు కనీస కేటాయింపులు కూడా జరపలేదని ఆయన తెలిపారు. కార్పోరేట్, సంపన్న వర్గాలకు అనుకూల బడ్జెట్ తప్ప ఈ బడ్జెట్తో సామాన్యులకు ఒరిగేది ఏమి లేదని ఆయన తెలిపారు.

## కోరుకొండ 'మరగంటి' వారి రామాలయం వద్ద ఘనంగా శ్రీ రామ రక్షాస్తోత్ర పారాయణం..

### ముఖ్య అతిధిగా పాల్గొన్న కంబాల శ్రీనివాసరావు..

### బ్రాహ్మణులకు లక్ష రూపాయలు విరాళం..



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె); తూర్పుగోదావరి జిల్లా మండల కేంద్రమైన కోరుకొండలోని మరగంటి రామాలయం వద్ద స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ విశ్వావసు నామ సం మాఘమాసశుక్లపక్ష చతుర్ధశ సందర్భంగా సహస్రనామ తులసి అర్చన, శ్రీ రామ రక్షాస్తోత్ర పారాయణం, అన్నవరం నుంచి వచ్చిన రామ రక్షాస్తోత్ర పారాయణం బృందంచే శనివారం రాత్రి ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. తొలిత ఆయనకు బ్రాహ్మణులు పూర్ణ కలశంతో స్వాగతం పలికారు. ఆలయంలో స్వామివారి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా 30 మంది బ్రాహ్మణులు వేదమంత్రాలతో కంబాల శ్రీనివాసరావునీ ఆశీర్వదించి, సత్కరించారు. బ్రాహ్మణులకు కంబాల శ్రీనివాసరావు లక్ష రూపాయలు విరాళం అందించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్నవరంకి చెందిన రామ రక్షాస్తోత్ర పారాయణం బృందం సభ్యులు ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి ఆలయం వద్ద రక్షాస్తోత్ర పారాయణం జరుపుతున్నారని, పారాయణం జరిగిన ప్రదేశం ఎంతో వైభవంగా వెలుగుతుందని అన్నారు. శ్రీ రామ రక్షాస్తోత్ర పాటిచ్చిన ప్రతిచోట శుభం కలుగుతుందని, రక్షాస్తోత్ర ఎంతో శక్తివంతమైన స్తోత్రం అన్నారు. శ్రీరామచంద్ర స్వామి ఆశీస్సులతో దైవ కార్యక్రమాలు, సేవా, కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తున్నానని తెలిపారు...





# అంబటి నోరు అదుపులో పెట్టుకో..

### చింతూరు టిడిపి మండలకమిటీ




**చింతూరు డివిజన్ (నేటి శుభోదయ): అంబటి నోరు అదుపులో పెట్టుకోకపోతే టిడిపి తడాఖాకు తట్టుకోలేవు చింతూరు టిడిపి మండల కమిటీ ఆదివారం ఒక ప్రకటనలో ఖండించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసి నోటికి ఎంత వస్తే అంత మాట్లాడుతూ సభ్య సమాజం సిగ్గుపడేలా సిగ్గుమాలిన పని చేసిన అంబటికి తగిన గుణపాఠం చెబుతామని గర్వంతో మదమెక్కి ఏమి మాట్లాడాలో కూడా ఆలోచించకుండా అన్ పార్లమెంటరీ పదాలను వాడటం పట్ల అంబటి పై విచారణ జరిపించి కఠినమైన శిక్ష విధించాలని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రజల పట్ల గౌరవం నాయకుల పట్ల విధేయత కూడా లేకుండా ఒక అజ్ఞానుల ప్రవర్తించడం ఆయన దిగుజారుడుకు నిదర్శనం అన్నారు. ఇటువంటి వ్యాఖ్యలు పునరావృతం కాకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటూ శిక్షించాలని మండల కమిటీ డిమాండ్ చేసింది. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు మొహమ్మద్ జమాల్ ఖాన్, సీనియర్ మాజీ అధ్యక్షులు ఎండి జహంగీర్, ఎస్టీ సెల్ నాయకులు తుర్రం ముత్తయ్య పాల్గొన్నారు.**

## ముత్తారం టౌన్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి లో వివాదం

### మంత్రి శ్రీధర్ బాబు తో ఫోన్లో చర్చలు

ముత్తారం:నేటి శుభోదయ- 01: ముత్తారం టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి వ్యవహారం తీవ్ర వివాదాస్పదంగా మారింది.గ్రామ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు బహిర్గతమవుతూ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.అధ్యక్ష పదవి కేటాయింపుపై పార్టీ కార్యకర్తల నుంచి పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి.గ్రామంలో సుమారు వందమంది కార్యకర్తలు ఒక వర్గంగా ఉండగా,మరోవైపు కేవలం ఆరుగురు మాత్రమే ఉన్నారని కార్యకర్తలు చెబుతున్నారు.అయితే మెజారిటీ కార్యకర్తలు ఉన్న వర్గాన్ని పక్కనబెట్టి, కొద్దిమంది మాత్రమే ఉన్న వర్గానికే టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి అప్పగించారంటూ వారు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో మండల స్థాయి నాయకుల సూచనల మేరకు మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు స్వయంగా ఫోన్ చేసి మాట్లాడినట్లు కార్యకర్తలు వెల్లడించారు.ఫోన్ సంభాషణలో "నేను చెప్పింది వినండి"అంటూ మంత్రి వ్యాఖ్యానించినట్లు వారు ఆరోపిస్తున్నారు.మంత్రి నేరుగా జోక్యం చేసుకుని ఫోన్ చేయడం వల్ల ముత్తారం టౌన్ కాంగ్రెస్‌లో ఉద్రిక్త వాతావరణం నెలకొందని సమాచారం.పార్టీ లోపలి సమస్యలను అధిష్ఠానం తక్షణమే పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఇది మరింత పెద్ద సమస్యగా మారే అవకాశముందని స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలు హెచ్చరిస్తున్నారు.

## 'ధరణి హాస్పిటల్' వారి ఆధ్వర్యంలో జరిగిన

### మెడికల్ క్యాంప్ కార్యక్రమంలో పాల్గొన్న రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ..



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి ( ఏ.కె); తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం కోరుకొండ హై స్కూల్ నందు రాజమండ్రి ధరణి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన



మెడికల్ క్యాంప్ కార్యక్రమంలో రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ మెడికల్ క్యాంప్ నందు ప్రజలకు అందుతున్న వైద్య సేవల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు.. మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసిన ధరణి హాస్పిటల్ వారికి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## సత్యవతి కి నివాళులు అర్పించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు దొడ్డ అశోక్ అత్త సత్యవతి ఇటీవల పరమపదించిన విషయం పట్ల తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, హ్యాండ్లూమ్స్ మరియు టెక్స్టైల్స్ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ



సందర్భంగా ఆదివారం దొడ్డ అశోక్ నివాసానికి స్వయంగా వెళ్లిన మంత్రి తుమ్మల సత్యవతి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం దొడ్డ అశోక్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ దుఃఖ సమయంలో తాము, పార్టీ తరపున పూర్తి మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ "సత్యవతి ఒక ఆదర్శవంతమైన కుటుంబ పెద్దగా, విలువలతో కూడిన జీవితం గడిపారు. ఆమె అకాల మరణం కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజానికి కూడా తీరని లోటు. ఈ విషాద సమయంలో దొడ్డ అశోక్ కుటుంబానికి దేవుడు మనోధైర్యం ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను" అని పేర్కొన్నారు. అలాగే ఈ దుఃఖ ఘడియల్లో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, ఎలాంటి అవసరం ఉన్నా తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. కుటుంబ సభ్యులతో కొంతసేపు గడిపి, వారి బాధను పంచుకొని ఓదార్పు మాటలు చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, పలువురు ప్రముఖులు పాల్గొని సత్యవతి కి నివాళులు అర్పించారు. చివరిగా మంత్రి తుమ్మల సత్యవతి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, దొడ్డ అశోక్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని మరోసారి తెలియజేశారు.

## బీజేపీ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లో చేరిక



సంగారెడ్డి ఫిబ్రవరి 1 నేటి శుభోదయ ప్రతినిధి : సంగారెడ్డి పట్టణం వార్డ్ నెంబర్ 1 సంగారెడ్డి నుండి తెగును. బిక్షపతి బీజేపీ పార్టీని వీడి తూర్పు నిర్మల జగ్గారెడ్డి మరియు జగ్గారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు నిర్మల జగ్గారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పథకాలు నచ్చి, సంగారెడ్డి అభివృద్ధికై తూర్పు జగ్గారెడ్డి మరియు నిర్మల జగ్గారెడ్డి చేస్తున్న అభివృద్ధి కి నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరారు రాబోవు రోజులలో కాంగ్రెస్ పార్టీ కి తప్ప మరే పార్టీకి భవిష్యత్తు లేదని తెలిసి కాంగ్రెస్ పార్టీలో చేరానని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పెద్దలు తోపాజి అనంతకిషన్ బొంగుల రవి కిరణ్ నాయకులు కసిని విక్రాంత్, కౌన్సిలర్ అభ్యర్థి కే. కృష్ణ, అమీర్, తోఫిక్, యాదుల్, విజయ్ మరియు, కార్యకర్తలు పాల్గొన్నారు....

## ఇంటింటి ప్రచారం నిర్వహించిన టీఆర్పి కౌన్సిలర్ అభ్యర్థి

### 1వ వార్డులో సంగపురం శిరీష రవికి పెరుగుతున్న ప్రజా మద్దతు

గజ్వేల్ నియోజకవర్గం 01 ఫిబ్రవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో తెలంగాణ రాజ్యాధికార పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి సంగపురం శిరీష రవి, టీఆర్పి జిల్లా ఉపాధ్యక్షులు నర్సింగ్ తో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాజ్యాధికార పార్టీ నుండి ఒకటో వార్డులో కౌన్సిలర్ గా పోటీ చేస్తున్నామని, తెలంగాణ ఉద్యమంలో పాల్గొని అనేక పోరాటాలు చేశామని, ఒకటో వార్డులో కూడా ఎన్నో సేవా కార్యక్రమాలు చేసినా అనుభవం తనకు ఉందని, వార్డుపై, వార్డు సమస్యలపై పూర్తి అవగాహన ఉందని, వార్డ్ కౌన్సిలర్ గా మమ్మల్ని గెలిపిస్తే వార్డులో మిగిలిపోయిన సీసీ రోడ్లు, పెన్షన్స్ లాంటివి ప్రభుత్వంతో కొట్లాడి అర్హులైన వారికి ఇప్పిస్తామని తెలిపారు. ఒకటో వార్డు ప్రజలు ముఖ్యంగా మహిళలు, యువత ఆలోచించి కత్తెర గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైస ప్రభుదాస్, బుడిగే ప్రవీణ్, సంగపురం శేఖర్, దయ్యాల రవి, మైస ప్రవీణ్, దయ్యాల వినయ్, తుదుం శ్రీకాంత్ పోతగల్ల శివకుమార్, ఎర్రవల్లి రాజు, మైస స్వామి, బయ్యాన్నగారి స్వామి, దాచారం బాబు, కొమ్ము రమేష్, బాధట్ల రాజు, దాచారం మల్లేష్, కప్పు స్వామి, ఏనుగుల వినయ్, మైస స్వామి తదితరులు పాల్గొన్నారు.

## బిసివై గుడివాడ యూత్ కన్వీనర్‌గా బోయిన బిక్షం



గుడివాడ, ఫిబ్రవరి 1( అజయ్ నారగాని -నేటి శుభోదయ) భారత చైతన్య యువజన పార్టీ (బిసివై) కృష్ణా జిల్లా, గుడివాడ నియోజకవర్గ యూత్ కన్వీనర్‌గా బోయిన బిక్షంను నియమించారు. పార్టీ పట్ల ఆయనకున్న అంకితభావాన్ని గుర్తించి అధినేత బోడె రామచంద్రయాదవ్ ఈ పదవిని కేటాయించారు. ఈ నియామకం పట్ల బిక్షం సంతోషం వ్యక్తం చేశారు. గుడివాడలో పార్టీని యువతకు చేరువ చేసి, వారి సమస్యలపై పోరాడతానని ఆయన పేర్కొన్నారు.

## సుప్రీంతీర్పు గైడ్‌లైన్స్ ప్రకారంగానే జర్నలిస్టులకు స్థలాలు

### ప్రభుత్వానికి విచక్షణాధికారం ఎలైట్ పీపుల్స్‌తో జర్నలిస్టులను పొల్చవద్దు జర్నలిస్టులకు లీగల్ ఒపీనియన్ అనుకూలమని అభిప్రాయపడిన హైకోర్టు మాజీ న్యాయమూర్తులు , న్యాయవాదులు




హైదరాబాద్, నేటి శుభోదయ ::: జవరహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ(జేఎన్ జే) జర్నలిస్టులకు సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్ ప్రకారంగా ఇళ్ల స్థలాలు ఇచ్చే వెసులుబాటు ఉందని న్యాయకోవిదులు అభిప్రాయపడ్డారు. సుప్రీం తీర్పులోనే సంక్షేమ రంగాలకు పెద్దపీట వేయడానికి ప్రభుత్వానికి అధికారాలు ఉన్నాయని పేర్కొందన్నారు. ఆదివారం జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన "ఇళ్ల స్థలాలు- మార్గదర్శనం" అంశంపై న్యాయనిపుణులతో సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో రాష్ట్ర హైకోర్టు మాజీ న్యాయమూర్తులు జస్టిస్ బీఎస్ నారాయణ, జస్టిస్ చంద్రకుమార్, సీనియర్ న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి జర్నలిస్టులకు స్థలాలు ఇచ్చే వెసులుబాటు ఇచ్చిందని, గత 18 ఏళ్లుగా డబ్బులు కట్టి ఇళ్ల స్థలాల కోసం పోరాడుతున్న జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేసే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు.

#### సుప్రీం సూచనల మేరకు స్థలాలు ఇవ్వచ్చు: జస్టిస్ పీఎస్ నారాయణ

జర్నలిస్టులకు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులో దారులు మూయలేదని, అదే తీర్పులో ఇచ్చిన నిబంధనల మేరకు ఇచ్చే అవాకశం ఉందన్నారు. సుప్రీం తీర్పులో ప్యారా నెంబర్ 95లో పొందుపర్చిన అంశాన్ని పరిగణలోకి తీసుకోవాలన్నారు. అలాగే బేసిక్ రేట్ కంటే అదనంగా మార్కెట్ రేటును కోడ్ చేసిన నేపథ్యంలో ఆ సూచనలు పరిగణలోకి తీసుకోవాల్సి ఇవ్వడానికి వెసులుబాటు ఉందన్నారు. తలదాచుకోవాడనికి గృహ నివాసం ఏర్పాటు చేసే అంశం ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రాథమిక అంశంగా చేర్చిన విషయాన్ని దృస్టిలో పెట్టుకోవాలన్నారు. ఎలైట్ పీపుల్స్ (ఐఏఎస్, ఐపీఎస్, ఎమ్మెల్యేలు, ఎంపీలు) మాదిరిగా జర్నలిస్టులను చూడకుండా వారి ఆర్థిక స్థితిగతులను పరిగణలోకి తీసుకోవాలన్నారు. ఐఏఎస్, ఐపీఎస్ ఎమ్మెల్యేలకు ఎంత వేతనాలున్నాయి..? వారిజీవన ప్రమాణాలు ఎలాఉన్నాయి..? రిటైర్‌మెంట్ తర్వాత వచ్చే ఫెన్సన్ ఎంత ఉంది..? అనేది జర్నలిస్టుల జీవన ప్రమాణాలపై బేరీజు వేయాలన్నారు. జర్నలిస్టుల దయనీయ పరిస్థితిని ప్రభుత్వాలు అర్థం చేసకుని వారికి సంక్షేమాన్ని అందివ్వడంలో న్యాయవ్యవస్థ తప్పుపట్టే అవకాశం లేదన్నారు. సప్రీం మార్గదర్శకాలకు లోబడి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే అవకాశాలు ఉన్నాయని సీనియర్ న్యాయకోవిదులు తమతమ లీగల్ ఒపీనీయన్ ఇచ్చారని అన్నారు. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయ వాదులైన సిద్దార్థ లూథ్రా, శేషాద్రినాయుడు, హైకోర్టు సీనియర్‌అడ్డకేట్లు వేదుల వెంకట రమణ, చిక్కుడు ప్రభాకర్ ఇచ్చిన లీగల్ ఒపీనియన్ ప్రకారంగా జర్నలిస్టులకు గతంలో కేటాయించిన పేట్‌బషీరాబాద్, నిజాంపేట స్థలాలను ఇచ్చే వెసులుబాటు కల్పించిందన్నారు.

#### ఆర్థిక అసమానతలు పరిగణన లోకి తీసుకోవాలి : జస్టిస్ చంద్రకుమార్

రాష్ట్రంలో పని చేస్తున్న ప్రభుత్వ ఉన్నతోద్యోగులైన ఐఏఎస్, ఐపీఎస్, ఎమ్మెల్యేలతో పాటు జర్నలిస్టుల ఆర్థిక ప్రమాణాలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. ఫోర్త్ ఎస్టేట్‌లో పిల్లర్‌గా ఉన్న జర్నలిస్టులు ఆర్థికంగా మిగతి వారితో సమానంగాలేరు కాబట్టి వీరిని ఎలైట్‌గ్రూపులో కలుపడం భావ్యం కాదన్నారు. ఎలైట్ గ్రూపు జీవన ప్రమాణాలు చాలా రిచ్‌గా ఉంటాయి. కానీ, జర్నలిస్టుల జీవన ప్రమాణాలు దరిద్రంగా ఉంటాయని వివరించారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వాలు వారిని గుర్తించి, వారికి సంక్షేమం ఏర్పాటు చేయాల్సి బాధ్యతను తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్టు సొసైటీ సభ్యులకు ఇళ్ల స్థలాల ఆశచూపుతూ 18 ఏళ్లు గడిపింది. దాదాపు80 మంది మృత్యు వాతపడినట్లు చెపుతున్నారు. ఇంకెతంత కాలం ఇళ్లులేని బతుకులని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు సప్రీంకోర్టుతీర్పును బూచీగా చూపాల్సిన అవసరం లేదన్నారు. సుప్రీం తీర్పులోని అంశాల ప్రకారంగానే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వవచ్చనే అభిప్రాయం వ్యక్తం చేశారు. తీర్పులో వెలువరించిన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి స్థలాలు సాధించు కోవాలని జస్టిస్ చంద్రకుమార్ జర్నలిస్టులకు సూచించారు. అనంతరం హైకోర్టు సీనియర్ న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ మాట్లాడుతూ ప్రత్రా రంగంలో పనిచేసే జర్నలిస్టులకు ఒకే న్యాయం ఉండాలన్నారు. కొంతమందికి ఇళ్ల స్థలాలు ఇచ్చి మిగతా వారికి ఇవ్వకుండా చేయడమనేది మౌళిక సూత్రాలకు విరుద్ధమని అన్నారు. ఇప్పటికే మూడు దఫాలుగా సీనియర్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తే వారు ఆ లబ్ధిని అను భవిస్తున్నారు. మరి జవహర్‌లాల్ సొసైటీ జర్నలిస్టులు ఎందుకు అనుభవించకూడదని ప్రశ్నించారు. అందరికీ ఒకే న్యాయం, ఒకే చట్టం వర్తింపజేయాలన్నారు. జవహర్‌లాల్ సైసైటీ జర్నలిస్టులకు ఇచ్చిన జీవోలోని మార్గ దర్శకాలకు అనుగుణంగానే రాష్ట్రంలో పలు జిల్లాల్లో ఇళ్ల స్థలాలను ఆయా జర్నలిస్టులకు అందించింది. మరి హైదరాబాద్‌లో ఎందుకు ఇవ్వరని చిక్కుడు ప్రశ్నించారు. జర్నలిస్టులందరికీ ఒకే న్యాయం ఉండాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పులోనే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కొన్ని మార్గదర్శకాలు సూచించింది. ఆ ప్రకారంగానే ఇళ్ల స్థలాలు ప్రభుత్వానికి ఇచ్చే అధికారం ఉందని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగానే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఏవిధంగా ఇవ్వవచ్చనే దానిపై సీనియర్ న్యాయవాదులు లీగల్ ఒపీనియన్లు అందించారని, వాటిని పరిగణలోకి తీసుకుని ప్రభుత్వం ఇప్పటికే కేటాయించి ఉన్న స్థలాలను ఇచ్చే వెసులుబాటు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్టు సొసైటీ డైరెక్టర్లు పీవీ రమణారావు, కొండం అశోక్‌రెడ్డి లతో పాటు సీనియర్ జర్నలిస్టులైన సొసైటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ తో ఖమ్మం జిల్లాకు నిష్ప్రయోజనం

### ప్రత్యేక కేటాయింపులు ఏమీ లేవు ఎప్పటినుంచో ఉన్న డిమాండ్లను పట్టించుకోలేదు సామాన్యుల కష్టాలను పట్టించుకోలేదు ఉపాధి హామీని నిర్వీర్యం చేసే చర్యలు సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: "వికసిత్ భారత్" లక్ష్యంతో రూ. 53.5 లక్షల కోట్లతో 2026-27 సంవత్సరానికి ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌పై సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కమిటీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ బడ్జెట్ ప్రజా వ్యతిరేకమైనదని, కార్పొరేట్ శక్తులకు మేలు చేసేలా ఉందని విమర్శించింది. బడ్జెట్‌లో జిల్లాకు ఎటువంటి కేటాయింపులు లేవని జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఆరోపించారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ, జిల్లా కేంద్రంలో యూనివర్శిటీ, నవోదయ స్కూల్స్ వంటి అంశాలను విస్మరించారని మండిపడ్డారు. వ్యవసాయ రంగానికి నిధులు కొంత పెంచినా, ఎరువుల సబ్సిడీలో కోత విధించడం రైతులపై భారం మోపుతుందని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఏ) నిధుల తగ్గింపును తప్పుబట్టారు. ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే చర్యలో భాగంగానే నిధులు తగ్గించాలని ఆరోపించారు. సామాన్యుల అవసరాలను పక్కనపెట్టి, బడా కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసమే ఈ బడ్జెట్‌ను రూపొందించారని విమర్శించారు. నిధుల కేటాయింపులు ఏమాత్రం ఆశాజనకంగా లేవని తెలిపారు. వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించే చర్యలు ఏమీ బడ్జెట్లో కనిపించలేదని పేర్కొన్నారు. కనీసం పంటలకు గిట్టుబాటు ధరల కల్పనలో స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను పరిగణలోకి తీసుకోలేదని అన్నారు. ఖమ్మంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు సాధ్యాసాధ్యాలపై మెకాన్ ద్వారా అధ్యయనం చేయించాలని డిమాండ్ ఉన్నా బడ్జెట్లో దాని ఊసు లేదు. వ్యవసాయానికి మొత్తం రూ.1.27 లక్షల కోట్లు కేటాయించారని, గత బడ్జెట్ తో పోలిస్తే ఏడు శాతం అధికంగా నిధులు కేటాయించినట్లు చెబుతున్నా అంకెల్లో తప్ప ఆచరణలో అవి కనిపించే పరిస్థితి లేదని తెలిపారు. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి కింద రైతులకు ఆర్థిక సాయం అందించేందుకు రూ.63,500 కోట్లు కేటాయించారు. కానీ ఈ పథకం కింద ఇచ్చే పంట పెట్టుబడి సహాయాన్ని ఏడాదికి మూడు విడుదలగా రూ. 6000 యథాతథంగా ఉంచారు. రైతులకు సరసమైన ధరకు ఎరువులు అందించేందుకు సుమారు రూ.1.71 లక్షల కోట్లను ఎరువుల సబ్సిడీగా ప్రకటించినా యూరియా కొరతను అధిగమించేందుకు తీసుకునే చర్యలపై స్పష్టత లేదు. సామాన్య ప్రజల కష్టాలను పట్టించుకోలేదని, సంక్షేమ కోతలు విధించారని పేర్కొన్నారు. ఆహార భద్రత, ఆరోగ్యం, విద్య, గృహనిర్మాణం వంటి కీలక రంగాలకు కేటాయింపులను తగ్గించారని ఆరోపించారు. పెరుగుతున్న నిరుద్యోగాన్ని తగ్గించడానికి, సామాన్యుల కొనుగోలు శక్తిని పెంచడానికి ఎటువంటి స్పష్టమైన చర్యలు తీసుకోలేదని నున్నా నాగేశ్వరరావు వివరించారు.

## కక్ష సాధింపు రాజకీయాలు మానుకో రేవంత్ రెడ్డి

### సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్



సంగారెడ్డి ఫిబ్రవరి 1 నేటి శుభోదయ ప్రతినిధి : బిఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్)కి సిట్ నోటీసులు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ సంగారెడ్డి జిల్లా కేంద్రంలో సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్‌ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ, "కేసీఆర్ ని టచ్ చేయడం అంటేతెలంగాణ ఆత్మగౌరవాన్ని టచ్ చేయడమే"అని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్షపూరిత రాజకీయాల్లో భాగంగానే ఈ సిట్ నోటీసులు జారీ చేసిందనితీవ్రంగాఖండించారుసంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి, నల్ల కండువాలతో ర్యాలీగా బయలుదేరి కొత్త బస్టాండ్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ "రేవంత్ రెడ్డి డౌన్ డౌన్" అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులు-- బిఆర్ఎస్ శ్రేణుల మధ్య స్వల్ప తోపులాట చోటుచేసుకుంది.చింత ప్రభాకర్ మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ తెలంగాణను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దారని అన్నారు. దేశంలోనే కాదు, ప్రపంచ వ్యాప్తంగా కేసీఆర్‌కు గుర్తింపు ఉందని, ఓటుకు నోటు కేసులో ఇరుక్కున్న రేవంత్ రెడ్డి కక్షపూరితంగా వ్యవహరిస్తూ కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇస్తున్నారని ఆరోపించారు.కేసీఆర్ కి 60 లక్షల మంది కార్యకర్తల మద్దతుతో పాటు నాలుగు కోట్ల మంది ప్రజల ఆశీస్సులు ఉన్నాయని పేర్కొన్నారు. రాజకీయంగా రేవంత్ రెడ్డి బొంద పెడితే పాతాళానికి వెళ్లడం ఖాయమని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ మూర్ఖమైన రాజకీయ తీరును ప్రజలు గమనిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తప్పకుండా గుణపాఠం చెబుతారని స్పష్టం చేశారు. ఇది చట్టపరమైన విచారణ కాదని, పూర్తిగా రాజకీయ కక్ష సాధింపు చర్యేనని అన్నారు. "అధికారం శాశ్వతం కాదు... అహంకారం అంతకంటే శాశ్వతం కాదు. మీలాంటి ఎందరో నియంతలు కాలగర్భంలో కలిసిపోయారు" అంటూ రేవంత్ రెడ్డిపై చింత ప్రభాకర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సింగరేణి, సోలార్ టెండర్లు, ఇతర అవినీతి ఆరోపణల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ సిట్ నోటీసుల డ్రామా చేస్తున్నారని మండిపడ్డారు.ఆరు గ్యారెంటీల అమలు చేతకాక, ప్రజల కడుపు నింపలేక అటెన్షన్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ ఎచ్+ూం రాష్ట్ర అధ్యక్షుడు మామిళ్ళ రాజేందర్, డా. శ్రీహరి, పట్టణ అధ్యక్షులు ఆర్. వెంకటేశ్వర్లు, షేక్ రషీద్, మల్ల గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు చక్రపాణి తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా రేణుకా ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవ వేడుకలు

### శివపార్వతుల కళ్యాణం, రేణుక ఎల్లమ్మ జమదగ్ని కళ్యాణ మహోత్సవం సామూహిక కుంకుమార్చన



గజ్వేల్ నియోజకవర్గం 01 ఫిబ్రవరి 2026 : నేటి శుభోదయ: యాదగిరిగుట్ట భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో కాచారం కైలాసపురంలో శ్రీ వాసవి రేణుక బసవలింగేశ్వర స్వామి ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు వాసవి పోషకులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆధ్వర్యంలో ఆదివారం ఆలయ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించి శివపార్వతుల కళ్యాణం రేణుక ఎల్లమ్మ జమదగ్ని కళ్యాణం సామూహిక కుంకుమార్చనలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు మహా అన్నప్రసాదం అందజేశారు ఈ సందర్భంగా వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ దైవ నామస్మరణతోనే మానవ జీవితానికి ముక్తి కలుగుతుందని ప్రతి ఒక్కరు దైవభక్తి కలిగి ఉండాలని శ్రీ గౌరీ రేణుక వాసవి బసవ లింగేశ్వర స్వామి ఆలయం వార్షికోత్సవ వేడుకలకు సహకరించిన ప్రతి ఒక్కరికి దేవదేవతల ఆశీర్వాదం ఉంటుందని అన్నారు,



ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రముఖులు భక్తులను భక్తి మార్గం వైపు పయనింపజేస్తూ ప్రతి మంగళవారం భక్తులకు మహా అన్న ప్రసాదం అందజేస్తూ ఆలయ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించిన వంగపల్లి అంజయ్య స్వామి అభినందనీయులు అని అన్నారు. ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో ఐ హెచ్ ఆర్ సి ఐ నేషనల్ ప్రెసిడెంట్ కటకం శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షులు వాడకట్టు శ్రీకాంత్ గుప్తా, జాతీయ రాష్ట్ర నాయకులు ఎల్లంకి వీరేశం, శ్రీమతి దివ్య, మీడియా కమిటీ చైర్మన్ సామ శ్రీధర్ సిద్దిపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు ప్రశాంతి దంపతులు, భువనగిరి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కూకటపు చంద్రశేఖర్, బిజ్జాల శ్రీనివాస్ సిద్దిపేట జిల్లా యూత్ ప్రెసిడెంట్ గజవాడ సాయితేజ పలువురు రాష్ట్ర జిల్లా ఐ హెచ్ ఆర్ సి ఐ నాయకులు, ఎల్వి సేవా వేదిక చైర్మన్ ఎల్వీ కుమార్ దంపతులు, గజ్వేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సముద్రాల హరినాథ్, యాదగిరిగుట్ట ఆర్యవైశ్య సత్రం ప్రధాన కార్యదర్శి ఉప్పల రమేష్ గుప్తా దంపతులు, గజ్వేల్ జగదేవపూర్ సిద్దిపేట కు చెందిన పలువురు ఆర్యవైశ్య నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలను ప్రజలకు తెలియ జేయండి

### - కెలాండర్ ఆవిష్కరణ లో ప్రత్తిపాటి



బాపట్ల నేటి శుభోదయ ఫిబ్రవరి 1: కెలండర్ లో పేర్కొన్న ఆర్టీఐ, హ్యూమన్ రైట్స్ లోకాయుక్త చట్టాలను ప్రజలకు తెలియ జేయాలని ఫోరమ్ ఫర్ ఆర్టీఐ జాతీయ వ్యవస్థపాక అధ్యక్షులు ప్రత్తిపాటి చంద్రమోహన్ కార్యకర్తలకు పిలుపు ఇచ్చారు. బాపట్ల పట్టణంలో ఎఫ్ ఆర్టీఐ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంఆదివారం జిల్లా అధ్యక్షులు ఎం. అమృతరాజు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిధిగా పాల్గొన్న ప్రత్తిపాటి జిల్లాలో నిర్వహించాల్సిన కార్యక్రమాలను వివరించారు. వచ్చే నెలలో ఎన్ జి ఓ హోమ్ లో జిల్లా మహాసభ జరుగుతుందని వందలాదిగా కార్యకర్తలు, జిల్లా ముఖ్య అధికారులు, పాలకులు పాల్గొంటారని తెలిపారు. ఎఫ్ ఆర్టిఐ నీతి నిజాయితీ గా ఉంటూ ప్రజలను చైతన్యం చేస్తుందని చెప్పారు. కొంత మంది ఆర్టిఐ లు పెట్టి అక్రమంగా లక్షలాది రూపాయలు వసూళ్లు చేస్తు న్నారని అలాంటి వారిని కేసులు పెట్టి కఠినంగా శిక్షించాలని పోలీసు ఉన్నత అధికారులను కోరుతున్నామని చెప్పారు. అలాగే ఆర్టిఐ లకు సమాధానం ఇవ్వని పి ఐ ఓ లపై చర్యలు తీసుకోవాలన్నారు. అప్పుడే ఆర్టిఐ మంచిగా ప్రజలు వినియోగించుకోగలరు అన్నారు. అనంతరం చట్టాలతో కూసిన జిల్లా కెలాండర్ ను ప్రత్తిపాటి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవరకొండ రాము, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. బ్రాహ్మరెడ్డి, జిల్లా మహిళా కన్వీనర్ కొమరోలు అమృత, జిల్లా కార్యదర్శి బదుగు కిషోర్,నియజక కార్యదర్శి తోట సుధీర్, బాపట్ల పట్టణ అధ్యక్షులు కాకి హేబెల్, కొమరోలు శ్రీను,సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## నాలుగుసార్లు ముఖ్యమంత్రి, దేశంలోనే అత్యంత అనుభవం కలిగిన రాజకీయ నాయకుడు,ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గురించి అంబటి రాంబాబు చేసిన అసభ్య కరమైన వ్యాఖ్యలు ను తీవ్రంగా ఖండిస్తున్నా బాపట్ల మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రావిపూడి నాగమల్లేశ్వరరావు



బాపట్ల నేటి శుభోదయ ఫిబ్రవరి 1 : నిన్న అంబటి రాంబాబు ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు గారిని నోరు జారి అన్న మాటలని తీవ్రంగా ఖండిస్తున్న వాటికి సంబంధించి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాల్సిందిగా కోరుతున్నాం. మాజీ మంత్రి గా ఉండి ప్రజలు మీ నుంచి నేర్చుకోవాల్సిన మాటలు ఇటువంటి యా వయసు పెరుగంగా సరికాదు సమాజంలో మనం ఏం మాట్లాడొచ్చు ఏమీ మాట్లాడకూడదు అనేది కూడా తెలుసుకొని ఉండాలి. మా నాయకుడు చంద్రబాబు నాయుడు పార్టీని క్రమశిక్షణ పద్ధతు లో నడిపిస్తున్నాడు అందువల్ల మీరు ఎన్ని మాట్లాడిన ఇప్పుడు దాకా సహిచాం . రాంబాబు హద్దులు మీరి మాట్లాడిన మాటలను వెనక్కి తీసుకొని బహిరంగంగా క్షమాపణ చెప్పాలి మీరు టిడిపి కార్యకర్తల ఆగ్రహానికి గురి కావొద్దు. రావిపూడి నాగమల్లేశ్వరరావు తెలుగుదేశం సీనియర్ నాయకులు మరియు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్.

## మాజీమంత్రి అంబటి రాంబాబు మరియు మాజీ మంత్రి విడుదల రజిని పై చేస్తున్న దాడులను ఖండిస్తున్న

### మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి.



బాపట్ల నేటి శుభోదయ ఫిబ్రవరి 1 : మాజీమంత్రి అంబటి రాంబాబు మరియు మాజీ మంత్రి విడుదల రజని గారిపై టిడిపి అల్లరి ముక్కలు చేసిన దాడిని తీవ్రంగా ఖండించిన శాసనసభ మాజీ డిప్యూటీ స్పీకర్ శ్రీ కోన రఘుపతి ఇటువంటి రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు త్వరలోనే బుద్ధి చెబుతారు అని శాసనసభ మాజీ డిప్యూటీ స్పీకర్ శ్రీ కోన రఘుపతి కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు

## కొత్వాల్ గూడ మల్లన్న స్వామి ఆలయంలో మల్లికార్జునస్వామి కల్యాణోత్సవంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్ర నగర్,ఫిబ్రవరి1(నేటి శుభోదయ): శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొత్వాల్ గూడ మల్లన్న స్వామి ఆలయంలో మల్లికార్జునస్వామి కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.కార్యక్రమంలో అయన మాట్లాడుతూ..గ్రామీణ



ప్రాంతంలో జరిగే జాతరలు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలని అన్నారు.దేవాలయాల అభివృద్ధికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి జాతర నిర్వహణ

### గ్రామ సర్పంచి చిక్కుడు వెన్నెల శేఖర్.

### ఆలయ కమిటీ నిర్వాహకులు కట్ట కొమ్ముల నారాయణరెడ్డి.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి ఫిబ్రవరి 1: యాచారం మండల పరిధిలోని ఆదివారం శ్రీ వెంకటేశ్వర పద్మావతి జాతర ఉత్సవాల్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచి కట్ట కొమ్ముల నారాయణరెడ్డి అదేవిధంగా గ్రామ సర్పంచి చిక్కుడు వెన్నెల శేఖర్ మాట్లాడుతూ, కొత్తపల్లి జాతరలో



భక్తులు పెద్ద ఎత్తున వెంకటేశ్వర స్వామి జాతర సందర్భంగా మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జాతర మహోత్సవాన్ని కనుల విందుగా ఆహ్వానించారు. వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. దేవుని యొక్క పలహారంతో పాటు మధ్యాహ్న భోజనాలు భక్తులకు పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. జాతరలో వెంకటేశ్వర స్వామి గారి రథోత్సవాన్ని ఆలయం చుట్టూ మూడుమార్లు ఉల్లాసంగా ఉత్సాహంగా రథోత్సవాన్ని గుంజుతో భక్తులు పెద్ద ఎత్తున సంతోషాన్ని పొందారు అని వాళ్లు కొనియాడారు ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ముందు ముందు అభివృద్ధి చేయడానికి పూనుకున్నటువంటి భక్తుడు ఆలూరి కవిత రవీందర్ గుప్తా కళ్యాణ మహోత్సవంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వెంకటేశ్వర స్వామి గుట్ట ఈ జాతర మహోత్సవాన్ని పెద్ద ఎత్తున అభివృద్ధి చేయాలన్నటువంటి భక్తిశ్రద్ధలతో పూనుకొని ఆయన ఈ నాలుగు గ్రామాల ప్రజలకు మానసిక ఉల్లాసాన్ని ఆధ్యాత్మిక చింతనని ప్రజలందరూ కలిగి ఉండాలని ఆయన కోరుకున్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కట్టె కొమ్ముల వెంకటరెడ్డి, గోలి పరమేష్, గోలి నరసింహ ఆలయ కమిటీ సభ్యులు అందరూ కూడా జాతర మహోత్సవంలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని రథోత్సవాన్ని విజయవంతం చేసినారని ఆయన అన్నారు.

# రోడ్డు ప్రమాదం: గుర్తు తెలియని పాదాచారి మృతి

### - పోలీసులు దర్యాప్తు




( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 01:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని.. ఆదివారం ఉదయం 02:00 గంటలకు, పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున్న కానిస్టేబుల్ శ్రీ అమీర్‌పేట రాజేష్ (వయసు 39, ఫోన్: 9000962434) ఫిర్యాదు అందించారు. వివరాల ప్రకారం, రాత్రి 31.01.2026 నుండి 01.02.2026 వరకు పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తున్నప్పుడు, పెద్దా గోల్కొండ--తుక్కుగూడ ఓఆర్‌ఆర్ ప్రాంతంలో 125 కి.మీ ఆర్ హెచ్ ఎస్ వద్ద ఒక గుర్తు తెలియని పాదాచారి రోడ్డు దాటుతుండగా, ఒక వాహనం నిర్లక్ష్యంగా వేగంగా ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో ఆ పాదాచారి అక్కడికక్కడే మృతి చెందాడు.పాదాచారి వివరాలు:వయసు: సుమారు 35--40 సంవత్సరాలు,ఎత్తు:5.2 అడుగులు దుస్తులు:నీలి ట్రాక్ ప్యాంట్,ఆకాశనీలం చొక్కా శరీరంపై మోకు వద్ద మొలత (హిందూ మతానికి సూచన) ఫిర్యాదిదారు కోరినట్లు, పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు. - ఫిర్యాదు దారు: శ్రీ అమీర్‌పేట రాజేష్, కానిస్టేబుల్-5033, పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్

## దివ్య ఎంటర్ ప్రైజెస్, ఎం ఆర్ కె హోమ్ ఇంటీ రియర్స్ ప్రారంభోత్సవం..

### ప్రారంభించిన సీనియర్ నాయకులు మువ్వ సత్యనారాయణ, ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ లయన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి.. మదినగూడలో ప్రసాద్స్ ఫౌండేషన్ సభ్యులు ఎం ఆర్ కే చౌదరి నూతన వ్యాపార సంస్థ దివ్య ఎంటర్ ప్రైజెస్, ఎం ఆర్ కె హోమ్ ఇంటీ రియర్స్ ను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మువ్వ సత్యనారాయణ చేతులమీదుగా ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ లయన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ పాల్గొని ఎం.ఆర్.కే చౌదరి కి శుభాకాంక్షలు



తెలియజేస్తూ అభివృద్ధిలోకి సంస్థ ఎదిగి ఆర్థిక పరంగా పరిపుష్టం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యు. సాంబశివ రావు, వెంకట్రావ్, రావలా శ్రీనివాస్ చౌదరి, శ్రీకాంత్ చౌదరి, పెద్ద బాబు చౌదరి, భాస్కర్, ప్రసన్న, దివ్య, ఎం. జనిత్ చౌదరి, మోక్షిత, సన్మిత తదితరులు పాల్గొన్నారు.

## కుట్రలు కుతంత్రాలతో కేసీఆర్ చరిత్ర ను చేరపలేరు..

### బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి.. : తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ కి సిట్ నోటీసుల పేరుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గపు, అరాచక చర్యలకు వ్యతిరేకంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మక్త మహబూబ్ పేట్ లో భారీ నిరసన కార్యక్రమం చేపట్టిన బీఆర్ఎస్ శ్రేణులు కుట్రలు, కుతంత్రాలతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కేసీఆర్ ను అప్రదిష్ట పాలు చేసే కార్యక్రమాలను ప్రజలు గమనిస్తున్నారు అని వాటిని తిప్పికొట్టడానికి బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు సన్నద్ధం అయ్యాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తౌట్ రెడ్డి సంతోష్ రెడ్డి, బిఎస్ఎన్ కిరణ్ యాదవ్, రోజా, గోపరాజు శ్రీనివాసరావు, వాలా హరీష్, పార్నంది శ్రీకాంత్, నర్సింగరావు, సురేష్ గౌడ్, రాజు ముదిరాజ్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## కూటమి దుర్మార్గాలను ప్రశ్నించినందుకే అంబటి పై దాడి

### కర్రలు రాడ్డులతో దాడి చేసిన చోద్యం చూసిన పోలీసులు

### అక్రమ కేసులు పెట్టి అంబటి రాంబాబును అరెస్ట్ చేసిన పోలీసులు

### చంద్రబాబు దుర్మార్గ పాలన పరాకాష్టకు చేరింది.



గుడివాడ, ఫిబ్రవరి 1 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) అంబటి రాంబాబు పై టీడీపీ గూండాల దాడులు అత్యంత హేనీయమైన చర్య అన్నారు. ఆదివారం రాజేంద్రనగర్ లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అధికారం ఉందని చంద్రబాబు దాడులు చేయిస్తున్నారని ... రాష్ట్రం మీ సొంత జాగీరు కాదని... ప్రజలు తిరగబడితే మీ పరిస్థితి ఏంటో ఆలోచించండి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజులన్నీ ఒకేలా ఉండవు,మళ్లీ వైఎస్సార్సీపీ అధికారంలోకి వస్తుంది. వడ్డీతో సహా మళ్ళీ మీకు తిరిగి ఇచ్చేస్తామన్నారు. కర్రలు రాడ్లు పట్టుకొని అంబటి రాంబాబును చంపాలని, అంబటి కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురి చేసే విధంగా వ్యవహరించారన్నారు. రాష్ట్రంలో ఆటవిక ప్రభుత్వం నడుస్తోందంటూ మండిపడ్డారు. ప్రజల్లో తిరుగుబాటు వస్తున్నప్పుడల్లా వైఎస్సార్సీపీ నేతలపై దాడులు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాలేటి చంటి, ఎంవి నారాయణరెడ్డి, అద్దేపల్లి పురుషోత్తం, లోయ రాజేష్, రేమల్లి నీలాకాంత్, ఎస్ కే బాజీ, షేక్ సయ్యద్, సింహాద్రి రాంబాబు, గుదే రవి, కంభం ఇమ్మనుఏలు, రమీజా తదితరులు పాల్గొన్నారు.

## కాపులకు కామాంధుడైన రాంబాబుకు పోలికా..

### కుల రాజకీయాలు చేస్తే చెప్పుతో కొడతారు..!

### ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ధ్వజం..!



మాచర్ల: ఆర్సి ఇంచార్జి ఫిబ్రవరి 1;నేటి శుభోదయ: కాపులకు, కామాంధుడైన అంబటి రాంబాబుకు పోలిక అంటూ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ధ్వజమెత్తారు. ఆదివారం స్థానిక కెసిపి గెస్ట్ హౌస్ నందు ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. కులాలు, మతాలు మధ్య చిచ్చు రేపేలా జగన్ రెడ్డి చేసిన కుట్రలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. వ్యభిచారి అంబటి రాంబాబుతో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసి, టాపిక్ డైవర్షన్ రాజకీయాలకు వైసీపీ పాల్పడుతుందని విమర్శించారు. రూ. 23 లక్షల కోట్ల పెట్టుబడులు, శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అమరావతి, పోలవరం, లక్షల కోట్లతో రాష్ట్రంలో పరుగులు పెడుతున్న మౌలిక, మానవ వనరుల అభివృద్ధిని చూసి వైసిపి కి వెన్నులో వణకు పుడుతుందని విమర్శించారు. ప్రజా సమస్యల పైన అసెంబ్లీలో మాట్లాడాల్సిన జగన్ రెడ్డి.., పాదయాత్రతో మరో మోసానికి తెరతీస్తున్నారని ఆరోపించారు. అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలతో టిడిపి శ్రేణుల ఆవేశం కట్టలు తెంచుకుందని.., లా అండ్ ఆర్డర్ కాపాడాలంటే ఆయనను కఠినంగా శిక్షించాలని కోరారు. సోషల్ మీడియా వేదిక వైసిపి మూకలు చేస్తున్న విషప్రచారంపై హోంశాఖ మంత్రి కఠిన చర్యలు తీసుకొని, రోడ్డుపైన నడిపించి తగిన బుద్ధి చెప్పాలని అయన కోరారు. కాపులు అంటే వ్యసనపరులని, వ్యభిచారులు, జూదరులు అని వ్యాఖ్యలు చేసిన అంబటి రాంబాబు కాపు నేత ఎలా అవుతారని ఆయన ప్రశ్నించారు. కల్తీ లడ్డుతో కోట్లాదిమంది భక్తుల ఆరోగ్యంతో, నకిలీ మద్యంతో లక్షలాదిమంది ప్రాణాలతో చెలగాటమాడిన పరమ దుర్మార్గుడు జగన్ రెడ్డి అని ఆగ్రహం వ్యక్తం. తల్లిని తరిమేసి, చెల్లెలను నడిరోడ్డుపై నిలబట్టిన నీచుడికి ప్రజలపై ప్రేమ ఎలా ఉంటుందని ఆయన ప్రశ్నించారు. 11 సీట్లు ఇచ్చిన ఇంకా జగన్మోహన్ రెడ్డికి సిగ్గు రాలేదని.., రాష్ట్రంలో నీచ రాజకీయాలకు తెరదీసి, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని వాపోయారు. ఈ మీడియా సమావేశంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గూడూరు శివాలయం వార్షికోత్సవం విజయవంతం చేద్దాం

### శివాలయ కమిటీ సభ్యులు,సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్త



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 1 : షాద్‌నగర్ నియోజకవర్గం లోని కొత్తూరు మండలంలో గూడూరు గ్రామపంచాయతీ సమీపంలో శివాలయం లో ఆదివారం రోజున శివాలయ కమిటీ అధ్యక్షుడు గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కమిటీ సమావేశంలో ఈనెల 15వ తారీకు రోజు మహాశివరాత్రి సందర్భంగా దాంతోపాటు శివాలయం వార్షికోత్సవం ఉంటుంది కాబట్టి గ్రామంలో ప్రతి ఒక్కరు సహకారాలు అందాలని అన్నారు దాంతోపాటు ఎలాంటి ఇబ్బంది లేకుండా కమిటీ అన్ని విధాలుగా సహకారం అందిస్తుందని అన్నారు. శివరాత్రి సందర్భంగా శివరాత్రి సందర్భంగా స్వామివారి కల్యాణంలో పాల్గొనాలని సూచించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్, మాజీ సర్పంచ్ బి సత్తయ్య చేగురు సహకార ఉపాధ్యక్షుడు మున్నూరు పద్మారావు, పెండ్లిమడుగు రవీందర్ గౌడ్ , గుండు అనంతయ్య గుండు కుమార్, మంగలి వెంకటేష్ వార్డ్ నెంబర్ చంద్రయ్య అరవింద్ శివ చారి, శివ ముదిరాజ్ భాస్కర్ కుమ్మరి బాలరాజ్ కుమ్మరి చిన్న యాదయ్య చాకలి జంగయ్య అత్తిలి సుధాకర్ రెడ్డి మాజీ వార్డు సభ్యుడు బ్యాగరీ అశోక్ గట్టు శివలింగం కల్వకోలు సిద్దులు దేవేందర్ గట్టు హరికృష్ణ మొగులపల్లి రాజు రెడ్డి కుమ్మరి బాలరాజ్ మహేందర్ గుండు నారాయణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## చారిత్రాత్మక సంపదను భావితరాలకు అందించాలి..!

### ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



మాచర్ల : ఆర్సి ఇన్చార్జి ఫిబ్రవరి 1:నేటి శుభోదయ: చారిత్రాత్మక సంపదను భావితరాలకు అందించాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సూచించారు. ఆదివారం స్థానిక శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి దేవస్థాన ట్రస్టు బోర్డు సభ్యుల ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు వేదిపండితులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ మండపంలో జరిగిన ప్రమాణ స్వీకార సభ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మాచర్ల నియోజకవర్గ పరిధిలో ఎన్నో ప్రాచీన ఆలయాలు ఉన్నాయని, వాటి అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పూర్తిస్థాయిలో సహకరిస్తున్నారని ఆయన చెప్పారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన సత్రశాల, ఎత్తిపోతల, స్థానిక చెన్నకేశవ స్వామి దేవస్థానం, కారంపూడి వీర్ల దేవాలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పరుగులు పెడుతుందని, గతంలో ఎన్నడూ లేని విధంగా పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలు



జరుగుతున్నాయని ఆయన తెలిపారు. చెన్నకేశవుని సేవలో కమిటీ సభ్యులు సమర్థవంతంగా పనిచేసి, ఆలయ అభివృద్ధికి, ఆధ్యాత్మిక ప్రచారానికి పూర్తస్థాయిలో సహకరించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఆలయంలోని స్వామి వారి సన్నిధిలో సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించి, సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## సిట్--ఫోన్ టాపింగ్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన:పశమోని కుమార్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 01:): మహేశ్వరం మండలం:కెసిఆర్‌పై సిట్,ఫోన్ టాపింగ్ కేసుల పేరుతో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టి కాలయాపన చేస్తోందని ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా,సిట్ పేరుతో,కేసుల పేరుతో కాలం గడుపుతూ ప్రజా ప్రభుత్వం ప్రజలకు మేలు చేయడం లేదని ఆయన ఆరోపించారు.అసలు సిట్ అంటే ఏమిటి? ఫోన్ టాపింగ్ అంటే ఏమిటి? అన్న విషయం కూడా తెలియని ముఖ్యమంత్రి మాట్లాడితే,కాంగ్రెస్ నాయకులు సిట్--ఫోన్ టాపింగ్ అంటూ టైంపాస్ ముచ్చట్లు చెబుతున్నారని ఘాటుగా వ్యాఖ్యానించారు.కెసిఆర్ పాలనలో రైతుబంధు,రైతు బీమా పథకాలు సమయానికి రైతుల ఖాతాల్లో జమయ్యేవని గుర్తు చేశారు.ప్రస్తుతం రైతు రిజిస్ట్రేషన్,ఫార్మా రిజిస్ట్రేషన్ అంటూ కాలయాపన చేయడం తప్ప రైతులకు ఉపయోగం లేదని విమర్శించారు.కెసిఆర్ ప్రభుత్వంలో రైతుబంధుకు లేని సమస్యలు ఈ ప్రభుత్వంలో ఎందుకు వస్తున్నాయని ప్రశ్నించారు.ప్రభుత్వ కాలంలో సగం పూర్తయ్యిందని,ఇంకా మిగిలిన కాలంలోనైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమంపై దృష్టి పెట్టాలని కుమార్ సూచించారు.

## మొతుగూడెం లో శబరి ప్రెస్ క్లబ్ సమావేశం



చింతూరు డివిజన్ (నేటి శుభోదయ): పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కేంద్రం లోని శబరి ప్రెస్ క్లబ్ సమావేశం క్లబ్ అధ్యక్షులు జానీ కార్యదర్శి ప్రేమ్ ఉపాధ్యక్షుడు సత్య ఆధ్వర్యంలో ఆదివారం మొతుగూడెం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శబరి ప్రెస్ క్లబ్ సభ్యులు అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ క్లబ్ లో సబ్యులు అందరూ క్రమశిక్షణతో ఉండాలని అలాగే వార్త సేకరణ నూతన జిల్లా ఏర్పాటు పలు అంశాలపై మాట్లాడారు. అలాగే క్లబ్ లో ఉన్న సబ్యులు అందరూ కూడా భవిషత్ కార్య చరణ పై చర్చించారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు నరేష్, రవీంద్రనాథ్, కుమార్,లదే శ్రీను, ఆర్టీసీ శ్రీను, ఫిరోజ్, రామకృష్ణరాజు, దేవుడు, వేగిరాజ, అచ్యుత్, శంకర్, రేవు సతీష్, రమణ, తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు శివాలయానికి మొదటి నెల జీతం డొనేషన్ చేసిన మంగలి అర్చన

### కీర్తిశేషులు మంగలి రఘుపతి కూతురు

### అర్చన శివాలయ వార్షికోసానికి తన మొదటి జీతం డొనేషన్ చేసింది



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 1 : గూడూరు గ్రామానికి చెందిన కి:శే మంగలి రఘుపతి కూతురు అర్చన వీచీజ సాఫ్ట్వేర్ కంపెనీలో ఉద్యోగం రావడంతో తన తండ్రి రఘుపతి జ్ఞాపకార్థంతో తన మొదటి జీతం శివరాత్రి సందర్భంగా గుడి వార్షికోత్సవం కోసం కుటుంబ సభ్యుడు మంగలి వెంకటేష్ చేతుల మీదగా శివాలయం దేవాలయ కమిటీ సభ్యులకు డబ్బులు అందజేశారు. మంగలి వెంకటేష్ మాట్లాడుతూ శివయ్య ఆశీర్వాదం గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరిపై ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దయానంద్ గుప్త తో పాటు మజీ సర్పంచ్ బి సత్తయ్య చెగురు సహకార బ్యాంక్ వైస్ ప్రెసిడేంట్ మున్నురు పద్మరావ్ శివాలయ కమిటీ సభ్యులు వార్డ సభ్యులు పాల్గొన్నారు

## పాలన చేతకాక కెసిఆర్ కు సిట్ నోటీసులు ఇచ్చి ప్రజల్లో గందరగోళం నెలకొల్పడానికే రేవంత్ రెడ్డి చేస్తున్న బూటకపు పాలన:మాజీ ఎంపీపీ దిద్యల జయమ్మ శ్రీనివాస్



రాజేంద్ర నగర్,ఫిబ్రవరి1(నేటి శుభోదయ):పాలన చేతకాక కెసిఆర్ కు సిట్ నోటీసులు ఇచ్చి ప్రజల్లో గందరగోళం నెలకొల్పడానికే రేవంత్ రెడ్డి చేస్తున్న బూటకపు రాజకీయమని శంషాబాద్ మండలం మాజీ ఎంపీపీ దిద్యల జయమ్మ శ్రీనివాస్ తెలిపారు.ఆదివారం పెద్ద తుప్పర గ్రామంలో కేసీఆర్కు సీట్ నోటీసు ఇచ్చిన దానిని వ్యతిరేకిస్తూ నిరసన తెలుపడం జరిగిందని ఆమె అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న ఇచ్చిన హామీలను నెరవేయకుండా ప్రజలను మభ్యపెడుతూ ఎలక్షన్ వచ్చిన ప్రతిసారి ఏదో కమిషన్ అంటూ ఈ విచారణ ఆ విచారణ అంటూ కాలయాపన చేస్తూ తెలంగాణ ప్రజలను డైవర్షన్కు గురిచేస్తుందన్నారు.అదే విధంగా బిఆర్ఎస్ పార్టీని అనవసరంగా లేనిపోని విచారణ అంటూ బదణం చేస్తుంది.అందులో భాగంగా మన రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి ఉద్యమ నేత తెలంగాణ బాపూ కేసీఆర్ ను విచారణ నిమిత్తం పిలవడం జరిగింది దాన్ని నిరసిస్తూ రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు పెద్ద తుప్పర గ్రామం పంచాయతీలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్,రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు చిలకమర్రి నరసింహ,మండల పార్టీ అధ్యక్షులు మశీచర్ల మోహన్ రావు,ప్రధాన కార్యదర్శి గౌస్ పాషా,గ్రామ సర్పంచ్ సుమలత రాజు యాదవ్,ఉపసర్పంచ్లు శేఖర్,గోవింద్ నాయక్,వార్డు సభ్యులు ఎన్.అశోక్,డి.నరేష్,ఎన్.చెన్నాకేశవ్,డి.రాజు,గ్రామ అధ్యక్షుడు డి.శశికాంత్,ఉపాధ్యక్షుడు జె.రాజు,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బి లక్ష్మయ్య గౌడ్,పి మల్లారెడ్డి,కే గోపాల్ నాయక్,అంకం కుమార్,డి గౌతమ్,డి నరసింహ,డి వెంకటయ్య,డి కేశవ్, డి శేఖర్, డి స్వామి,డి కుమార్ మహేందర్ నాయక్, శ్యాం కుమార్,కే శ్రీశైలం,ఏ శ్రీశైలం,ఏ ప్రవీణ్ యాదవ్,ఏ రాజు,ఏ శ్రీనివాస్,గుర్రంపల్లి సాయి,కే ప్రవీణ్,కే సురేష్, డి రాము,డి నరేష్,డి అంజయ్య,కే వెంకటేష్,బి ప్రకాష్,ఎన్.కృష్ణ,ఎన్ మహేష్,బి.ఆర్.ఎస్.పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య మృతి బాధాకరం

### సంతాపం ప్రకటించిన ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 01 నేటి శుభోదయ: ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య మృతి చెందడం బాధాకరమని ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి సంతాపం ప్రకటించారు.గంజాయి స్మగ్లర్ల దాడిలో తీవ్రంగా గాయపడిన సౌమ్యను కాపాడుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేసిందని,చికిత్స పొందుతూ మృతి చెందడం దురదృష్టకరం అన్నారు.మత్తు పదార్థాల రవాణా,వినియోగంపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోందని,సౌమ్య మృతికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటుందని అన్నారు.సౌమ్య కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి తెలిపారు.

## వెండికొండ సిద్దేశ్వర శివాలయంలో పౌర్ణమి పురస్కరించుకుని శివ స్వాముల మహా పడిపూజ:రాజు గురుస్వా





రాజేంద్రనగర్,ఫిబ్రవరి1(నేటి శుభోదయ):పౌర్ణమికి ద్వాదశ జ్యోతిర్లింగ స్తోత్రమ్ పట్టిస్తే పరమశివుడి అనుగ్రహం మెండగా ఉంటుందని రాజు గురుస్వా తెలిపారు.ఆదివారం ద్వాదశ జ్యోతిర్లింగ మహా పడిపూజ సిద్దులగుట్ట శ్రీ వెండికొండ సిద్దేశ్వర ఆలయంలో రాజు గురుస్వామి ఆధ్వర్యంల జ్యోతిర్లింగాల మహా పడిపూజ ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు.ఈ మహా పడిపూజకు భారీగా శివ స్వాములు విచ్చేసి పరమశివుడి సేవలో లీనమయ్యారు.అనంతరం శివ నామ స్వర్ణతో భజనలు కీర్తనలు ఆలపించి అంగరంగ వైభవంగా పడిపూజ మహోత్సవాన్ని నిర్వహించడం జరిగిందన్నారు.అనంతరం వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన శివ స్వాములు, భక్తులు తదితరులు పరమశివుడిని ఆరాధించడం జరిగిందన్నారు.

## కేసీఆర్‌కు సిట్ నోటీసులు ప్రజాస్వామ్యంపై దాడి

### బిఆర్ఎస్ కార్యకర్తలు,

### గూడూర్‌లో బీఆర్ఎస్ శ్రేణుల నిరసన ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం,

### ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు,




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 01 : రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం గూడూర్ గ్రామం లో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సిట్ విచారణకు పిలవడాన్ని వ్యతిరేకిస్తూ గూడూర్ గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు గుండు సురేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసనలో భాగంగా ప్రభుత్వ వైఖరికి నిరసనగా ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు ఈ సందర్భంగా గుండు సురేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన నాయకుడిపై రాజకీయ కక్షతో అక్రమంగా సిట్ నోటీసులు జారీ చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం అని మండిపడ్డారు అభివృద్ధి సంక్షేమంలో దేశానికి ఆదర్శంగా నిలిచిన కేసీఆర్ ప్రతిష్ఠను దిగజార్చాలనే ఉద్దేశంతోనే ఈ చర్యలు చేపట్టారని ఆరోపించారు ప్రభుత్వం వెంటనే ఈ రాజకీయ కక్ష సాధింపును విరమించుకోవాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గూడూరు మాజీ సర్పంచ్ బి సత్తయ్య,గూడూరు ఉప సర్పంచ్ మీసాల ఆరోగ్యం,వార్డు సభ్యులు మైలారం శ్రీదేవి దయానంద్,నాయకులు గుండు నరసింహ,మైలారం యాదయ్య బ్యాగరి అశోక్,మీసాల రమేష్,సయ్యద్ అలీమ్,గుండు రమేష్,శేరీ మహేష్, సాకలి జంగయ్య,గుండు మల్లేష్,సయ్యద్ గౌస్,మైలారం లక్ష్మయ్య,కొండకల రాజు,బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి అండర్ 20 క్రికెట్ పోటీలకు జిల్లా అమ్మాయిలు ఎంపిక...



నిజామాబాద్‌జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 01 నేటి శుభోదయ: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి అండర్ 20 క్రికెట్ అసోసియేషన్ ఫోటీలకు నిజామాబాద్ జిల్లా నుంచి సినియర్ ఇంటర్,డిగ్రీ మహిళా విభాగంలో వివిధ కళాశాలలకు చెందిన 19మంది అమ్మాయిలు ఎన్నికయ్యారు.రాష్ట్రవ్యాప్తంగా 8 జిల్లాల క్రికెట్ క్రీడాకారులు ఈనెల 2వ తేదీ నుంచి 7వ తేదీ వరకు వరంగల్ లో జరిగే ఈ పోటిలో పాల్గొననున్నారు.ఈనెల 7వ తేదీ చివరి ఫైనల్ లో జిల్లా క్రికెట్ జట్టు అర్హత సాదిస్తుందని,ఈ పోటీలకు ఎంపికైన అమ్మాయిలు క్రికెట్ ఆటలో బాగా రాణించాలని క్రికెట్ టోర్నమెంట్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు చంద్రసేన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి వెంకటరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# రేపటి నుంచి ఆన్‌లైన్‌లోనే యూరియా బుకింగ్ కొనుగోళ్లు

ఇప్పటికే 16 జిల్లాల్లో యాప్ విజయవంతం

రంగారెడ్డి జిల్లాలో అమలుకు సిద్ధం

ఫెర్టిలైజర్ యాప్ గూగుల్ ప్లే స్టోర్ లో అందుబాటు

బుక్ చేసిన 24 గంటల్లో యూరియా కొనుగోలు

యూరియా ఎరువుల పంపిణీలో మరింత పారదర్శకత

ఇక నుండి రైతులు క్యూ లైన్ లో నిలబడాల్సిన అవసరం లేదు

షాద్నగర్ నియోజకవర్గం లో అన్ని మండలాల్లో నేటి నుంచి అమలు ఏ డీ ఏ షాద్నగర్




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 01 : షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని అన్ని మండలాల్లో రేపటి నుంచి యూరియా ఫెర్టిలైజర్‌ను పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో బుక్ చేసుకునే విధానాన్ని రంగారెడ్డి జిల్లాలో అమలు చేయనున్నట్లు షాద్నగర్ ఏ డి ఏ వ్యవసాయ అధికారి తెలిపారు. రైతులు ఇకపై ఎరువుల దుకాణాల వద్ద క్యూల్లో నిలబడాల్సిన అవసరం లేకుండా, తమ ఇంటి వద్ద నుంచే స్మార్ట్‌ఫోన్ ద్వారా ఫర్టిలైజర్ బుకింగ్ యాప్లో యూరియాను బుక్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మండలంలోని అన్ని అధీకృత రిటైలర్లు మరియు గ్రాుజూ (ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు) వద్ద ఉన్న యూరియా స్టాక్‌ను రైతులు యాప్ ద్వారా రియల్‌టైమ్‌లో పరిశీలించవచ్చని తెలిపారు.యూరియా సరఫరాను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించడమే ఈ విధానం ప్రధాన లక్ష్యమని వివరించారు. యూరియా బుకింగ్ యాప్‌పై రైతులకు తగిన సూచనలు ఇవ్వడం జరిగింది. రైతులు ముందుగా గూగుల్ ప్లేస్టోర్ లో ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని రైతులు లేదా పౌరులు తమ మొబైల్ నంబర్‌ను ఉపయోగించి యూరియా బుకింగ్ యాప్‌లో సులభంగా లాగిన్ కావచ్చు. జిల్లాలోని రిటైలర్ల వారీగా అందుబాటులో ఉన్న యూరియా బ్యాగుల ప్రస్తుత స్టాక్‌ను ఎవరైనా తనిఖీ చేయవచ్చు. యూరియా బుకింగ్‌కు పట్టా భూ యజమానులు, =శీఖీ= పట్టాదారులు, నాన్-పట్టా/చీణా రైతులు మరియు కౌలుదారులు మాత్రమే అర్హులు.గుర్తింపు నిర్ధారణ కోసం గ్రాదీ (పట్టా పాస్‌బుక్)తో లింక్ అయిన మొబైల్ నంబర్‌కు ఓటీపీ పంపబడుతుంది. రిటైలర్లు నివేదించిన రియల్‌టైమ్ స్టాక్ ఆధారంగా రైతులు యూరియా బ్యాగులను బుక్ చేసుకోవచ్చు.బుకింగ్ పూర్తయిన అనంతరం రైతుకు ఒక ప్రత్యేకమైన బుకింగ్ ఐడీ జనరేట్ అవుతుంది.సాగు ట్యాబ్‌లో నమోదు చేసిన భూమి విస్తీర్ణం ఆధారంగానే యూరియా బ్యాగుల సంఖ్య స్వయంచాలకంగా నిర్ణయించబడుతుంది. పంపిణీని సమర్థవంతంగా నిర్వహించేందుకు బుకింగ్‌లు నిర్దిష్ట విరామాల్లో బహుళ విడతలుగా (స్ప్లెల్స్) విభజించబడతాయి.మండలంలోని ఏదైనా అధీకృత రిటైలర్ లేదా గ్రాుజూ నుండి బుక్ చేసుకున్న యూరియాను రైతులు కొనుగోలు చేయవచ్చు.కేటాయించిన మొత్తం పరిమాణాన్ని ఒకటి కంటే ఎక్కువ రిటైలర్ల నుండి కూడా పొందవచ్చు. ఒకసారి సాగు విస్తీర్ణం నమోదు చేసిన తర్వాత దానిని మార్చేందుకు వీలు ఉండదు.యూరియా బుకింగ్ కేవలం 24 గంటలపాటు మాత్రమే యాక్టివ్‌గా ఉంటుంది. ఆ వ్యవధిలో కొనుగోలు చేయకపోతే, స్టాక్ ఆటోమేటిక్‌గా సిస్టమ్‌లోకి విడుదల అవుతుంది. రైతులకు ఏదైనా సహాయ సూచనల కొరకు గ్రామస్థాయిలో జిపివోలు, పంచాయతీ సెక్రటరీలు, వ్యవసాయ విస్తరణ అధికారులను వాలంటీర్లుగా నియమించడం జరిగిందని తెలిపారు. రైతులు ఈ ఆన్‌లైన్ విధానాన్ని సద్వినియోగం చేసుకుని సమయాన్ని ఆదా చేసుకోవాలని, ప్రభుత్వ సూచనలను పాటించాలని షాద్నగర్ నియోజకవర్గం వ్యవసాయ ఏ డి ఏ అధికారి కోరారు.

# అధికార లాంఛనాలతో ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య అంత్యక్రియలు

### శ్రద్ధాంజలి ఘటించిన మంత్రి జూపల్లి,ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి,పోచారం,ఎక్సైజ్ శాఖ కార్యదర్శి,కలెక్టర్,సీ.పీ

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 01 నేటి శుభోదయ: విధి నిర్వహణలో భాగంగా తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో గంజాయి స్మగ్లర్ల దాడిలో తీవ్రంగా గాయపడి మృతి చెందిన నిజామాబాద్ జిల్లా ఎక్సైజ్ కానిస్టేబుల్ కుమారి గాజుల



సౌమ్య(24) అంత్యక్రియలను ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికార లాంఛనాలతో ఆదివారం నిర్వహించారు.హైదరాబాద్ లో చికిత్స పొందుతూ మృతి చెందిన సౌమ్య పార్థివదేహం ఆదివారం సాయంత్రం 4.00 గంటల సమయానికి ఆమె స్వస్థలమైన నిజామాబాద్ జిల్లా మోస్రా మండల కేంద్రానికి చేరుకుంది.రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,ప్రభుత్వ సలహాదారులు పి.సుదర్శన్ రెడ్డి,పోచారం శ్రీనివాస్ రెడ్డి,ఎక్సైజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రఘునందన్ రావు,కలెక్టర్ ఇలా త్రిపాఠి,పోలీస్ కమిషనర్ సాయి చైతన్య,ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ ఖురేషి,డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి,సూపరింటెండెంట్ మల్లారెడ్డి,రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్,మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మినారాయణ తదితరులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.సౌమ్య మృత దేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.సౌమ్య కుటుంబ



సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని మంత్రి జూపల్లి కృష్ణారావు భరోసా కల్పించారు.విధి నిర్వహణలో సౌమ్య కనబర్చిన ధైర్య సాహసాలు అనన్య సామాన్యమని శ్లాఘించారు.ఎంతో భవిష్యత్తు



కలిగిన సౌమ్య చిన్న వయసులో అసువులు బాసిందని,ఈ సంఘటన యావత్ సమాజాన్ని తీవ్రంగా కలిచివేసిందని అన్నారు.వీర మరణం పొందిన సౌమ్య బలిదానం వృధా కానివ్వమని,ఆమె మృతికి కారకులైన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని అన్నారు.సౌమ్య కుటుంబానికి ప్రభుత్వం రూ.కోటి ఎక్స్ గ్రేషియా అందించడంతో పాటు,కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తుందని ప్రకటించారు.అదేవిధంగా ఆమె కుటుంబానికి పూర్తి జీతభత్యాలతో కూడిన పెన్షన్ అందిస్తామన్నారు.భవిష్యత్తులో ఈ తరహా సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపడుతుందని,ఎక్సైజ్ సిబ్బందికి కూడా ఆయుధాలు



కేటాయించే అంశాన్ని పరిశీలిస్తోందని మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడించారు.విధి నిర్వహణలో ఉన్న వారిపై భవిష్యత్తులో ఎవరు కూడా ఈ తరహా దాడులు చేసేందుకు భయపడేలా అవసరమైతే మరింత కఠిన చట్టాలను అమలు చేస్తామని స్పష్టం చేశారు.యువతను నిర్వీర్యం చేసే గంజాయి వంటి మాదక ద్రవ్యాలు,మత్తు పదార్థాలను రాష్ట్ర పొలిమేరల వరకు తరిమికొట్టేలా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని,ఇందులో భాగంగానే గంజాయి స్మగ్లర్లను పట్టుకునేందుకు తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో కానిస్టేబుల్ సౌమ్య మృతి చెందడం ఆవేదన కలిగించిందని అన్నారు.కాగా,పోలీసు లాంఛనాలతో సౌమ్యకు తుది వీడ్కోలు



పలుకగా,ప్రజాప్రతినిధులు,అధికారులతో పాటు పెద్ద సంఖ్యలో ప్రజలు సౌమ్య అమర్ హై అని దారి పొడుగునా నినాదాలు చేస్తూ విషణ్ణవదనాలతో అంతిమ యాత్రలో పాల్గొన్నారు.సౌమ్య మృతితో మోస్రా గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

# తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారికి సిట్ నోటీసులు జారీ చేయడాన్ని

### ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి గారు తీవ్రంగా ఖండించారు

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 01 : ఈ సందర్భంగా ఎమ్మెల్సి నవీన్ రెడ్డి తెలంగాణ భవన్ లో ఎమ్మెల్సి దేశపతి శ్రీనివాస్,బీఆర్ఎస్ నాయకులు దేవి ప్రసాద్ ఇతర నాయకులతో కలిసి మాట్లాడుతూ... చావు నోట్లో తలబెట్టి "కేసీఆర్ సచ్చుడో -- తెలంగాణ వచ్చుడో" అనే అచంచల సంకల్పంతో సుదీర్ఘ ఉద్యమం చేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహానాయకుడు ఖజ= గారని అన్నారు. సాధించిన తెలంగాణను పదేళ్ల పాలనలో దేశానికే కాదు ప్రపంచానికి చాటి చెప్పిన దూరదృష్టి గల నాయకుడు కేసీఆర్ గారేనని పేర్కొన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమాన్ని కడుపులో పెట్టుకుని, రాష్ట్రాన్ని చంటి బిడ్డలా చూసుకుంటూ సాగునీటి విప్లవం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతుబంధు, రైతు బీమా, దళితబంధు వంటి పథకాల ద్వారా తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించిన గొప్ప విజనరీ కేసీఆర్ గారిపై ఇప్పుడు విచారణల పేరుతో నోటీసులు ఇవ్వడం దురుద్దేశపూరిత రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు.




అడ్డగోలు హామీలు ఇచ్చి, అబద్ధాల పునాదుల మీద అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది గడవకముందే ప్రజల నోట్లో మట్టి కొట్టిందని, ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు. తమ పాలనా వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే ఇప్పుడు కేసీఆర్ గారిపై కక్షసాధింపు రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.

"ఇది విచారణ కాదు... ప్రతీకారం.

ఇది న్యాయం కాదు... రాజకీయ దురుద్దేశం" అని స్పష్టం చేశారు.

కేసీఆర్ గారు తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడని, నోటీసులతో గానీ బెదిరింపులతో గానీ తెలంగాణ చరిత్రను చెరిపేయలేరని అన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని అవమానించే ప్రతి ప్రయత్నానికీ ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీ ఈ కక్షసాధింపు రాజకీయాలను తీవ్రంగా ఖండిస్తోందని, ప్రజల పక్షాన నిలబడి ఈ అన్యాయ పాలనపై పోరాటం కొనసాగిస్తామని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి గారు తెలిపారు. తెలంగాణ చరిత్రను విచారణలతో కాదు... ప్రజల తీర్పుతోనే రాస్తారని స్పష్టం చేశారు.

## గెజిటెడ్ లెక్చరర్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ జూనియర్ లెక్చరర్స్ కి టీజీవోస్ సభ్యత్వం



ఖమ్మం, నేటి శుభోదయ ::: గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జి. లింగానాయక్ ఆధ్వర్యంలో ఏలూరి శ్రీనివాసరావు (రాష్ట్ర అధ్యక్షులు టీజీఈజెఎసి సెక్రెటరీ జనరల్ ) నాయకత్వంలో టీజీవో అధ్యక్ష, కార్యదర్శులు కొంగర వెంకటేశ్వరరావు, మోదుగు వేలాద్రి, సమక్షంలో జిఎల్ఏటి ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ ప్రాథమిక సభ్యత్వం తీసుకోవడం జరిగింది. ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు కళావతి, ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, ట్రెజరర్ రామారావు, ఉపాధ్యక్షులు స్రవంతి, జాహ్నవి, ప్రసాద్, ప్రవీణ్ కుమార్, శాంతి ప్రియ, ఐలేశ్వర్, రవి, నరేష్ కుమార్, మాధవి, నజియా, లావణ్య, ఈశ్వరి, లహరి ప్రియ, ఉష, అనూష, మౌనిక, జిల్లాలోని 60 మంది జూనియర్ లెక్చరర్స్ సభ్యత్వని తీసుకున్నారు తీసుకున్నారు. జిఎల్ఏటి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ లింగా నాయక్ మాట్లాడుతూ జూనియర్ లెక్చరర్స్ సమస్యల పరిష్కారానికి టీజీవో సహకరించాలని, సీనియారిటీ, పే ప్రొటెక్షన్, స్పౌజ్ ఎంప్లాయీస్ ఓడి విషయంలో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏలూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ జిఎల్ఏటి సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అధ్యాపకుల సమస్యలకి గెజిటెడ్ అధికారుల సంఘం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిజిఓ కోశాధికారి సూరంపల్లి రాంబాబు, టీజీవో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండపల్లి శేష ప్రసాద్, హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620